Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 211 Issue No :211 | మంగళవారం Tuesday | డిసెంబర్ 23, 2025 23 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఏపీ రాజధానికి 2024 నుంచి చట్టబద్ధత

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
- అమరావతి రాజధానిగా శాశ్వతమన్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
- రాజధాని చట్టబద్ధతకు కేంద్రం అంగీకారం తెలిపిందన్న పెమ్మసాని
- రాజధాని ప్రాంతంలో పలు ఐటీ కంపెనీల ఏర్పాటుకు సీఎంతో చర్చిస్తానని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : భవిష్యత్తులో రాజధాని అమరావతిని ఎవరూ కదిలించకుండా శాశ్వత చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు.

- మిగతా 2లో..

## ఆ ఎస్సై రూ.4లక్షలు లంచం తీసుకున్నాడు..!

### అవిలాల శ్రీనగర్ కాలనివాసులు ఆరోపణ

- ఒక ల్యాన్డ్ విషయంలో జరిగిన గోడవలో సెటిల్మెంట్ చేస్తానని నమ్మించాడంటున్న భాదితులు
- లక్షలు కాజేసి భాధితుల మీదనే జులుమాని ప్రశ్న...
- న్యాయం చేయాలంటూ మీడియా ముందుకు వచ్చిన భాధితులు.
- కాపాడాల్సిన వారే కాటేస్తే ఎలా..?
- ఆయనకు పోలిస్ శాఖలో మరో పేరు ఆ పేరే సస్పెండెడ్ ఎస్సై అంటున్నా బాధితులు..?






బాధితులు తరుణ్,భావన, ఉమా శ్రీనగర్ కాలని వాసులు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి (ఎం.ఆర్ పల్లి)

చట్టం ముందర అందరూ సమానమే, చట్టం ఎవరికీ చుట్టం కాదు.భాధితులకి రక్షణ కల్పిస్తాం అనే తులసి వనం లాంటి పోలీసు వ్యవస్థలో లంచం ఇస్తేనే న్యాయం చేస్తామనే ఒక గంజాయి మొక్క ఎస్సై రూపంలో, తిరుపతి నడిబొడ్డులో కేసులతో వచ్చే వారిచ్చే కాసుల కొసం అవినీతి గస్తీ కాస్తుంది. ఆ గంజాయి మొక్కను అధికారులు పీకిపడేస్తారా, నీరు పోసి కాపాడుతారా అనేది ప్రస్నార్థకం. ఒక ల్యాండ్ విషయంలో జరిగిన గొడవలో భాధితులకు న్యాయం చేస్తామని నమ్మించి,వారి వద్ద నుండి రూ. 4 లక్షలను లంచం రూపంలో పుచ్చుకున్నాడని బాధితులు ఒక ఎస్సైపై ఆరోపిస్తున్నారు.

2 పేజీలో..



## భారత్- న్యూజిలాండ్‌ల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ : భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్-న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు.

2 పేజీలో..

## అమరావతి పై ఆలస్యం వద్దు..

### అమరావతిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు

- నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం
- జోన్ 8 ఎల్పీఎస్ లే అవుట్‌లో రూ.1358 కోట్లతో మౌలిక సదుపాయాలు
- 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాజధాని అమరావతి ప్రాంతంలో ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు త్వరితగతిన భూమిని గుర్తించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది.

2 పేజీలో..



## నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్వాంటం టాక్'

- వేలమంది టెక్ విద్యార్థులతో సీఎం చారిత్రాత్మక లెక్చర్
- క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఏపీ ప్రభుత్వం క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: అమరావతి క్వాంటం కంప్యూటర్ కేంద్రం ఏర్పాటుతో సాంకేతికంగా భారీ ముందడుగు వేస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ రంగంలో నైపుణ్యాలు పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టింది. క్వాంటం టాక్ పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు టెక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలు క్యూబిట్, వైసర్ సంస్థలతో సంయుక్తంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా సీఎం ముఖ్యమంత్రి విద్యార్థులతో మాట్లాడనున్నారు.

2 లో..


## బ్రాందీనే కాదు.. బ్రాండ్ కూడా ముఖ్యం..

### డబ్బే కాదు..ఆరోగ్యం దెబ్బతినకుండా చూడాలి

- ఆదాయంతో పాటు ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి
- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన
- ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్
- బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం
- ఎక్సైజ్ శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు.

2 లో



ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల పనులు


- జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం
- పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



ప్రజాభూమి, ప్రతినిధి గుంటూరు :

జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర?యం తీసుకుంటామన్నారు.

## కారు బాంబు దాడిలో రష్యన్ జనరల్ మృతి



మాస్కో : మాస్కోలో సోమవారం జరిగిన కారుబాంబు దాడిలో రష్యన్ జనరల్ మరణించారని రష్యా దర్యాప్తు కమిటీ తెలిపింది.రష్యన్ సాయుధ దళాల జనరల్ స్టాప్‌కి చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టరేట్ అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్ మరణించారని రష్యా దర్యాప్తు కమిటీ అధికారిక ప్రతినిధి స్వెత్లానా పెట్రెంకో తెలిపారు.

- మిగతా 2లో..

## "అనంత"లో కాల్పుల కలకలం...!

### నిందితుడిని పట్టుకోబోయిన సీఐ శ్రీకాంత్

- తిరగబడ్డ నిందితుడు
- సీఐ పైనే కత్తితో దాడి
- గాలిలోకి కాల్పులు జరిపిన సీఐ శ్రీకాంత్
- గాయపడిన సీఐ శ్రీకాంత్ ను ఆసుపత్రిలో పరామర్శించిన అనంత ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



( అనంతపురం, ప్రజాభూమి బ్యూరో ఇన్చార్జి )

అనంతపురం నగరంలో తుపాకీ కాల్పుల కలకలం నగర ప్రజలకు నివ్వెర పరిచింది. నిందితుడిని పట్టుకోబోయిన క్రమంలో సీఐ పై నిందితుడు కత్తితో దాడి చేయడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. సోమవారం ఉదయం అనంతపురం నగర శివార్లలో ఈ సంఘటన చోటు చేసుకుంది. సంచలనం రేపిన ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..

ఆదివారం నాడు ఎస్కే యూనివర్శిటీ సమీపంలోని ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన అజయ్ అనే వ్యక్తి మద్యం మత్తులో అనంతపురం టూ టౌన్ పోలీస్ పరిధిలో ఓ యువకుడిపై కత్తితో దాడి చేశాడు. ఇందుకు సంబంధించి అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. హత్యాయత్నంకు సంబంధించిన ఈ కేసులో నిందితుడైన అజయ్ ను పట్టుకోడానికి సోమవారం ఉదయం సిబ్బందితో కలిసి ఆకుతోటపల్లికి అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్ వెళ్ళాడు.

2 పేజీలో..



# సంపాదకీయం

## సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం



రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ.. జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవు తున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పలు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పల లైన్లు ఉండె. బీఆర్ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పల పాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచిది.

## భారత్- న్యూజిలాండ్‌ల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చు కుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదర్చుకున్నది ఏడవ ఒప్పందం. '9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగుపరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్‌ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

## ఆ ఎస్సై రూ. 4 లక్షలు లంచం తీసుకున్నాడు..!

పుచ్చుకున్న లంచానికి న్యాయం చేశాడా అంటే అది లేఖపోగా, తిరిగి భాధితుల మీదనే కేసులు పెడతామని రివర్స్ గేర్ మార్చి బాధితుల్ని బెదిరిస్తున్నారని వారి ఆరోపణ. అస్సలు ఎవరూ ఈ ఎస్సై, ఏంది కథ.... రండి చూద్దాం..**బాధితులు తెలియజేసిన వివరాలు వారి మాటల్లోనే**

పేరు బి తరుణ్ తండ్రి పేరు స్వర్గీయ రఘు, శ్రీనగర్ కాలని, అవిలాల, తిరుపతిలో తమ అక్క భవానా, తమ తల్లి ఉమ కలిసి నివసిస్తూ ఉండేవాళ్లని ఈ క్రమంలో తమ తండ్రి గుండెపోటు కారణంగా కొంతకాలం క్రితం మృతి చెందారన్నారు. తాము నివసిస్తున్న స్థలంలో మా వారి నాన్నగారి బంధువులలో కొంతమంది, ఇతర మహిళల ద్వారా తమకు ఇబ్బందులు కలిగిస్తూ, ఆస్తిని అక్రమంగా స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో గొడవలకు దిగుతున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబరు 144/2024 కేసులో తమ బంధువులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేయకుండా ఉండగా, మరలా ఆ కేసులో ముద్దాయిలు కొంత కాలానికి తనని ,వారి అక్కను,వారి అమ్మపై దౌర్జన్యంగా ప్రవర్తించి మీద దాడి చేయగా, సదరు ఎమ్మార్ పల్లి ఎస్.ఐ. ద్వారా అదే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ఆ సమయంలో సదరు పోలీస్ స్టేషను ఎస్సై రామకృష?, రైటర్ మనోహర్ వారికి గతంలో ఉన్న కేసు విషయం తెలుసనని తెలిపి ఆ కేసులో వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని మాయ మాటలు చెప్పి, డబ్బులు సదరు ఎస్సై ఇవ్వమని కోరారని ఆరోపించారు ఆ సమయంలో తమ దగ్గర మొత్తం రూ.4,00,000/- అడిగారని .ఆమె వారి అక్క, అమ్మ కలిసి అందరం అప్పు చేసి రూ. 4,00,000/- సమకూర్చి . ఆ డబ్బును పోలీస్ స్టేషన్ నందు రైటర్కు ఒకసారి 2,00,000 రూపాయలు మరొకసారి 2,00,000 రూపాయలు ఒక మధ్యవర్తి ద్వార ఇవ్వడం జరిగిందని తెలిపారు.. తమ వద్ద నుంచి తీసుకున్న తరువాత ఆ కేసులో ముద్దాయిలను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారితో లాలూచి పడి, అందులో ఉన్న ఇద్దరిని కేసు నుంచి తొలగించి, మిగిలిన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. తాము వెళ్లి పై ఇద్దరు ముద్దాయిలైన రోజా, సైలజ వారిని ఎందుకు కేసు నుంచి తొలగించారని . వారి వల్ల మాకు, మా కుటుంబ సభ్యులకు గొడవలు జరుగుతున్నాయని అడుగగామీరు ఇచ్చిన దానికి అంతే చేశాం. పో అని చెప్పి పంపించేశారని బాధితులు తెలుపుతున్నారు.ఈ సందరరేగా రైటర్ మనోహర్ ద్వారా ఎస్సై రామకృష? ఇచ్చిన అమౌంట్ ఇవ్వమని అడుగగా, తమని బెదిరించి మీ వల్ల అయిన వాళ్లకు చెప్పకో, పో అని బెదిరించి తరిమివేశారని ఆవేదన వ్యక్తంచేశారు.గతంలో కూడా సదరు ఎస్సై చాలా కేసుల్లో ఇలానే డబ్బులు తీసుకొని న్యాయం చేయకుండా ఇలానే బెదిరించాడని తమకు తెలిసినదని గతంలో చంద్రగిరి పోలీస్ స్టేషన్లో సస్పెండ్ అవడం జరిగిందన్నారు మరలా తిరుచానూరు పోలీస్ స్టేషన్లో కూడా సస్పెండ్ అయ్యారని కూడా మాకు సమాచారం అందిందని సదరు ఎస్సై ఏ పోలీస్ స్టేషన్ కు వెళ్లినా లంచాలతో కోట్ల కొద్ది సంపాదిస్తున్నాడని బాధితులు ఆరోపణలు గుప్పించారు. ప్రస్తుతం ఎం.ఆర్. పల్లి పోలీస్ స్టేషన్ నందు సంపాదించిన లంచాల ద్వారా చంద్రగిరి నందు విలాసవంతమైన డూప్లెక్స్ ఇల్లు కట్టుకుంటున్నాడని కావున సదరు ఎస్సై మీద మరోసారి ఇలాంటి చర్యలు చేయకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సదరు బాధితుల ముగ్గురు బి తరుణ్ అతని తల్లి ఉమా, అక్క భావన మీడియా ద్వారా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

**రిజిస్టర్ పోస్టు ద్వారా పోలీస్ ఉన్నతాధికారులకు ఎస్ఐ పై ఫిర్యాదు**

సదర్ బాధితులు తమకు న్యాయం జరగలేదని పోలీస్ స్టేషన్కు వెళితే సదరు సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వెళ్లాలని అసభ్యకరంగా ప్రవర్తించారని అందుకు సదరు ఎస్సై పై రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా ఎస్పీ నుండి ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదు చేసినట్టు సదరు బాధితులు తెలియజేశారు. తిరుపతి జిల్లాలో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలుపరుస్తూ పౌరుల భద్రత కోసం అహర్నిశలు పాటుపడే ఎస్పీ సుబ్బరాయుడు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

**సదరు విషయంపై ఎం.ఆర్ పల్లి సీఐ వివరణ కోరగా**

శ్రీనగర్ కాలని బాధితుడు తరుణ్ ఆరోపణలపై సదరు ఎం.ఆర్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ చిన్న గోవిందును ఫోన్ ద్వారా వివరణ కోరగా సదరు విషయం నాకు తెలియదని బాధితులు ఎవరు నాకు ఫిర్యాదు చేయలేదని నా దృష్టికి వచ్చినా విచారిస్తానని తెలిపారు.

## బ్రాందీనే కాదు..బ్రాండ్ కూడా ముఖ్యం...

సచివాలయంలో సోమవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయాలు**

అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025- 26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు**

మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40- 47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు. లిన్‌తో ప్రస్తుతం అనుసరిస్తున్న హీల్ (Hologram Excise Adhesive Labels) లోపాలను సరిచేయొచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే, జియో-ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పూర్తి పారదర్శకత వస్తుందని... ట్రాకింగ్, షాపుల రేషనలైజేషన్‌పైనా దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

**బెల్టుషాపులపై కఠిన చర్యలు :** అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

## నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్వాంటం టాక్'

ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. దేశంలోనే అతిపెద్ద క్వాంటం విద్యా సదస్సులో డిజిటల్ మాధ్యమం ద్వారా ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీరెకాలిక రోడ్ మ్యాప్‌ను సీఎం వివరించనున్నారు. భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించనున్న లక్ష్యాల గురించి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం - క్యూబిట్- వైసర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిలోనే 50 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యాయి. ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 51 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దటంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తీర్చిదిద్దేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ క్వాంటం ప్రోగ్రామ్ ను చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 3 వేల మందికి తదుపరి స్థాయి శిక్షణ కూడా ఇవ్వనున్నారు. అలాగే ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్, సహా కేంద్ర ప్రభుత్వ సంస్థలు సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలను కూడా కల్పించనున్నారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేయటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. క్వాంటం ప్రోగ్రామ్ కు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసా డైరెక్టర్ ప్రాచీ వఖారియా తదితరులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

## ఏపీ రాజధానికి 2024 నుంచి చట్టబద్ధత

మొదటి పేజీ తరువాయి

2024 నుంచే ఈ చట్టబద్ధత అమల్లోకి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే అటార్నీ జనరల్‌తో చర్చలు జరిగాయని చెప్పారు.

తాడేపల్లిలోని తన నివాసంలో నిన్న మీడియాతో ఆయన ఇష్టాగోష్టి'గా మాట్లాడారు. అమరావతికి త్వరలో ప్రత్యేక పిన్‌కోడ్, ఎస్‌టిడీ, ఐఎస్‌డి కోడ్‌లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. విభజన చట్టం ప్రకారం అమరావతికి కేటాయించిన కేంద్ర సంస్థలతో చర్చలు జరిపి, వాటి కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాను పర్యవేక్షిస్తున్న తపాలా శాఖ కేంద్ర కార్యాలయ పనులు మూడు నెలల్లోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు.రాజధాని



ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ వారిలో సంతృప్తి కలిగిస్తున్నామని ఆయన అన్నారు. రాజధానిలో జనసాంద్రతను పెంచేందుకు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షిస్తామని, అలాగే కొన్ని ఐటీ కంపెనీల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని పెమ్మసాని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ కాంప్లెక్సులు, హైకోర్టు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారులు, సిబ్బంది నివాస సముదాయాలను రెండేళ్లలో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైలు, రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు ఎల్‌పీఎస్ లేఅవుట్ల పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ప్లాట్ల పరిమాణాలను తగ్గిస్తే హైదరాబాద్‌లోని మరో పాతబస్తీగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలా కాకుండా వరల్డ్ క్లాస్ సిటీగా రాజధానిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, అందుకు అందరూ సహకరించాలని పెమ్మసాని విజ్ఞప్తి చేశారు.

## అమరావతి పై ఆలస్యం వద్దు..

ఈ సమావేశం వివిధ అంశాలను అథారిటీ ఆమోదించింది. అలాగే రాజధాని నిర్మాణానికి సంబంధించిన విషయాలపై సీఆర్డీఏ, ఏడీసీ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాజధాని ప్రాంతంలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం అమరావతిలో ఇప్పటికే ఓ వేదికను నిర్మించి ఉంటే బాగుండేది. దీని కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించండి. ఏర్పాటు చేయబోయే కల్చరల్ సెంటర్‌కు ఏ పేరు పెడితే బాగుంటుందో ఆలోచించండి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించే ప్లాట్లకు లే అవుట్ల వద్ద పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలి. రాజధాని రైతుల సమస్యలపై జాప్యం లేకుండా పరిష్కరించాలి. రాజధాని పరిధిలో ఉన్న అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. అటవీ సంపద, నదీ పరివాహకం, కొండలు వంటివి అమరావతికి ప్రకృతి శోభను తీసుకొస్తాయి. వివిధ రకాల పూల మొక్కలను రాజధాని ప్రాంతంలో నాటి పర్యాటకులను... ప్రకృతి ప్రేమికులను ఆకర్షించాలి. అదే విధంగా పార్కులను ఏర్పాటు చేయాలి. అమరావతికి వచ్చే వారికి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో హోటళ్లు ఉండేలా చూడాలి. ఈ మేరకు వాటి నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా సీఆర్డీఏ, ఏడీసీ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## "అనంత"లో కాల్పుల కలకలం...!

అయితే మద్యం మత్తులో ఉన్న సదరు యువకుడు మరోసారి స్థానికులు, పోలీసులపై కత్తితో దాడి చేశాడు. కత్తితో దాడి చేయడంతో టూ టౌన్ సిఐ శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. నిందితుడు అజయ్ నుంచి తప్పించుకునే క్రమంలో సిఐ శ్రీకాంత్ కాల్పులు జరిపాడు. సిఐ జరిపిన కాల్పుల్లో నిందితుడు అజయ్ కాలిలోకి బుల్లెట్ దూసుకెళ్ళింది. దీంతో నిందితుడు అక్కడే కూలిపోయాడు. అనంతరం కత్తి పోటుతో గాయపడిన సీఐ శ్రీకాంత్ తో పాటు బుల్లెట్ గాయమైన నిందితుడు అజయ్ ను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

**ఎమ్మెల్యే పరామర్శ..**నిందితుడి చేతిలో గాయపడ్డ టూటౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ ఆరోగ్య పరిస్థితిపై అనంతపురం నగర ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వాకబు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, నగర పోలీసులతో ఫోన్లో మాట్లాడి ఆరా తీశారు. సీఐ శ్రీకాంత్ కు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాసుపత్రి వైద్యులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

## కారు బాంబు దాడిలో రష్యన్ జనరల్ మృతి

హత్యపై పలు కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, ఉక్రెయిన్ నిఘా వర్గాలు ఈ దాడికి పాల్పడి వుండవచ్చని అనుమానిస్తున్నట్లు పెట్రెంకో వెల్లడించారు. ఉక్రెయిన్ ప్రత్యేక దళాలు బాంబు అమర్చి ఉంటుందా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేపడుతున్నాయని అన్నారు. 2022 ఫిబ్రవరిలో రష్యా ఉక్రెయిన్‌పై సైనిక చర్యలు చేపట్టినప్పటి నుండి.. రష్యా మరియు రష్యానియంత్రణలో ఉన్న ఉక్రెయిన్ ప్రాంతాల్లోని రష్యన్ సైనిక అధికారులు, మద్దతుదారుల లక్ష్యంగా ఉక్రెయిన్ దాడులు చేపడుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో మాస్కో సమీపంలో జరిగిన కారు పేలుడులో జనరల్ స్టాఫ్ ఆఫ్ డిప్యూటీ జనరల్ యారోస్లావ్ మరణించిన సంగతి తెలిసిందే. 2024 డిసెంబర్‌లో, మాస్కోలో ఎలక్ట్రిక్ స్కూటర్ పేలుడులో రష్యన్ రేడియోలాజికల్, కెమికల్ మరియు బయోలాజికల్ డిఫెన్స్ దళాల హెడ్ ఇగోర్ కిరిల్లోవ్ మరణించారు. ఉక్రెయిన్‌కి చెందిన ఎస్‌బియు సెక్యూరిటీ సర్వీస్ ఈ దాడికి పాల్పడిందని ఆవర్గాలు పేర్కొన్నాయి. 2023 ఏప్రిల్‌లో సెయింట్ పీటర్స్‌బర్గ్ కేఫ్‌లో ఒక విగ్రహం పేలడంతో రష్యన్ మిలటరీ బ్లాగర్ మాగ్జిమ్ ఫోమిన్ మరణించారు. 2022 ఆగస్టులో కారుబాంబు దాడిలో ప్రముఖ సిద్ధాంత కర్త అలెగ్జాండర్ డుగిన్ కుమార్తె డారియా డుగినా మరణించారు.



# ప్రజా సంక్షేమం కోసం కృషి చేద్దాం



**మంగళగిరిలో జరిగిన పదవి-బాధ్యత కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పిలుపు**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

పేద ప్రజలకు అధికారం కల్పించడమే రాజకీయమని విశ్వసించి పార్టీ స్థాపించిన జనసేనాని పవన్ కళ్యాణ్ క్లిష్టమైన శాఖలను నిర్వహిస్తూ ప్రజానీకానికి మేలు చేస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్ లోనామినేటెడ్, పార్టీ పదవుల్లో ఉన్నవారితో జనసేన పార్టీ నిర్వహిస్తున్న పదవి - బాధ్యత కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పార్టీ గొప్పతనం, లక్ష్యాలు ఆకలింపు చేసుకొని ప్రతి ఒక్కరూ విధిగా తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు మంచి చేయడం కోసం పదవులు వచ్చాయన్న విషయం గుర్తించాలన్నారు. పదవి అలంకార ప్రాయం కాకూడదని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదర్శ విధానాలకు లోబడి పని చేయాలని సూచించారు. మాట్లాడే ప్రతి మాట ప్రజాసంక్షేమం కోసమై ఉండాలన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం పనిచేయాలన్నారు. తాను జనసేనాని పవన్ కళ్యాణ్ వల్లే ఎమ్మెల్యేను, మంత్రిని అయ్యానని తెలిపారు. సమయోచిత నిర్ణయాలను తీసుకొని రాష్ట్రంలో కూటమి ఏర్పాటుకు, ప్రభుత్వం ఏర్పడడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కారణమయ్యారని తెలిపారు. తాను ఎంచుకున్న కీలక శాఖల ద్వారా పెను మార్పులు సృష్టిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అండగా నిలుద్దామని, అందరం జనసేనాని మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ లక్ష్యాలపై, ప్రజా సంక్షేమం కోసం ఏ విధంగా పనిచేయాలన్న అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ ప్రమాణం చేయిస్తారని అందరూ తదనుగుణంగా కర్తవ్యాన్ని పాటించాలని సూచించారు. కూటమి ధర్మాన్ని పాటిద్దామని తనదైన శైలిలో దిశా నిర్దేశం చేసారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని.. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. డీఆర్ డీఏ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్ ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ వనరులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రచార సామగ్రిని పరిశీలించారు. వివిధ మహిళా సంఘాలు పారి శ్రామిక యూనిట్లు ఏర్పాటు చేసి, ఉత్పత్తి చేసిన ఉత్పత్తుల స్టాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడం ఎంత ముఖ్యమో.. వాటిని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం అంతకంటే ఎక్కువ ప్రధానమని.. ఈ విషయంలో అధికారాలు చేయూత అందిస్తారని.. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. మార్కెటింగ్ పరంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఏ పీడీ నాంచారరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల సంతృప్తే సేవల్లో నాణ్యతకు గీటురాయి

- నిబద్ధతతో పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కరించండి
- పారిశ్రామిక, సేవా రంగాల వృద్ధికి సమష్టి కృషి అవసరం
- సమగ్ర అభివృద్ధికి ఎంఎస్ఎంఈలు గేమ్ ఛేంజర్లు
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 229 అర్జీలు



**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రజల సంతృప్తే సేవల్లో నాణ్యతకు గీటురాయని.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సకాలంలో నిబద్ధతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇళ్లు, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఉపాధి కల్పన, రెవెన్యూ సేవలు తదితరాలకు సంబంధించి మొత్తం 229 అర్జీలు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో జాప్యానికి తావులేకుండా పరిష్కరించాలన్నారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి కలెక్టర్ల సదస్సులో విలువైన సూచనలు ఇవ్వడం జరిగిందని.. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, వేసవి తాగునీటి కార్యాచరణ, దస్త్రాల పరిష్కారం, హాస్టళ్లలో ముస్తాబు కార్యక్రమం అమలు, సౌర విద్యుత్ పథకాల అమలు, పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు, వచ్చే మూడు సీజన్లకు ప్రణాళిక తదితరాలపై దిశానిర్దేశం చేశారన్నారు. ఎంఎస్ఎంఈల ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ అన్నారు. కొత్త పారిశ్రామిక యూనిట్లతో పాటు ఉన్న యూనిట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాస్ గవర్నెన్స్‌పై విస్తృత అవగాహన కల్పించాలని, ఇందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో జిల్లాకు సంబంధించి 100 ఎంవోయూలు కుదిరాయని.. వీటికి అనుగుణంగా పెట్టుబడిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు

పెద్ద దోర్నాల, ప్రజా భూమి




పెద్ద దోర్నాల మండలం దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు.ఈసందర్భం గా గణిత లెక్చరర్ జాన్ ఫిలిప్స్ మా ట్లాడుతూ కళాశాలలో రామానుజన్ గణితం లో చేసినటువంటి అనేక ఆవిష్కరణలు గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు రామానుజన్ లాగా గణితంలోమక్కువ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసచార్యులు. అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థి విద్యార్థులు,టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖాళీని రద్దు చేసి...హెల్పర్ కి పదోన్నతి కల్పించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చిలమత్తూరు మండలం చెరువు ముందర పల్లి అంగన్వాడి వర్కర్ పోస్టు ఖాళీని రద్దుచేసి అక్కడే విధులు నిర్వహిస్తున్న హెల్పర్ కు పదోన్నతి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో వినతిని అందించడానికి జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు ఐసిడిఎస్ కార్యాలయానికి వెళ్లారు. అయితే సిడిపిఓ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ లో చర్చించి, వినతిని అక్కడ ఉన్న సిబ్బందికి అందించడానికి వెళ్లారు. అయితే అక్కడ ఉన్న సిబ్బంది వినతిని తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో వారు వినతిని కార్యాలయం ముందు నిలబడి ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, ఐసిడిఎస్ కార్యాలయంలో రాజకీయ ఒత్తిళ్లు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే రాజ్యాంగబద్ధంగా న్యాయం కోసం కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిని అందించడానికి వస్తే ఆ వినతిని సైతం తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే అన్నారు. వాస్తవానికి చిలమత్తూరు మండలం చెరువు ముందర పల్లి గ్రామంలో అంగనవాడి వర్కర్ గా పనిచేస్తున్న లలితను రాజకీయ ఒత్తిళ్ల మేరకే విధులకు రాకుండా ఐసిడిఎస్ అధికారులే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అంగన్వాడీ వర్కర్ లలిత ఈనెల 6వ తేదీ వరకు అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేసింది, దీంతోపాటు ప్రభుత్వం అందించిన మొబైల్ సిమ్ కార్డ్ ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇప్పటివరకు వర్కర్ ను తొలగించిన విషయం అధికారులు ఆమెకు తెలపలేదు. ఏమీ చేయకుండానే అధికార పార్టీ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలా ఐసిడిఎస్ అధికారులు వ్యవహరించడం తగదన్నారు. వెంటనే ఖాళీని రద్దుచేసి, అర్హురాలైన హెల్పర్ కి పదోన్నతి కల్పించాలన్నారు. అదేవిధంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఐసిడిఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు శోభారాణి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీపై దాష్టీకం !

**- జగన్ పుట్టినరోజు వేడుకల్లో రెచ్చిపోయిన వైసీపీ నాయకులు**
**- పటాసులు కాల్చవద్దు అన్నందుకు గర్భిణీపై దాడి**
**- కడుపులోని బిడ్డకు కదలికలు లేవన్న వైద్యులు**
**- కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న బాధితులు**



( ప్రజాభూమి, అనంతపురం బ్యూరో )

వైసీపీ నాయకులు మరోసారి రెచ్చి పోయారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి పూర్తిగా చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రయత్నించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ప్రవర్తించారు. మాటల్లో వర్ణించడానికి వీలులేని విధంగా వ్యవహరించారు. ఈ పర్యాయం ఏకంగా ఓ ఆరు నెలల గర్భిణీ మహిళపై దాడి చేసి తమ కర్కశత్వాన్ని చాటు కున్నారు. ఈ ఘటనలో గర్భిణీ మహిళ పొట్టలోని బిడ్డ చనిపోయిందని కూడా అంటున్నారు. కాస్త ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన ఆదివారం నాడు శ్రీ సత్యసాయి జిల్లాలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం ముత్యాలవారిపల్లి గ్రామంలో కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను స్థానిక వైసీపీ శ్రేణులు, అభిమానులు ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ వేడుకలో కొందరు వైసీపీ కార్యకర్తలు అతి ఉత్సాహంతో ప్రవర్తించారు. ఇదే క్రమంలో తనకల్లు మండలం ముత్యాలవారిపల్లిలో వైసిపి కార్యకర్తలు పలువురు భారీఎత్తున టపాసులు కాల్చారు. అయితే టపాసుల కాల్పుల వల్ల తనకు ఇబ్బందిగా ఉన్నదని గ్రామానికి చెందిన ఆరు నెలల నిండు గర్భిణీ సంధ్యారాణి అభ్యంతరం చెప్పింది. అంతే కాకుండా తాను గర్భవతినని పక్కకు వెళ్లి టపాసులు కాల్చుకోవాలని కోరింది. ఈ విషయాన్ని పట్టించుకోకుండా... తమకే అభ్యంతరం చెబుతావా ? అంటూ ఆ మహిళపై వైసీపీ కార్యకర్తలు తిట్ల దండకం అందుకున్నారు. గర్భవతి అని చూడకుండా మహిళ గొంతు పట్టుకొన్నారు. ఆపై కాళ్ళు, చేతులతో దాడి చేశారు. అజయ్ అనే వైసిపి కార్యకర్త మహిళ, గర్భిణీ అని చూడకుండా ఆ మహిళ కడుపు మీద తన్నాడు. ఆ దెబ్బలు భరించలేక సదరు గర్భిణీ మహిళ అక్కడే కుప్పకూలిపోయింది. ఈ దాష్టీకాన్ని గమనించిన స్థానికులు వెంటనే తేరుకొని గర్భిణీ మహిళను చికిత్స నిమిత్తం తనకల్లు పీ హెచ్ సీ కి తరలించారు. గర్భిణీ మహిళను పరిశీలించిన అక్కడి డాక్టర్లు... గర్భిణీ తీవ్రంగా గాయపడిందని మెరుగైన చికిత్స కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళను హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గర్భవతిని పరీక్షించిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు గర్భంలోని బిడ్డలో కదిలికలు లేవని తెలిపారు. అయినా తమ ప్రయత్నం చేస్తామని చెప్పారు. దీంతో గర్భిణీతో పాటు బంధువులు, సన్నిహితులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ సమాచారాన్ని ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. పూర్తి వివరాలు సేకరించి కేసునమోదు చేశారు. అనంతరం గర్భిణీ మహిళపై దాడి చేసిన వైసీపీ నాయకుడు అజయ్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## శ్రీకంఠాపురం, ధర్మపురంలలో కాలువల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధి లోని శ్రీకంఠాపురం, ధర్మపు రంలలో సోమవారం నూతన కాలువల నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్య దర్శులు వీరయ్య, బాలాజీలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలు వలు లేక మురికి నీరు రహదారుల పైకి వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావడంతో పాటు అనా రోగ్య పాలవుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా మురికి కాలువలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇకపై ఎలాంటి ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో నూతన కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధి కోసం రూ.92.50 కోట్ల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయించడం జరిగిందన్నారు. త్వరలోనే హిందూపురం అభివృద్ధి దిశ గా వెళ్తుందని తెలియజేశారు. ఇందుకోసం ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరా రు. గుత్తేదారులు నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన అవస రం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంజుల, దుర్గా నాని, అంజి, సాగునీటి అధ్యక్షులు వెంకటేష్, మురళి దేశాయ్, శివ, తిమ్మరాజు, ప్రసాద్, టైలర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానంపై అవగాహన పెంచుకోవాలి

-ఎన్ ఎస్ పి ఆర్ డిగ్రీ కళాశాలలో జూనియర్ అధ్యాపకులకు సదస్సు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

నూతన జాతీయ విద్యా విధానంపై అటు అధ్యాపకులు ఇటు విద్యార్థులు అవ గాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంద ని రిసోర్స్ పర్సన్లు సూచించారు. స్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన విద్యా విధానంపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ ఆదేశాల మేరకు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జితేంద్ర, పెనుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ యశోదారాణి హాజరై నూతన విద్యా విధానంలో వచ్చిన సింగిల్ మేజర్ సబ్జెక్ట్, డిగ్రీ సెమిస్టర్ విధానంలో వచ్చిన అనేక మార్పులపై అవగాహన కల్పించారు. డిగ్రీలో చేరబోయే ఇంటర్మీడియట్ విద్యార్థులకు డిగ్రీలో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంపై జూనియర్ అధ్యాపకులకు సరైన అవగాహన ఉన్నప్పుడే విద్యార్థులకు సరైన మార్గాన్ని చూపించవచ్చన్నారు. ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా, ఉన్నత విద్యా విభాగం సిలబస్ రూపొందించారని, దీనిపై ప్రతి అధ్యాపకుడు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జూనియర్ అధ్యాపకులు అడిగిన పలు సందేహాలను వక్తలు నివృత్తి చేశారు. అనంతరం వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేశులు, ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. శ్రీధర్, హిందూపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ, కొడిగెనహల్లి ఏపీఆర్జేసీ ప్రిన్సిపాల్ జే. అనిల్ కుమార్ కళాశాల సిబ్బంది, జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



## శ్రీరంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలు

పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్దదోర్నాల మండలం, దోర్నాల శ్రీరంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు హాస్పిటల్ అధినేత వైద్యులు డాక్టర్ కాశి రావు డి ఎం ఓ ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగాకేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.హాస్పిటల్ నర్సులు, సిబ్బందికి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగావైద్యులు కాశి రావుమాట్లాడుతూ పండుగలు మన మధ్య పరస్పర ప్రేమ,ఐక్యత, మానవతావిలువలను మరింత బలపరుస్తాయని తెలియజేశారు.ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ఉండి పండుగలు జరుపుకోవాలని కోరారు. క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను గురించి వివరించారు కార్యక్రమంలోహాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో రెండవ రోజు గృహాలను సందర్శించిన అధికారులు

పెద్ద దోర్నాల ప్రజాభూమి





ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం, పల్స్ పోలియో రెండవ రోజు గృహాలను సందర్శించిన అధికారులు. ఈ కార్యక్రమంలో దోర్నాల మలే రియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల ఇజ్రాయేల్ మాట్లాడుతూ కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నల్లమల్ల అడవి ప్రాంతంలోని చెంచు గిరిజన గ్రామాలు చేంచుకుంట.చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రములోని చింతల చెంచు గిరిజన గ్రామాలలోప్రతి గృహాన్ని పెద్దారవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని దేవరాజుగట్టు తదితర గ్రామాలలోప్రతి ఇంటిని సందర్శించి 0నుండి 5 సంవత్సరంలో పిల్లలకు పల్స్ పోలియోచుక్కలు వేయించుకొని పిల్లలను పరిశీలించి పల్స్ పోలియో చుక్కలు వేయడము జరిగింది అన్నారు.ఈకార్యక్రమంలో దోర్నాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల ఇజ్రాయేల్,సిహెచ్ డబ్ల్యూ ఎంపీ హెచ్ ఏ (ఎం) బి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## యాత్రికుల కొరకు వంటశాలను నిర్మించేందుకు సహాయ సహకారాలు అందించాలి

పెద్ద దోర్నాల ప్రజాభూమి



ప్రకాశంజిల్లా పెద్దదోర్నాల మండలం వై చెర్లోపల్లి మోట్ల మల్లికార్జునపురం నందు పార్వతి పరమేశ్వరుల దేవస్థానం కలదు.ఈదేవస్థానం కర్నూ లు గుంటూరు జాతీయ రహదారి ప్రక్కన ఉన్నది.శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక మహారాష్ట్రల నుండి భక్తులు మోట్ల మల్లికార్జునపురంగుండ భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలం వెళుతుంటారు. కర్ణాటక మహారాష్ట్రల, నుండి వేలాది మంది భక్తులు వస్తూ ఉంటారు. మార్గమధ్యంలోఉన్న మోట్లమల్లికార్జున స్వామిని భ్రమరాంబ దేవి దర్శించుకుని రాత్రి అక్కడ బస చేసి వంట వండుకొని భోజనం చేసి శ్రీశైలం వెళుతుంటారు.భక్తులు, యాత్రికులు బస చేసేందుకు వంట వార్పు చేసుకునేందుకు స్థలం చాలా విశాలంగా ఉంది. భక్తులు వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. విశాలమైన స్థలములో వంట వార్పు చేసుకునేందుకు గదులు లేక యాత్రికులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విశాలమైన స్థలములో గదులు,రేకుల షెడ్డు నిర్మించేందుకు భక్తులు, దాతలు ముందుకు వచ్చి ధన, వస్తు రూపేనా సహాయ సహకారాలు అందించాలని ఆలయ పురోహితుడు, ఆలయకమిటీ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కార్యదర్శి కమిటీ సభ్యులు, భక్తులను ప్రజలను, దాతలను కోరుతున్నారు.

## డిగ్రీ ప్రభుత్వకళాశాల అధ్యాపకుల సమస్యలు చైర్మన్ లంకా దినకర్ కు వినతి పత్రం అందజేత

పెద్ద దోర్నాల ప్రజాభూమి



ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం,దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపకుల సమస్యల గురించి ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల ప్రోగ్రాం చైర్మన్ లంకా. దినకర్ నుకలిసి సోమవారంవినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన చైర్మన్ లంకా. దినకర్ మాట్లా డుతూ అతిధి అధ్యాపకుల సమస్యలను విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అధ్యాపకులు తెలిపారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా సుధీర్ రెడ్డి



(ప్రజాభూమి, అనంతపురం బ్యూరో )

భారతీయ జనతా పార్టీ అనుబంధ సంస్థ కిషన్ మోర్చా అనంతపురం జిల్లా కార్యదర్శిగా గొర్ల సుధీర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండలం ఎర్రగుంట గ్రామంకు చెందిన గొర్ల సుధీర్ రెడ్డిని నియమించినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు. అనంతపురం బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, నాయకులు అశోక్ రెడ్డిల సమక్షంలో గొర్ల సుధీర్ రెడ్డికి నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కిసాన్ మోర్చా జిల్లా కారదర్శి గొర్ల సుధీర్ రెడ్డి విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తనను కిసాన్ మోర్చా జిల్లా సెక్రెటరీగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ కు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడకి, బిజెపి సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని సుధీర్ రెడ్డి తెలిపారు.

# విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలే భవిష్యత్ భారత దర్శనానికి దర్పణాలు

## కలెక్టర్ కె.వెట్రి సెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలే భవిష్యత్ భారత దర్శనానికి దర్పణాలని, భావిభారత నిర్మాతలైన విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని, సాంకేతికతపై పట్టును పెంచాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు.ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కూడా అనేక వినూత్న కార్యక్రమాలను ఆదర్శవంతంగా అమలు చేస్తోందని వారు వెల్లడించారు. ఒకపక్క విద్యలో మెరుగైన ఫలితాలు రాబడుతూనే, మరోపక్క శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాభివ ృద్ధికి అవసరమైన బాటలు వేసేలా విద్యార్థులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించే సాధనాలే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు.ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతూ వస్తోంది.దీనిలో భాగంగానే ఏలూరు ఆర్ఆర్ పేటలోని ఈదర సుబ్బమ్మ దేవి నగరపాలకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల నమూనాలను వారు ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తరగతి గదులలో విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల ఉన్న అవగాహనను మరింత పెంచేందుకు అధికారులు, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పాటుపడాలని సూచించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రేపటిపౌరుల్ని ప్రతిభ గల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్ది, దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివ ృద్ధి దిశగా తీసుకెళ్ళాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు అనేక కార్యక్రమాలను రూపొందించి, అమలు చేస్తోందన్నారు.జిల్లా విద్యాశాఖాధికారిణి ఎమ్. వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. మొత్తం 7 విభాగాల్లో విద్యార్థులు ప్రాజెక్ట్ నమూనాలను రూపొందించారన్నారు. ప్రత్యేకించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ఆసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, డివైఈవో రవీంద్ర భారతి, డీసీబీ సెక్రెటరీ సర్వేశ్వరరావు, ఎంఈవో - 2 అరుణ్ కుమార్, స్కూల్ హెచ్ఎం కుటుంబరావు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్,ఆర్నేపల్లి తిరుపతి పాల్గొన్నారు.

## వేలేరుపాడులో బంద్ విజయవంతం




**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాల పునర్విభజనలో భాగంగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా ప్రకటించిన ప్రభుత్వం,పోలవరం నియోజకవర్గ లేకపోవడంతో, జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గ ఏజెన్సీ ప్రాంతాన్ని కలపాలని బంద్ నిర్వహించడం జరిగింది. మండల కేంద్రం నుండి సాధన కమిటీ ఆధ్వర్యంలో గుల్లవయి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం అంబేద్కర్ సెంటర్లో సదస్సు జిల్లా సాధన కమిటీ సభ్యులు మడివి దుర్గారావు అధ్యకతన జరిగింది. నాయకులు ధర్మల రమేష్, ఊకె ముత్యాలరావు, సోడే సీతారామయ్య, కారం వెంకట్రావు, మడకం ఏసుబాబు, పొట్ల మోహన్, మిరియాల శ్రీను, కట్టి ఉదయ్ లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసిత ప్రాంతాన్ని అంతటినీ ఒక జిల్లాగా ప్రకటిస్తానని ఇచ్చిన హామీ విస్మరించి, పోలవరం నియోజకవర్గంలో లేకుండా పోలవరం జిల్లాని ప్రకటించటం నియోజకవర్గ ప్రజలను నిరాశ పరచడమేనని విమర్శించారు. నియోజకవర్గం లో నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవ్వాలన్న, ఈ ప్రాంతం అభివృద్ధి అవ్వాలంటే పోలవరం నియోజకవర్గంని కలిపి పోలవరం జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కారటం ప్రకాష్, కుడియం రాజు, రాంబాబు, ప్రేమాకుమార్, కొత్త వెంకటేశ్వర్లు, మల్లేష్, నాగు రాముడు తదితరులు ఉన్నారు.

# మన్యం బంద్.. ప్రశాంతం....



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

పోలవరం రంపచోడవరం నియోజకవర్గం కలిపి ప్రత్యేక జిల్లా చేయాలని కోరుతూ చేపట్టిన మన్యం బంద్ ప్రశాంతంగా జరిగింది . జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పోలవరం రంపచోడవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలననే డిమాండ్ తో బుట్టాయగూడెంలో బంద్ చేపట్టారు. ఈ బంద్ నుద్దేశించి జిల్లా సాధన కమిటీ కార్యదర్శి తెల్లం రామకృష, మొడియం నాగమణి మాట్లాడుతూ రంపచోడవరం పోలవరం నియోజకవర్గాలు కలిపి జిల్లా చేస్తామన్న ఎన్నికల హామీ అమలు చేయాలని జిల్లా సాధన కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఉదయం నుంచి బంద్ వాతావరణం కనపడింది. వర్తక, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, హెూటల్స్ మూతపడ్డాయి. ప్రభుత్వ స్కూల్స్, కార్యాలయాలు, బ్యాంకులు పనిచేయలేదు. జీలుగుమిల్లి, బుట్టాయగూడెం పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో సైతం బందు ప్రశాంతంగా జరిగిందని చెప్పారు. ఈ బంద్ కు సహకరించిన పోలవరం నియోజకవర్గ ప్రజలకు జిల్లా సాధన కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు. బుట్టాయిగూడెం సెంటర్లో రేలా నృత్యాలతో హెూరెత్తింది. బంద్ సందర్భంగా బుట్టాయగూడెం ప్రధాన కూడలిలో గిరిజననులతో కలసి విద్యార్థులు గిరిజన సంప్రదాయ న ృత్యాలతో చేస్తూ,నిరసన వ్యక్తం చేశారు. పోలవరం రంపచోడవరం నియోజకవర్గం కలిపి జిల్లా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు. గిరిజనప్రాంతంలో ఉన్న చట్టాలు రక్షించబడాలన్నా కూడా జిల్లా అనేది అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమాలను నాయకులు పోలోజు నాగేశ్వరావు, పూనం శేఖర్, వెట్ట.వీరయ్య, కారం ముత్యాలరావు, చుంద్రు బుల్లమ్మ, కోయిల శ్రీను, కోరం సత్యనారాయణ, తదితరులు పర్యవేక్షించారు.

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు మాజీ ఎంపీ జోగయ్య లేఖ



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మాజీ ఎంపీ, రాష్ట్రీయ జన సంక్షేమ సేన అధ్యక్ష, కార్య నిర్వాహక అధ్యక్షులు చేగొండి వెంకట హరి రామ జోగయ్య, ముత్యాల శ్రీనివాస్ సోమవారం ఒక లేఖ రాశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని లేఖలో పేర్కొన్నారు. నిరుద్యోగ భ ృతి 3000 రూపాయలు ఇవ్వడం లేదని, కాపు రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, బీసీల పెన్షన్ అమలు చేయడం లేదని, నూతన పెన్షన్లు ఇవ్వడం లేదని మొత్తం 45 డిమాండ్లతో కూడిన లేఖను వారు విడుదల చేశారు.

## శ్రీ ఆదిత్య కళాశాలలో ఘనంగా 'జాతీయ గణిత దినోత్సవం'



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించే ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు,నిర్వహించి తమ ప్రతిభను ప్రదర్శించారు.ముఖ్యంగా విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి జయంతి కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడమే కళాశాల యాజమాన్యం ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి.చంద్రరావు విద్యార్థులు చేసిన వివిధ ప్రదర్శనలను వీక్షించి విద్యార్థులకు మెరుగైన సలహాలు అందించారు. పలువురు అద్యాపకులు కూడా ఈ ప్రదర్శనలను వీక్షించి వారి ప్రతిభను కనపరచారు. రామానుజన్ సేవలను స్మరిస్తూ,ఆయన చేసిన కృషి యువతకు ఎల్లప్పుడూ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ గణిత దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఏ ఒక్క బిడ్డను పోలియో చుక్కలు వేయకుండా వదిలి పెట్టరాదు

## రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ ఎన్ మల్లేశ్వరి.



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో రెండవ రోజు పల్స్ పోలియో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సర్వేను వైద్య ఆరోగ్య రాష్ట్ర కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ ఎన్. మల్లేశ్వరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి డాక్టర్ నవ్య జీవన్ ను పల్స్ పోలియో కార్యక్రమం పై వివరములు అడిగి తెలు సుకుని రికార్డులు పరిశీలించి. వ్యాక్సిన్ స్టోర్ రూమ్ లొ వ్యాక్సిన్ ను పరిశీలించి. అనంతరం దగ్గులూరు సచివాలయంలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో తనిఖీ చేసి పోలియో చుక్కలు వేయించుకోని వారి వివరములు అడిగి తెలుసుకుని ఎ ఎన్ ఎం లకు. ఎం ఎల్ హెచ్ పి లకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్వి జీవన్ నవ్య జీవన్ ఇప్పటివరకు 98% మంది పిల్లలకు పోలియో చుక్కలు చుక్కలు వేయడం జరిగిందని. మిగిలిన వారిని మంగళవారం పూర్తి చేస్తామని తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. కమ్యూనిటీ హెల్త్ అధికారి హరి వెంకటేశ్వర్లు. పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్. ఫార్మసిస్ట్ పివి స్వామి. స్టాఫ్ నర్సులు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక.సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వర రావు. హెల్త్ అసిస్టెంట్లు దివాకర్ బాబు. టి హరిబాబు. సుజ్ఞానమని. లిఖిత ప్రియ. ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాలకొల్లు అర్బన్ లొ వీవర్స్ కాలనీ హెల్త్ సెంటర్ నందు జరుగు ఇంటింటి సర్వే ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్. డాక్టర్ మనిత్యాగి. హెల్త్ ఎడ్యుకేటర్ సీతా మాలక్ష్మి. హెల్త్ సూపర్వైజర్లు జి. బాల చంద్రుడు. వెంకట్. హెల్త్ అసిస్టెంట్.ఎస్ కె నాగరాజు. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## గణిత ప్రదర్శనకు ప్రశంసలు



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదులగూడెం గ్రామ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శన అదుతేంగా ఉందని మండల విద్యాశాఖ అధికారి-1 సిలారపు హేబేలు, మండల విద్యాశాఖ అధికారి-2 కొవ్వలి ఆనంద్ కుమార్ ప్రశంసించారు. ఈ సందరరేగా వారు విద్యార్థులు రూపొందించిన గణిత మోడల్స్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. చక్కని గణిత మోడల్స్‌ను తయారు చేయించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రేఖాగణిత మోడల్స్‌తో రూపొందించిన వైకుంఠపాళీ ఆటలో విద్యార్థిని కుశల ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంతో ఆమె ప్రతిభను మెచ్చుకున్నారు. అలాగే సంఖ్యల ద్వారా భావాలను వ్యక్తపరిచిన విద్యార్థుల ప్రతిభకు అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు రూపొందించిన గణిత మోడల్స్ వల్ల గణితంపై ఆసక్తి పెరిగి, సులభంగా అవగాహన కలుగుతుందని కొవ్వలి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ గణిత ప్రదర్శనలో ప్రధానోపాధ్యాయులు తాడి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీ నిబంధనలపై అవగాహన అవసరం

### -ఎన్.అమర్ కుమార్




**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎన్.ఆర్.ఐ. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మారుతి సుజుకీ డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ ఎన్. అమర్ కుమార్ మాట్లాడుతూ, రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ ఎంతో ముఖ్యమని తెలిపారు.లఘు చిత్రాల ద్వారా ద్విచక్ర, చతుర్చక్ర వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఆర్. వెంకట్రావు, ప్రిన్సిపల్ సి. నాగభాస్కర్, సీఈవో ఎం. తేజ్ సాయి, అకడమిక్ డైరెక్టర్ జి. సాంబ శివరావు, విభాగాధిపతి పి. రాజేంద్ర కుమార్, ఏఓ ఎన్. మాధవరావు పాల్గొని మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగకరమని తెలిపారు.ఈ సదస్సును ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ. శ్రీనివాస్, కోఆర్డినేటర్ డా. బి. కొండలు విజయవంతంగా నిర్వహించారు.

# విద్యుత్ పొదుపుపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగించాలి

## జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

విద్యుత్ పొదుపుపై విద్యార్థి స్థాయి నుండే అవగాహన కలిగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ చెప్పారు. ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తముగా విద్యుత్ పొదుపుపై పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విజేతలకు స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు.విద్యుత్, ఇంధన పొదుపుపై జిల్లాలోని అన్ని పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమములో పి.సాల్మన్ రాజు,పర్యవేక్షక ఇంజనీర్, టి.శశిధర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,టెక్నికల్, టి.రాజ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏ.సంజయ్ కుమార్ ఇ.రాంబాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విద్యుత్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపిలో యువనాయకత్వానికే అగ్ర తాంబూలం

## పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం**

భారతీయ జనతా పార్టీలో యువనాయకత్వానికి అగ్ర తాంబూలం అందుతుందని పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ అన్నారు. స్థానిక విద్యా రోహిణి హైస్కూల్లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ మన ప్రాంతంలో బిజెపి అభివృద్ధికి సంబంధించి పార్టీ యొక్క సూచనలు, ఆదేశాల మేరకు యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బుట్టాయగూడెం కు చెందిన పిల్లి అరవాల రాజుకు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నందాపురం కు చెందిన పావిల వీర కృష్ణకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ మేరకు ఈనెల 21వ తేదీ ఆదివారం ఏలూరులో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అగ్రహారపు వెంకటేశ్వరరావు నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో వెనుకబడిన వర్గాలుగా గుర్తింపబడిన ఓబిసి ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి కృషి చేస్తూ ఉన్న పిల్లి అరవాల రాజు, పావిల వీర కృష్ణ వంటి నాయకులను గుర్తించి బాధ్యతలను అప్పగించడం పార్టీ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. వీరి నాయకత్వంలో అత్యధిక సంఖ్యలో పార్టీలో చేరికలు కూడా ఉండబోతున్నాయని ప్రకటించారు. రాబోయే పంచాయితీ తదితర స్థానిక ఎన్నికలలో పోలవరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో పోటీకి నిలుస్తుందని, దీనికి పార్టీని సమాయత్తం చేస్తూ, బలోపేతం చేయాలని సూచించారు.

జిల్లా, రాష్ట్ర, జాతీ య స్థాయిలో పార్టీ నుండి అందుతున్న సహ కారంతో నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. జంగారెడ్డిగూడెం శెట్టిబలిజ సంఘం కమిటీ సభ్యులు దొమ్మేటి సత్యనారాయణ, గుత్తుల సత్యనారా యణ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి అరవాల రాజును శాలువాతో సత్కరించారు. జిల్లా ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షుడు పిల్లి అరవాల రాజు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ పావిల వీర కృష్ణ లు మాట్లాడుతూ పార్టీ తమకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. వెనుకబడిన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోసూరి నరేష్, కార్యదర్శి ఓదూరి దుర్గారావు, ఎస్సీ మోర్చా నాయకుడు జాలపర్తి నాగు, ఎస్టి మోర్చా నాయకుడు కుంజా రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి


# జవాబు దారీతనం అంకితబావంతో అర్జీలు పరిష్కార సరళి ఉండాలి

## కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



**ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం**

ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనంగా ప్రజా దర్బార్ నిలిచేలా అధికారులు జవాబు దారితనం అంకితభావంతో అర్జీలు పరిష్కార సరళి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సుమారుగా250 అర్జీలు స్వీకరించి అనంతరం ప్రసం గిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పట్ల అర్జీదారుని సంత ృప్తి కొలమానంగా అధికారులు వినతులకు నూటికి నూరు శాతం పరిష్కారాలు చూ పాలన్నారు.ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వ్యవస్థలు ప్రజలకు సమయాను కూలంగా సేవలు అందిస్తూ సుపరిపాలనను బలోపేతం చేయాలని సూచించారు. ఈ వేదికల ద్వారా పారదర్శకత, జవాబుదారీ తనంతో బాధ్యతాయుతమైన సేవలను అందిస్తూ ప్రభుత్వం,ప్రజల మధ్య విశ్వసనీయతను పెంపొం దించాలన్నారు.ప్రజల సమస్యల పరిష్కార వేదిక ద్వారా అన్ని ఫిర్యాదులను ఒకే పద్ధతిలో నమోదు చేసి పరిష్కరించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. టైమ్‌లైన్‌లు, డాష్‌బోర్డులు, మానిటరింగ్ వ్యవస్థల ద్వారా అధికారులు సమయానికి స్పందిస్తూ ప్రభుత్వ పనితీరు పట్ల విశ్వసనీయతలు పెంచాలన్నారు .రియల్-టైమ్ మానిటరింగ్ వల్ల ఫిర్యాదుల పరిష్కార రేటు మెరుగవుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి ప్రసంగిస్తూడేటా ఆధారిత విశ్లేషణ ద్వారా ఏ శాఖలో, ఏ ప్రాంతంలో ఎక్కువ సమస్యలున్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిర్దిష్ట రోజుల్లో ప్రజలతో నేరుగా కలిసే కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజాభిప్రాయాన్ని నేరుగా పాలనలోకి తీసుకువస్తుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు ఫాలో-అప్ చేసి పరిష్కార స్థాయిని మానిటర్ చేయడం వల్ల స్థిరమైన పరి ష్కారాలు లభిస్తున్నాయన్నారు. ఈ వేదికలు ఈ-గవర్నెన్స్ భాగంగా పనిచేసి సేవలను సులభం, వేగవంతం, అవినీతి రహితం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నా రు.బాధ్యతాయుత వ్యవస్థలతో సుపరిపాలన మరింత బలోపేతం అవుతుందన్నారు ప్రజా సమ స్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించా లని ఆదేశించారు. అర్జీలు మళ్లీ మళ్లీ పునరావ ృతం కాకుండా నాణ్యతగా పరిష్కరించడం అత్యంత ముఖ్యమన్నారు. ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కే. మాధవి సమగ్ర శిక్ష ఏపీసి జి. మమ్మీ, డ్వామా పిడి ఎస్. మధు సూదన్, డి ఎల్ డి ఓ లు, రాజేశ్వరరావు వేణుగో పాలరావు జిల్లాస్థాయి అధికారులు వికాస మేనేజర్ గోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడికుదురులో డిసెంబర్ 28న హిందూ సమ్మేళనం



**ప్రజాభూమి ప్రతినిధి-మామిడికుదురు**

మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామ శివాలయం ప్రాంగణంలో డిసెంబర్ 28 తేదీన హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అధ్యక్షుడు కనుమూరి వెంకటపతి రాజు ఉపాధ్యక్షులు జాలెం సుబ్బారావు. కార్యదర్శి రుద్ర శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925 లో ప్రారంభించబడిందని సంఘ ప్రయాణంలో 100 సంవత్సరాల నిరంతర కృషిని, మన యొక్క సఫలకార్యాన్ని ఒకసారి సింహావలోకణం చేసుకుంటూ, భవిష్యత్తు సాధన మార్గాన్ని దర్శిస్తూ ఈ మహత్కార్యంలో హిందూ బంధువులందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

### ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని

# జిల్లా కలెక్టర్‌కు పూజారి పాలెం గ్రామ ప్రజల వినతి

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



కొత్తపేట - మండలంలోని పూజారి పాలెం గ్రామానికి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. గ్రామ సంఘం అధ్యక్షులు పోనుగుపాటి విద్యాసాగర్ నాయకత్వంలో గ్రామ పెద్దలు, ప్రజలు ఈ వినతిపత్రాన్ని అందజేశారు. పూజారి పాలెం గ్రామంలో సుమారు 1800 మంది జనాభా నివసిస్తున్నారని, అయితే ఈ గ్రామానికి సంబంధించిన పంచాయతీ అయిన పలివెల గ్రామ పంచాయతీ మా గ్రామానికి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉందని వారు తెలిపారు. ఈ దూరం కారణంగా ప్రభుత్వ అధికారులు గ్రామానికి తరచుగా రావడం లేదని, ఫలితంగా ప్రజలకు అనేక మౌలిక సదుపాయాలు అందకుండా పోతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో సరైన వైద్య సేవలు, శానిటేషన్ సదుపాయాలు, తాగునీటి సరఫరా, విద్యుత్ సేవలు, సరైన రహదారి సదుపాయాలు, అలాగే డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా మారుతున్నాయని, దీనివల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఏడు సంవత్సరాలుగా ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు కోసం గ్రామ ప్రజలు పోరాటం చేస్తున్నారని, ఇటీవల ప్రభుత్వం కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి జీఓ విడుదల చేసిన నేపథ్యంలో తమ గ్రామానికి కూడా న్యాయం చేయాలని కోరారు. ప్రత్యేక పంచాయతీ ఏర్పడితే గ్రామాభివృద్ధి వేగవంతం అవుతుం దని, ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరుతాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సానుకూలంగా పరిగణలోకి తీసుకుని, పూజారి పాలెం గ్రామానికి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేసి గ్రామ ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్‌ను గ్రామ ప్రజలు వినయపూర్వకంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పొనుగుపాటి విద్యాసాగర్, చిత్రపు దుర్గారావు, కాండ్రేగుల గంగరాజు, విజ్జేశ్వరపు ముసుంద్ర, సాక రాజు, పొనుగుపాటి రాంబాబు, పొనుగుపాటి శివకృష్ణ, పొనుగుపాటి విశ్వనాథం, అంబటి ధన ప్రసాద్, సఖిలే చినబాబు, పమ్మి పొలు రాజు, నేతల దావీదు రాజు, మానుకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పథకంగా మార్పు

**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం**



ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పథకం గా మార్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది అని, ఇకనుండి ఉపాధి హామీ పనులు 100 రోజులకు బదులుగా 125 రోజులు పెంచినట్టు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య తెలిపారు. సోమవారం విఆర్ పురం కూనవరం మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో పాయం వెంకయ్యని గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యాయులు గా నియమించిన సందర్భంగా సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పాయం. వెంకయ్య ప్రసంగిస్తూ కొంతమంది ఉపాధి కూలీలకు పని దినాలు పెంచటాన్ని కూలీలకు మేలు జరగటాన్ని ఇష్టం లేక విమర్శిస్తున్నారని, పోలవరం నిర్వాసితులకు అకౌంట్స్ లో డబ్బులు పడుతుంటే జీర్ణించుకోలేక కేంద్ర ఎన్ డి ఏ ప్రభుత్వం పై విమర్శలు చేయటం తగదు అన్నారు. విఆర్ పురం మండలంలో కూటమి ప్రభుత్వం అన్నవరం బ్రిడ్జి మంజూరు చేస్తే కొంతమంది ధర్నాలు పేరుతో రాజకీయాలు చేయటం తగదు అని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు అయినా జనసేన, టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల రంగంలో ఉంటాయని అన్నారు. పార్టీల మధ్య అనైక్యతను కొంతమంది సృష్టించేందుకు ప్రయత్నించటం మానుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో విఆర్ పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, సీనియర్ నాయకులు కారం ధారయ, మం డల ప్రధాన కార్యదర్శి ఊయిక. రత్తయ్య, డివి జన్ నాయకులు సోందే నాగేశ్వరరావు, సీని యర్ నాయకులు కడుపు రమణ, గూటాల రాంబాబు, బల్లూరి నాగేశ్వరరావు, నల్లారపు దివాకర్, మండల కార్యదర్శి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపేట క్రికెట్ జట్టుపై విజయం సాధించిన ఉప్పలగుప్తం జట్టు



**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**

ఉపాధ్యాయుల జోనల్ పోటీల్లో గెలిచిన ఉప్పలగుప్తం జట్టు కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కొత్తపేట జట్టుపై ఉప్పలగుప్తం క్రికెట్ జట్టు 9 వికెట్లు తేడాతో విజయం సాధించింది మొదటి బ్యాటింగ్ చేసిన కొత్తపేట టీచర్స్ జట్టు 12 ఓవర్లలో 6 వికెట్స్ నష్టపోయి 98 పరుగులు చేసింది. ఉప్పలగుప్తం టీచర్స్. క్రికెట్ జట్టు ఒక వికెట్ నష్టపోయి 99 పరుగులు చేసింది అత్తిలి సురేష్ 25బంతులలో 47పరుగులు కరాటం ప్రసాద్ 18 బంతులలో 42పరుగులు 2సిక్సలు 6ఫోర్లు బౌలింగ్లో 2వికెట్స్ తీసుకొని మాన్ అఫ్ ది మ్యాచ్ సాధించాడు. ఎస్ జి ఎఫ్సెక్రటరీ కొండేపూడి ఈశ్వరరావు, కే రమాదేవి నూకల సత్యనారాయణ గొల్ల కోటి ఫణీంద్ర కుమార్, కామన్ మధు సుధన రావు, సీతాపతి, కామన గణేశ్వర రావు, విఘ్నే శ్వరుడు, గణపతి రామారావు, ముత్యాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనిస్తునా కూటమి ప్రభుత్వం

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**




కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు తీవ్ర సంక్షోభంలో ఉందని, ఇప్పుడు సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనిస్తుందని, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చిందని, అధికారం చేపట్టిన కొద్ది నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేసిందని, తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు, దీపం-2, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మెగా డిఎస్సీ, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలో తెలుగు దేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంనీ నిర్వహించారు. ఈ సమావేశంలో ముందస్తుగా స్థానిక ఎన్నికలపై చర్చ, మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ, పార్టీ బలోపేతంపై ముఖ్య నాయకుల సూచనలు, కార్యకర్తల అభివృద్ధిపై దృష్టి, సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన ప్రజలకు వివరించడంపై చర్చ తదితర అంశాలపై ముఖ్య ఎజెండాగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నీ మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ అధ్యక్షతన, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశానుసారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, మండల ఐటీడీపీ కన్వీనర్ రాజేంద్రప్రసాద్, రామాలయం చైర్మన్ పెందుర్తి సుదర్శన్, శివాలయం చైర్మన్ బొర్రా ఆదినారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు, ఎస్సి సెల్ అధ్యక్షులు అచ్చిరాజు, బీసీ సెల్ అధ్యక్షులు కె శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్, ముత్యాల చంద్రశేఖర్, సత్యనారాయణ, భాను, శ్రీను, రేవు సింహాచలం, సూరి, అయిపతి రాజు, మూర్తి, సుబ్బారావు, దుర్గారావు, ముత్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్

**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామం, మొన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వరసాల సత్యనారాయణ అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబసభ్యులను పరామర్శించిన అమలాపురం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మరియు , సరిపల్లి లో కోరుకొండ మంగాయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు , ఈ కార్యక్రమంలో ఊటాల రామాంజనేయులు , కాట్రు కృష్ణ ఆకుల సూరిబాబు ,కొంకి ఏడుకొండలు ,కోటుం లోవరాజు ,నిమ్మితి గణపతి రావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా రామానుజన్ జయంతి



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో సోమవారం గణిత మేధావి రామానుజన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించారు. రామానుజన్ 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణిత మేధావి అని కొనియాడారు. ఈయనకు శుద్ధ గణితంలో శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ,సంఖ్య శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు వంటి గణిత విభాగాల్లో విశేషమైన కృషి చేసారని తెలిపారు. హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ 1729 ని రామానుజన్ సంఖ్యగా వ్యవహరిస్తారని, రెండు వేర్వేరు ఘనాల మొత్తంగా రెండు వేర్వేరు మార్గాల్లో వ్యక్తీకరించగల అతి చిన్న సంఖ్య 1729 అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదవారికి ఆపన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్

### యువ నాయకులు బండారు సంజీవ్.

### మొత్తం 30మందికి రూ37,73,948ల విలువైన చెక్కుల పంపిణీ.



**ప్రజాభూమి ప్రతినిధి-రావులపాలెం**

రావులపాలెం - అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా చేయూతనందిస్తుందని యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన రాష్ట్ర బీసీ కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారితో కలిసి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి కోసం ఎవరికి ఎటువంటి సహకారం కావల్సి ఉన్నా ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి రూ.10,4,411లు రావులపాలెం మండలానికి చెందిన 6గురికి రూ.12,16,836లు, కొత్తపేట మండలానికి చెందిన 9మందికి రూ.8,01,308లు ఆలమూరు మండలానికి చెందిన 8 మందికి రూ.4,01,393లు, 4 ఎల్వోసీలకు రూ.12,50,000లు, మొత్తం రూ.37,73,948ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

## విద్యా బాల మందిర్‌లో శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట - డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేటలోని విద్యా బాల మందిర్ హైస్కూలులో ప్రపంచ ప్రసిద్ధ గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ రామానుజన్ చిన్న వయస్సులోనే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచి, త్రికోణమితి, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు వంటి రంగాల్లో అపారమైన సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా 1729 సంఖ్య ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేశారని అన్నారు. కేవలం 32 ఏళ్ల వయస్సులోనే ఆయన మరణించడం గణిత ప్రపంచానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనకు ఎంతో ఇష్టమైన “1729” ఆకారంలో కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, గణిత ఉపాధ్యాయులు కుసుమ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రామానుజన్‌కు ఘన నివాళులర్పించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



రావులపాలెం - స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీనివాస్ రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల అర్పించారు. కార్యక్రమంలో రీజనల్ ఇన్‌చార్జ్ ఆర్.ఐ. నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, గణిత రంగంలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానుభావుడు శ్రీనివాస్ రామానుజన్ అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభతో క్లిష్టమైన గణిత సమస్యలను సులభంగా పరిష్కరించిన ఆయన జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టుల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో అకడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ వై.ఎస్.ఎన్. మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇన్‌చార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ రాజేశ్వరి, గణిత ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 23 డిసెంబర్ 2025

# ఉప ఖజానా కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు

## లంచం తీసుకుంటూ పెట్టబడ్డ సీనియర్ అసిస్టెంట్ ఆర్ లక్ష్మణ్ నాయక్



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

డోన్ పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయంను ఏసిబి అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. డోన్ మున్సిపల్ కార్యాలయంలో రెవిన్యూ అధికారి గా శ్యామ్ రాజు జూన్ 30 తారీఖున రిటైర్డ్ అయ్యారు. తనకు రావలసిన పెన్షన్ మంజూరు అయ్యింది, కానీ పెన్షన్ బెనిఫిట్స్ కోసం గత ఆరు నెలల నుండి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ఉండటంతో సీనియర్ అసిస్టెంట్ ఆర్ లక్ష్మణ్ నాయక్ 45,000/- రూపాయలు డిమాండ్ చేయగా 30,000/- రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నాడు. రిటైర్డ్ రెవెన్యూ అధికారి శ్యామ్ రాజు ఫిర్యాది దారుడు మేరకు ఏసీబీ డిఎస్పి సోమన్న సిబ్బందితో దాడులు చేపట్టారు. డోన్ ఉప ఖజానా కార్యాలయము నందు పనిచేస్తున్నటువంటి సీనియర్ అసిస్టెంట్ ఆర్ లక్ష్మణ్ నాయక్ 30,000/- రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడని తెలియజేశారు. ఈ సోదాలలో డిఎస్పి ఏసిపి సోమన్న, సీఐ లు కఅష్ణయ్య, రాజ ప్రభాకర్, శ్రీనివాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దు - ఆర్.ఎస్.పి.పార్టీ డిమాండ్



ప్రజాభూమి హిందూపురం టౌన్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని ఆర్.ఎస్.పి.నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్.సి.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, నాయకులు హనుమంతు, బాబులు మాట్లాడుతూ, భారతదేశంలో వ్యవసాయ పనులు పూర్తి అయిన తర్వాత దాదాపుగా వందల రోజులు ఏ పని లేకుండా కార్మికులు అనేక బాధలు, కష్టాలు వ్యవసాయ పడుతున్న సమయంలో అన్ని రాజకీయ పార్టీల ఒత్తిడి మేరకు వామపక్ష పార్టీల ఆందోళనలు గుర్తించి గత యూపీఏ ప్రభుత్వం 2005 నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయడానికి ముందుకు వచ్చిందని చెప్పారు. గత 2006లో అనంతపురం జిల్లా యాడికి మండలంలో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీలు ఈ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా సంవత్సరంలో వ్యవసాయ పనుల తర్వాత ఖచ్చితంగా వంద రోజులు పని కల్పించడం జరిగిందని, మంచి ఫలితాలు కూడా వచ్చాయన్నారు. ఈ పథకం ప్రపంచంలోనే భారతదేశం లో అతిపెద్ద సామాజిక బాధ్యతగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతి గ్రామంలో కూలీలకు పని హక్కుగాకల్పించడం జరిగిందని తెలిపారు. పల్లె ప్రాంతాలు నిరుపేదలకు పని దొరకడం వల్ల ఆయా కుటుంబాల పోషణ సాఫీగా జరుగుతోందని, కూలీలకు పని సమస్య తీరి, నిరంతర ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 250 మిలియన్ల మంది కార్మికులు పథకంలో నమోదు చేసుకోవడం జరిగిందని, అందులో 163, 3 మిలియన్ల మంది కార్మికులు నిరంతర ఉపాధి పొందుతున్నారని తెలిపారు. 2.69 గ్రామపంచాయతీలు, 7000పై చిలుకు బ్లాక్ లు 700 పై జిల్లాలకు ఈ పథకం విస్తరించబడి ఎంతో ఉపయోగపడుతూ జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని తెలిపారు. ఇంతలో మోదీ ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ దేశ పార్లమెంటులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అనే పేరు మార్చాలని పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ బిల్లు వల్ల పేదల పథకానికి మరణ శాసనం రాసినట్టేనని, పేదలకు పని లేకుండా చట్టాన్ని నీరు కార్చినట్టేనని పేర్కొన్నారు. పేద కూలీలను కాపాడే విధంగా పాత పథకాన్ని కొనసాగించాలని ఆర్.ఎస్.పి. డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత మసీద్-ఎ-కౌసర్ నూతన కమిటీ ఏర్పాటు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వివిధ కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చిన మేళాపురంలో ఉన్న మసీద్-ఎ-కౌసర్‌కు 25 ఏళ్ల తర్వాత సోమవారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జామియా మసీద్ మత పెద్దలు సమావేశమై హాజరైన సభ్యులతో చర్చించి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముతవల్లి గా ఇనాయతుల్లా, సాని ముతవల్లిగా సనావుల్లా, కార్యదర్శిగా జియావుల్లా, సంయుక్త కార్యదర్శిగా నూరుల్లా, కోశాధికారిగా పి. అబ్దుల్ మజీద్ ఖాన్, సంయుక్త కోశాధికారిగా ఇర్ఫాన్ లతో పాటు కమిటీ సభ్యులుగా రహమతుల్లా సాబ్, అష్రఫ్ వలీ సాబ్, షఫీవుల్లా సాబ్, అహ్మద్, జియా, కలీం, అస్లాం సాబ్, అక్రమ్ సాబ్, తౌసీఫ్, హబీబుల్లా సాబ్, ముస్తఫా సాబ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు ముతవల్లి అస్లాం, సాని ముతవల్లి ఉమర్ ఫారూక్, జామియా మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గన్నారు. పాత కమిటీ స్థానంలో నూతన కమిటీని అధికారికంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రతినిధులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పల్స్ పోలియో కార్యదర్శులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ.. యువర్స్ ఫౌండేషన్



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యదర్శుల కొరకు 300 భోజనం ప్యాకెట్లు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సాయి కఅష్ణ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా యువర్స్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యదర్శుల కొరకు యువర్స్ ఫౌండేషన్ తరపున 300 భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యంగా యువర్ ఫౌండేషన్ కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు, నేత్రదానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ నాగేంద్ర, జయరాం, చౌటుపల్లి రాధాకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, చాంద్ బాషా, వై కే శ్రీనివాసులు, కేతా లోకేష్, గర్రె రమేష్, మోహన్, నాగార్జున, అన్నా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# "కరెంటోళ్ల జనబాట"కు ఏపీఎస్పీడీసీఎల్ శ్రీకారం

## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) "కరెంటోళ్ల జనబాట" పేరిట మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో "కరెంటోళ్ల జనబాట" పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటించాలని, 11 కేవీ లైన్లు, ఎల్టి లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు, మార్పు చేపట్టడం చేయాలన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిన్నెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు, పాఠశాలలు, అంగన్వాడీ ప్రాంగణాలపై ప్రత్యేక దఅష్టి పెట్టడం చేయాలని, ఫలితంగా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం, స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ మాట్లాడుతూ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు కూడా కరెంటోళ్ల జనబాట కార్యక్రమం దోహదపడనుందని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ (8977716661)కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటల నుంచి 9:30 గంటల వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 లేదా 1800 425 155333ను ఉపయోగించుకోవాలన్నారు. ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ, ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు తప్పక వేయించాలి : అనంతలో పేరూరు బాలకృష్ణ పిలుపు



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని భారత జాతీయ వినియోగదారుల హక్కుల కౌన్సిల్ జాతీయ అధికార ప్రతినిధి పేరూరు బాలకఅష్ణ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 54,07,663 మంది చిన్నారుల కోసం ఇప్పటికే 98,99,300 వ్యాక్సిన్ డోస్‌లను అన్ని జిల్లాలకు పంపిణీ చేసి, ఈ నెల 21 న విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. సోమవారం అనంతపురం రైల్వేస్టేషన్లో పలువురు చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా పేరూరు బాలకఅష్ణ మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లోనే భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించిందన్నారు. పొరుగు దేశాలైన పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లలో వైరస్ ప్రభావం ఇంకా ఉండటంతో భారత్ అప్రమత్తంగా ఉందన్నారు. రాష్ట్రంలో చివరి కేసు 2008లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నమోదైందని చెప్పారు. పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా తరిమికొట్టేందుకు 1995 నుండి నేషనల్ ఇమ్యునైజేషన్ డే నిర్వహిస్తున్నారన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు, వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి వైద్యారోగ్య శాఖ నిరంతరం శ్రమిస్తోందన్నారు. టీకా పంపిణీ విధానంసాధారణ ఇమ్యునైజేషన్ షెడ్యూల్‌లో భాగంగా పిల్లలకు ఐదు డోసుల ఓపీవీ చుక్కలు వేయాలన్నారు. పల్స్ పోలియో రోజున అదనంగా మరో రెండు చుక్కల (ఒక డోస్) వ్యాక్సిన్ అందించారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 38,267 బూత్‌లలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ సేవలు అందించారన్నారు. ఈ భారీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు నోడల్ ఆఫీసర్లను, 4,206 మంది సూపర్వైజర్లను ఏపీ ప్రభుత్వం నియమించడం అభినందనీ యమన్నారు. మొబైల్ బఅందాలుమొదటి రోజున బూత్‌లకు రాలేని పిల్లల కోసం డిసెంబర్ 22, 23 తేదీలలో 76,534 బఅందాలు ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేస్తాయన్నారు. చుక్కలు వేసిన ఇళ్లకు 'పి' గుర్తును, వేయని పక్షంలో 'ఎక్స్' గుర్తును కేటాయిస్తారన్నారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు వంటి రద్దీ ప్రదేశాలలో ప్రయాణికుల కోసం 1,140 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేశారని పేరూరు బాలకఅష్ణ వివరించారు. మురికివాడలు, వలస ప్రాంతాలు, నిర్మాణ స్థలాల్లో ఉన్న పిల్లల కోసం 1,854 మొబైల్ బఅందాలు నిరంతరం పర్యటిస్తాయన్నారు. జనం భాగస్వామ్యంతో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని చెప్పారు. తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా రాబోయే తరాలను ఈ వ్యాధి నుండి కాపాడాలని కోరారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజాభిప్రాయమే ప్రామాణికంగా పంచాయతీల పునర్వ్యవస్థీకరణ చేయాలి

## -మండల కూటమి నాయకుల స్పష్టమైన డిమాండ్



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలో పంచాయతీల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను ప్రజల అవసరాలు, అభిప్రాయాలకు అనుగుణంగా చేపట్టాలని మండల కూటమి నాయకులు గట్టిగా డిమాండ్ చేశారు. ప్రజలకు పరిపాలన సులభంగా అందే విధంగా శాస్త్రీయ పద్ధతిలో విభజన జరగాలని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ముదిగుబ్బ మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా మండల అభివఅద్ధి అధికారి శకుంతల, ఈఓఆర్డి మంజుల, ఇన్‌చార్జి తహసిల్దార్ మునిస్వామిలకు వినతిపత్రాన్ని కూటమి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మండలంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీల భౌగోళిక స్వరూపం, జనాభా దామాషా, గ్రామాల మధ్య దూరం వంటి అంశాలను సమగ్రంగా పరిగణలోకి తీసుకుని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా దూరంగా ఉన్న గ్రామాలు పరిపాలన పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అలాంటి గ్రామాలను సమీపంలో ఉన్న పంచాయతీలకు విలీనం చేయడం ద్వారా సేవలు వేగంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే జనాభా అసమతుల్యత కారణంగా కొన్ని పంచాయతీలపై అధిక భారం పడుతుండగా, మరికొన్ని పంచాయతీలు వెనుకబడి ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు జనాభా సమతుల్యతతో సమాంతర అభివఅద్ధి జరిగేలా పంచాయతీల విభజన జరగాలని వారు కోరారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అభివఅద్ధి ఫలాలకు దూరమవుతున్నారని, పునర్వ్యవస్థీకరణ సక్రమంగా జరిగితే గ్రామీణాభివఅద్ధి వేగవంతమవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను కేంద్రంగా పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటే పాలనపై విశ్వాసం పెరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి. రమేష్‌బాబు, ప్రభాకర్, చినగాని నరసింహ యాదవ్, బీజేపీ నాయకులు సోముల ప్రకాష్, రామకఅష్ణ, మోహన్, చిన్న శ్రీనివాసులు, అలాగే పుల్లయ్య, రమేష్, అశోక్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, నరసింహులు తదితరులు పాల్గన్నారు. పంచాయతీల పునర్వ్యవస్థీకరణ విషయంలో అధికారులు సానుకూల దఅక్పథంతో, పూర్తిగా ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా మండల కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు.

# పీఏబీఆర్ కుడి కెనాల్ ద్వారా 40 చెరువులకు నీరు నింపాలి : సిపిఐ నేత ముసుగు మధు





ప్రజా భూమి, ధర్మవరం

పీఏబీఆర్ కుడి కెనాల్ ద్వారా 40 చెరువులకు నీటితో నింపాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. అనంతరం వారు పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా బత్తలపల్లి, తాడిమర్రి చెరువులకు నీరు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. సిపిఐ నాయకులు కలిసి ఆర్డిఓ మహేష్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, తాడిమర్రి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ముసుగు మధు మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి, తాడిమర్రి మండలంలో పీఏబీఆర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా 40 చెరువులకు నీరు నింపుతూ ఉండేవారు. అందులో బత్తలపల్లి నరిహోర కుంట చెరువు ఆ జాబితాలో ఉంది అని, అయితే రెండు సంవత్సరాల నుంచి మా చెరువుకు పీఏబీఆర్ కుడికాలువ ద్వారా వచ్చే నీరు రావడం లేదు అని తెలిపారు. ఈ చెరువుకు నీరు వదలడం ద్వారా బత్తలపల్లి పట్టణంలో ఉన్న దాదాపు వేలాది కుటుంబాలకు తాగునీటి సమస్య తీరనుంది అని తెలిపారు. ఇదే కాకుండా చెరువు దిగువ భాగంలో ఉన్న బత్తలపల్లి, గంటాపురం, నార్సింపల్లి, గుమ్మలకుంట, అగ్రహారం, జల్ల నారాయణ పల్లి, తాడిమర్రి, పుల్లపల్లి గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ బోరు బావులలో భూగర్భ జలాలు పెరిగి సాగునీటి సమస్య కూడా లేకుండా పంటలు యధావిధిగా సాగు చేయడానికి వీలు కలుగుతుంది అని తెలిపారు. ప్రస్తుతం బోరు బావులలో భూగర్భ జలాలు నీటిమట్టం తగ్గి సాగునీరు సమస్య కూడ ఏర్పడింది అన్నారు.బత్తలపల్లి, తాడిమర్రి మండల లో చెరువుకు నీరు నింపాలని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు ఎర్రం శెట్టి రమణ, శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, వెంకటస్వామి, వెంకటనారాయణ, యువజన సంఘం జిల్లా కార్యదర్శి సకల రాజా, పట్టణ నాయకులు, చెన్నంపల్లి శ్రీనివాసులు,శ్రీధర్, ఆదినారాయణ,వేణుగోపాల్, తాజుద్దీన్, లక్ష్మి నారాయణ, మసూద్,మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రిషి విద్యాలయ డిజిటల్ ఫెస్ట్ ఘన విజయం



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయంలో డిజిటల్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ వంటి విభాగాల్లో రూపొందించిన ప్రాజెక్టులను ఆత్మవిశ్వాసంతో వివరించారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక విద్య భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సఅజనాత్మకతను పెంచుతాయని మరియు వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పిల్లలను తయారు చేయడంతో పాటు భవిష్యత్తులో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా తయారు చేయడమే మా ధ్యేయం అని ఇందుకు అవసరమైన మూలాలను ఇప్పటినుంచే మా పాఠశాల యందు వేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూపా సింగ్ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి డిజిటల్ ఫెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఏవో రంగారెడ్డి పాల్గని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
మంగళవారం 23 డిసెంబర్ 2025

# ఫసల్ భీమాకు మోక్షం ఎప్పుడో?

- ప్రారంభం కాని నమోదు ప్రక్రియ.... సమీపిస్తున్న ఆఖరి తేదీ
- నిరాశలో రైతన్నలు... స్పందించని అధికారులు
- ఫసల్ బీమా నమోదు ప్రక్రియ వెంటనే ప్రారంభం చేయాలి : సిపిఐ డిమాండ్

ప్రజా భూమి తొండూరు:
ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కోసం వ్యవస్థాపితమైన గడువు డిసెంబర్ 31 వరకు మాత్రమే ఉండగా, రైతుల నిరాశ మరింత పెరుగుతోందనీ . పంటలకు భీమా పొందే అవకాశం రైతుల కోసం ఆర్థిక భద్రతగా భావించబడిందనీ కానీ నమోదు ప్రక్రియ ఇంకా ప్రారంభమే కాలేదనీ, దీనితో రైతులు భీమా పొందే అవకాశం లేకుండా, అనిశ్చితిలో ఉన్నారను. అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి అనిపిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ పులివెందుల ఏరియా కార్యదర్శి బి వెంకట్ రాములు డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక తొండూరులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు కేవలం పంటలు వేయడం మాత్రమే కాదు, భవిష్యత్ ఆర్థిక భద్రత కోసం కూడా భీమా కావాలని ఆశిస్తున్నారు. కానీ, వెబ్ సైట్ ఓపెన్ కాక సమస్యలతో , సాంకేతిక లోపాలు, అర్హతా నియమాల క్లిష్టతల కారణంగా పలు ప్రాంతాల్లో భీమా పొందడం గందరగోళంగా మారింది. పంటలు వేసుకున్నాం, కానీ భీమా పొందే పరిస్థితి లేదు. డిసెంబర్ 31 తర్వాత ఏమవుతుందో ఎవరూ చెప్పలేరన్నారు," అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ. ప్రభుత్వం అధికారులు ప్రకటనల ద్వారా "ప్రమాదం లేదు, నమోదు ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందనీ చెప్పి ప్రజలను రైతాంగాన్ని మోసం చేశారు అని అన్నారు. సైట్ సమస్యలు ఇంకా పరిష్కరించబడకపోవడం, సిఎస్సి కేంద్రాలలో ప్రతి రోజు వెళ్లి అడుగుతున్నా వెబ్సైటు ఓపెన్ కాలేదు అని చేబుతున్నారనీ, గడువు దగ్గర పడే కొద్దీ రైతులలో ఆందోళన పెరుగుతోందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంట భీమా లభ్యత లేకపోవడం రైతుల ఆర్థిక భద్రతకు ముప్పుగా మారుతుందనీ. "సాంకేతిక లోపాలు, గడువు దగ్గర రావడం వంటి కారణాలు రైతులను నష్టానికి లోనెడతాయని. భవిష్యత్తులో రైతుల సమస్యలను తగ్గించాలంటే, ప్రణాళికాత్మక దఅక్పథంతో వాస్తవానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలనీ," అని అన్నారు రైతుల ఆందోళన, ప్రభుత్వ నిర్లక్ష్యం, మరియు భవిష్యత్ ఆర్థిక భద్రతపై కలిపి, ఈ సమస్య తక్షణ పరిష్కారం కావాలి. డిసెంబ ర్ 31 వరకు సక్రమమైన నమోదు ప్రక్రియ, సాంకేతిక లోపాల పరిష్కారం లేకపోతే, రైతులు మరింత ఆర్థిక ఒత్తిడికి గురవుతారని వారు హెచ్చరిస్తున్నారు. తక్షణం ఫసల్ బీమా పైన సరైన సూచన చేసి ఫలితం దానికి లబ్ధి పొందే విధంగా చూడాలని లేనిపక్షంలో ఆందోళన తక్కువదని వారు అన్నారు.



# పేదల ఆరోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం

## -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పేదలకు వరం లాంటి దని, పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి ఉమాదేవి లు అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు47 మందికి రూ.22.57 లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింద న్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడు తూ చికిత్స ఖర్చులు భరించలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, చికిత్స కోసం ఎవరూ ఆర్థిక ఇబ్బందు లు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా ప్రజా ప్రతినిధులుగా నిరంతరం కఅషి చేస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు రామగోపాల్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. తమ కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ధైర్యాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చు మర్రి మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పేర్లు మార్చే ప్రభుత్వం మోడీ ప్రభుత్వం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ ఎద్దేవా

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక పథకాలకు పేర్లు మార్చుకుంటూ పబ్బం గడుపుకుంటున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ఇది పేర్లు మార్చే ప్రభుత్వమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ ఎద్దేవా చేశారు. పోరుమామిళ్ల పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ! స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ఏర్పాటుచేసిన అనేక పథకాలకు పేర్లు మార్చుకుంటూ పబ్బం గడుపుకుంటూ తామే ఈ పథకాలను తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన బేసిక్ సేవింగ్ బ్యాంక్ డిపాజిట్ అకౌంటు ను బి జన్ ధన్ యోజన అని, నిర్మల్ భారత్ అభియాన్ నుబిస్వచ్ఛభారత్ మిషన్ అని, నేషనల్ గర్ల్ చైల్డ్ డే ప్రోగ్రాంనుబిబేటి బచావో బేటి పడావో యోజన అని, నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని బిమేకింగ్ ఇండియా అని ,ఇలా అనేక పాత పథకాలను కొత్త పేర్లతో హంగు ఆర్భాటాలతో ప్రచారం చేసుకుంటూ ప్రజలను మభ్యపెడుతూ, చివరకు ఈరోజు ఎంతో ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోనే చట్టబద్ధత కలిగిన ఏకైక పథకమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బివి బి జి రామ్ జి అని పేరుతో పాటు ఆ పథకం యొక్క పూర్తి స్వరూపమే మార్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇకనైనా పాత పథకాలకు కొత్త పేర్లు పెట్టడం మానుకొని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మునుపటి మాదిరే అమలు చేసి పూర్తి వాటా కేంద్రమే భరించే విధంగా రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించి ఆ పథకం పేరులో తీసేసిన మహాత్మా గాంధీ పేరును కూడా జోడించాలని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహమ్మద్, సోహెల్, మూర్తి, బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 257 జిల్లా కౌన్సిల్ సమావేశం

## ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తాం

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా
ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ ప్రధాన కర్యదర్శి అబ్బవరం హరిబాబు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 257 కమిటీ ఎన్నికల సందర్భంగా సోమవారం బాలికల ఉన్నత పాఠశాల రాయచోటి నందు జరిగిన ఎన్నికల సమావేశంలో అబ్బవరం హరిబాబు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి ఎన్నికల అధికారి ఆధ్వర్యంలలత అన్నమయ్య జిల్లా ఎన్నికలు నిర్వహించారు గత జిల్లా ఏర్పడిన మొదటి నుంచి నేటి వరకు జిల్లా మూడవ జిల్లా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఎన్నికల అధికారిగా హాజరైనటువంటి సయ్యద్ జాన్ బాషా ఎన్నికల నిర్వహించారు ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా శాఖ కమిటీ అధ్యక్షులు జానం మధుసూదన మరియు ప్రధాన కార్యదర్శి అబ్బవరం హరిబాబును సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి పలు మండలాల నుంచి విచ్చేసిన ఏపీటీఎఫ్ కార్యకర్తలు సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విరివిగా పాల్గని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వాయల్పాడు వాల్మీకిపురం నూతన కమిటీ మెంబర్స్ జి కవిత , ప్రెసిడెంట్ మండల శాఖ అలాగే టీ వీ వెంకట్రా రమణ సంబేపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మనోహర్ బాబు సురేష్ లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు కార్యదర్శిలు సురేంద్రబాబు, వెంకటకఅష్ణ గాలివీడు మండలం టోపీ వెంకటరమణ అధ్యక్షులు వీరవల్లి మండలం అధ్యక్షులుగా గంపాల మహేశ్వరయ్య, రమణ పాల్గొన్నారు.




# రామానుజన్ కృషి ఎనలేనిది

ప్రజా భూమి పోరుమామిళ్ల :
గణితశాస్త్ర అభివఅద్ధి కోసం శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు ఎనలేనివని ప్రధానోపాధ్యాయులు బి.భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు ఎమ్. శేఖర్ బాబు పేర్కొన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా కలసపాడులోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల యందు నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించిన తదనంతరం వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతూ, దేశాభివఅద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న గణితశాస్త్రం అభివఅద్ధిలో రామానుజన్ చేసిన సేవలు ఎంతో అమూల్యమైనవని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులందరూ ఆ గణిత మేధావుని స్ఫూర్తిగా తీసుకుని గణితంలో చక్కగా రాణించి, జీవితాలను బంగారుమయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జూ. రమణారెడ్డి, ఎస్.చెన్నయ్య మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు చేయూత

ప్రజాభూమి పోరుమామిళ్ల :
మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగత్వం, పక్షవాతం, ప్రమాదాల కారణంగా మంచానికే పరిమితమైన బాధితుల కుటుంబాలకు ప్రతి నెల నిత్యవసర సరుకులు అందించే కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తూ వందలాది కుటుంబాలకు చేయూతనిస్తోంది. ఈ క్రమంలో పోరుమామిళ్ల మండలం చిన్న ఎరసాల హరిజనవాడకు చెందిన గంట ప్రభుదాసు పేగుకు సంబంధించిన తీవ్రమైన జబ్బు కారణంగా మూడు ఆపరేషన్లు చేయించుకొని, ప్రస్తుతం పూర్తిగా మంచానికే పరిమితమై, ఉపాధి లేక కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం కామనూరు రవీంద్ర అనే సామాజిక సేవాకర్త ఫౌండేషన్ దఅష్టికి తీసుకురావడం జరిగింది. బాధితుడి పరిస్థితిని నిశితంగా పరిశీలించిన అనంతరం, మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి సూచనల మేరకు, గంట ప్రభుదాసు కుటుంబానికి ప్రతినెలా నిత్యవసర సరుకులు అందించే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మొదటి నెలకు సంబంధించిన నిత్యవసర సరుకులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, " అనివార్య కారణాలవల్ల ఉపాధి కోల్పోయిన కుటుంబాలను ఆదుకుంటూ అటువంటి కుటుంబాలకు అండగా నిలవడమే మా లక్ష్యం" అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తఅతంగా కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గంటా రమణయ్య, గంట తిరుపాలయ్య, ముత్యాల రామయ్య, ఫౌండేషన్ సభ్యులు భాషా, నవీన్, మురళితో పాటు స్థానిక సేవాభిమానులు పాల్గొన్నారు.



# జగనన్న పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు -ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గాల వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన వైకాపా నాయకుల కు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం జగనన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు, బట్టలు, పండ్లు పంపిణీ కార్యక్రమాలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరి కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మీ చల్లని దీవెనలు జగన్మోహన్ రెడ్డికి ఎల్లకాలం ఇలానే ఉండాలని మనస్ఫూర్తిగా దేవునికోరుకుంటున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంత ఆదరణ కలిగిన నాయకుని మళ్లీ మనము ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరం సైనికుల పనిచేసి వైకాపా పార్టీ గెలిపి దేయంగా ముందుకు వెళ్దామన్నారు. 2029 లో జరిగే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి వైకాపా పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.



# మున్సిపాలిటీలోని నాయకులకు ,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను ఆదివారం పండుగ వాతావ రణంలో నిర్వహించిన మున్సిపల్ వైకాపా నాయ కులకు, కార్యకర్తలకు, కౌన్సిలర్లకు, వివిధ సంఘ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో పలు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, బట్టలు పంపిణీ కార్యక్రమాలు, పండ్లు బ్రెడ్డు కంపెనీ కార్యక్రమాలు, కేక్ కటింగ్ కార్యక్ర మాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కఅతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. జగనన్న పై ఇంత ఆదరణ ఉన్న మీకు మీ అందరికీ రుణపడి ఉంటామన్నారు. ఇదే అభిమానంతో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చాటాలన్నారు.



# నేటి నుంచి వైయస్ జగన్ పులివెందుల మూడు రోజుల పర్యటన

ప్రజాభూమి,పులివెందుల
వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి నేటి నుంచి మూడు రోజుల పాటు పులివెందుల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు బెంగళూరు నుంచి పులివెందుల చేరుకుని భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో రాత్రి 7 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రికి అక్కడే ఆయన నివాసంలో బస చేస్తారు. 24వ తేదీ ఉదయం 9గంటలకు పులివెం దుల నుంచి రోడ్డు మార్గాన ఇడుపులపాయకు చేరుకుంటారు. ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నివాళు లర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గంటారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పులివెందుల చేరుకుని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. 25వ తేదీ ఉదయం 8 గంటలకు క్రిస్మస్ సందర్భం గా పట్టణంలోని సిఎస్ఐ చర్చ్ లో కుటుంబ సభ్యు లతో కలిసి ప్రార్థనలు నిర్వహిస్తారు. ప్రార్థనలు అనంతరం 10 గంటలకు భాకరాపురంలోని హెలిప్యాడ్ కు చేరుకొని హెలికాప్టర్లో బెంగళూరుకు పయనం అవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీ వైకుంఠ ఏకాదశి రోజు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం పుష్య మాసం హేమంత ఋతువు దక్షిణాయనము మంగళవారం 30-12-2025వ తేదీ. శ్రీ ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారి ఉత్తర ద్వార దర్శ నం ఉదయం..5..గంటల నుండి శ్రీవారి దర్శనం ఉంటుందని భక్తులు అందరూ స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదము స్వీకరించి స్వామి కఅపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు.

# కవలకుంట్ల హరిజన వాడలో20 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీ పార్టీలోకి చేరిక

ప్రజాభూమి
పోరుమామిళ్ళ
పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల హరిజనవాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్మదినము రోజున, తెలుగుదేశం పార్టీ నుండి 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో . స్వచ్ఛందంగా చేరడం జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు. పోతిరెడ్డి నాగార్జునరెడ్డి, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి డి ఆదిత్య రెడ్డి. సమక్షంలోచేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పై ఉన్న అభిమానంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని,ఈ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని,జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ నేరుగా మహిళల అకౌంట్లోనే పడుతుండేవని, ఇప్పుడు అభివఅద్ధి శూన్యం అని అందువల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ముత్యాల ప్రసాద్, జెడ్పిటిసి మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్ పాల్గన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు. వీర పోగు జోజి, వీర పోగు మరియమ్మ, వీర పోగు గురవయ్య,, వీర పోగు ప్రసాద్ , వీర పోగు రవిచంద్ర, వీర పోగు పుష్ప రాజ్, వీర పోగు రవి, వీర పోగు అబ్బయ్య, వీర పోగు చందు, వీర పోగు శంకర్, వీర పోగు ఫాతిమా, వీర పోగు రోజమ్మ, నారి పోగు రవి, నారి పోగు మేరమ్మ, నారిపోకు అశోక రాణి,హర్ష, నిర్మల దేవి, కవలకుంట్ల అజయ్, విజయ భాస్కర్, యేసు, చిట్టి బాబు వీరబాబు రుత్తమ్మ శంకర్ సునీల్ ఫాతిమా సరిత నీలిమ, చేరారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి యూత్ లీడర్స్ కవలకుంట్ల అభిలాష్ సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ, రాజశేఖర్, నారాయణ, మధు, సురేష్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గనడం జరిగినది.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
మంగళవారం 23 డిసెంబర్ 2025

## హెల్మెట్ పై అవగాహన సదస్సు నిర్వహించిన తిరుపతి రూరల్ పోలీసులు



ప్రజాభూమి ప్రతినిది – తిరుపతి

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలలో జరిగే మరణాలను మరియు గాయాలను తగ్గించాలనే లక్ష్యంతో తిరుపతి రూరల్ మండల పరిధిలో హెల్మెట్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు మరియు వాహన తనిఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి మోటార్ సైకిల్ ప్రయాణికుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే ఉద్దేశంతో నో హెల్మెట్ – నో పెట్రోల్ నినాదాన్ని అమలు చేస్తూ.. పెట్రోల్ బంక్ యజమానులకు తగిన సూచనలు ఇచ్చి హెల్మెట్లు అందుబాటులో ఉండేలా స్టాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు, మరియు వారి సిబ్బంది ఆర్.సి.పురం రోడ్డులోని పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించి హెల్మెట్ ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలొ టి.చిన్న గోవిందు. తదితరులు పాల్గొన్నారు.



## పంట కోత ప్రయోగాల పై ఆర్ఎస్కే ఇంచార్జ్‌లకు శిక్షణ - ఏవో కే.షణ్ముగం



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని అగ్రికల్చర్ ఆఫీసు నందు వ్యవసాయ రంగంలో దిగుబడుల అంచనాలను ఖచ్చి తంగా నిర్ధారించేందుకు నిర్వహి స్తున్న పంట కోత ప్రయోగాలు పై రైతు సేవా కేంద్రాల ఇంచార్జ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను వ్యవసాయ ఉపాధికారులు మండల వ్యవసాయాధికారులు సమక్షంలో నిర్వహించారు. పంట కోత ప్రయోగాల నిర్వహణ విధానం, నమూనాల ఎంపిక, దిగుబడి లెక్కింపు, నమోదు ప్రక్రియ వంటి అంశాల పై ఇంచార్జ్‌లకు అవగాహన కల్పించారు. పంటల ఉత్పత్తి గణాంకాలు ప్రభుత్వానికి ఖచ్చితంగా అందించడంలో పంట కోత ప్రయోగాల ప్రాధాన్యత ఎంతో కీలకమని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. శిక్షణలో పాల్గన్న ఆర్ఎస్కే ఇంచార్జ్‌లు రైతులకు సరైన మార్గనిర్దేశం చేయాలని క్షేత్ర స్థాయిలో ప్రయోగాలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ గణాంకాల నాణ్యత మరింత మెరుగుపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పుత్తూరులో సబ్ జైలు నిర్మాణానికి హోం మంత్రి హామీ



ప్రజాభూమిప్రతినిధి – నగరి

పుత్తూరు పట్టణంలో సబ్ జైలు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటానని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చినట్టు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు తెలిపారు.. దీనికి సంబంధించి హోం మంత్రికి వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. పుత్తూరులో సబ్ జైలు నిర్మాణ విషయమై చర్యలు చేపట్టాలని కోరగా అప్పటికప్పుడే జైలు అధికారులకు ఫోన్ చేసి హోమ్ మంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ పుత్తూరు పట్టణ శివారులో అధునాతనంగా జైలు నిర్మించేందుకు 2011లో అప్పటి ప్రభుత్వం నందిమంగళం రెవిన్యూ లెక్క దాఖలలోని ఎన్జీవో కాలనీ వద్ద జైలు నూతన జైలు భవన నిర్మాణానికి రెండు ఎకరాలు కేటాయించిందని తెలిపారు. సుమారు 5 కోట్ల రూపాయలు బడ్జెట్ తో నిర్మాణం ప్రారంభించాలనుకున్నారని అయితే ప్రారంభ దశలోనే నిర్మాణం నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం పుత్తూరులో జైలు లేనందున ముద్దాయిలను70 కిలోమీటర్ల దూరంలోనిసత్యవేడు,శ్రీకాళహస్తి జైళ్లకు తీసుకెళ్తున్నారని, ఖైదీల బంధువులకు పోలీస్ సిబ్బందికి దీని వల్ల చాలా ఇబ్బంది ఎదురవుతోందని పేర్కొన్నారు. నగిరిలో ఒకటి, పుత్తూరులో మూడు కోర్టులు ఉన్నందున పుత్తూరు పట్టణంలో కేటాయించిన స్థలంలో జైలు నూతన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని హోం మంత్రిని కోరినట్లు వివరించారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం నేల ఆరోగ్యానికి అవసరం -సౌభాగ్యలక్ష్మి



ప్రజాభూమి:యర్రావారిపాలెం

తిరుపతి డివిజన్ యర్రావారి పాలెంమం డలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వన రుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక ఆహార భద్రతను ఆరోగ్య భద్రతను కలిగిస్తాయని తెలియజేశారు. తిరుపతి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మనోహర్ బాబు మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుందనీ తెలియజేశారు ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది మరియు యర్రావారిపాలెం మండల వ్యవసాయ అధికారి ప్రపూర్ణ రెడ్డి ఏ ఈ ఓ నళిని మరియు యర్రావారిపాలెం రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల నడుమ క్రిస్మస్ వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి – నగరి

మున్సిపల్ పరిధి నెత్తం కండ్రిగ దళితవాడ పాఠశాలలో విద్యార్థుల నడుమ మాజీ మంత్రి ఆర్కేరోజా సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కృష్ణమూర్తి పాఠశాలలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గన్న ఆయన విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు విందు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనపాల్‌రెడ్డి, శివరాజు, మంజుబాలాజి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

# తిరుపతి జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎంటెక్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, నవరత్నాల సఅష్టికర్త, సంక్షేమ రథసారథి, అభివఅద్ధి ప్రధాత, జనహఅదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా నాయకుడు, రాజన్న తనయుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని మహానేత స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నందు సత్యవేడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నూకతో టి.రాజేష్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ దేవాంగ కార్పొరేషన్ అధ్యక్షులు తిలక్ బాబు మాట్లాడుతూ.. ఈ రోజు జనం మెచ్చిన జగనన్న జన్మదినాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొంది మండలంలో అయన జన్మదినా నా పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడం చాలా ఆనందం వ్యక్తం అవుతుంది అని అయన అన్నారు ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎంటెక్ బాబు మాట్లాడుతూ..ప్రజలు రాముడు పాలనా నుండి రావణాసురుడు పాలనలో ఉన్నారని గడిచిన రోజులు నరక వేదనతో ఉన్న ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలు ఈ ఒక్క రోజు ఓ పండగలా జరుగుతుంది అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని అయన అన్నారు. రాష్ట్రా ప్రజలకు ప్రజా నాయకుడు జగనన్న ప్రజల మధ్యకు వస్తారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. మండల అధ్యక్షులు నాయుడు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా నాయకుడు జనం మెచ్చిన జననేత జన్మదిన మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు ఇలా అందరు తరలి జగనన్న జన్మదిన వేడుకను పండగలా జరుపుకొనేందుకు మండలంలో జరుపుకోవడం నా చాలా ఆనందం వేస్తుంది అని మరియు పేద ప్రజలకు దుప్పట్లు మరియు అన్నదానా కార్యక్రమం చేయడం ఇంకా ఆనందాన్ని ఇచ్చింది అని అయన అన్నారు. ప్రజా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగనన్న ఇలానే మరెన్నో జన్మదిన వేడుకలు ఆదేవుళ్లను కురుంటున్నానని అయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 పేదలకు దుప్పట్లు అన్నదానం మండలం నాయకులు కార్యకర్తల నడుమ వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎంపీపీ దామోదర్ రెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్ బాబు సత్యవేడు సోషల్ మీడియా కో – ఆడినేటర్ శోభన్ యాదవ్, మండల అధ్యక్షులు నాయుడు దయాకర్, వైస్సార్సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రెడ్డి ఎంటెక్ బాబు, పెద్దిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వాల్ రెడ్డి, చిలమత్తూరు.భాస్కర్ రెడ్డి, నాని రెడ్డి, చిన్న మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు హరి రెడ్డి, మరదవాడ శివ, బిసి సెల్ అధ్యక్షులు మునిశేఖర్ యాదవ్, మురళి రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ ఉప అధ్యక్షులు తొండూరు.సర్పంచ్ రమణయ్య, బీసీ నాయకులు వైసీపీ మండల కార్యదర్శి తొండూరు.దీనిష్, సుబ్రహ్మణ్యం యాదవ్ మండల సోషల్ మీడియా కో – కన్వీనర్ బత్తులవల్లం.గజేంద్ర, రాచకండ్రిగ రమేష్, చిలమత్తూరు విజయ్, లోకేష్ కుమార్ కాంబాకం సర్పంచ్ దీపా, నరేంద్ర, సునీల్, వినోద్ యాదవ్, సిద్దిక్, దుద్దు.వేణు, వెంకటేష్, ముస్లిం మైనారిటీ కన్వీనర్ అబ్దుల్ చంద్రారెడ్డి, శివ రెడ్డి, గజేంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి, చేదులుపాకం బిసి నాయకులు సురేష్ రెడ్డి, శేఖర్, మండల వైసీపీ ప్రధాన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేరును మారిస్తే ఊరుకోం : బి.కే.యం.యు ధర్నా




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సవరణకు వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది జరిగిన ధర్నాకు ముఖ్య అతిథులుగా సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల.గురవయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పాల్గని మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ఇటీవల డిసెంబర్ 15వ తేదీ పార్లమెంటులో ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తున్న అందులో భాగంగా శ్రీకాళహస్తిలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది యూపీఐ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి 2005లో వామపక్షాల ఎంపీలు ఒత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో కూలి మీద ఆధారపడిన వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చేయడం జరిగింది. ఈ రోజు నుండి నేటి వరకు 20 సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు రైతులకు ఉపయోగపడుతుంది కేంద్ర ప్రభుత్వం కొత్తగా పేరు మార్చి 120 రోజులు పని దినములు కల్పిస్తామని పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది గతంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని ఒక రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని పనులు చేసే ప్రదేశంలో టెంట్లు మజ్జిగ మెడికల్ చుట్టూ త్రాగునీరు కూలీలకు పనిముట్లు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు ఇండియా ప్రభుత్వం ప్రజలకు వ్యవసాయ కూలీలకు మేలు చేసే సవరణ చేయకుండా నిధులను కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేయడానికి మహాత్మా గాంధీ పేరును తీసేసి ఆ స్థానంలో వి.బి.జి రామ్ జి పేరు మార్చడం దూరదఅష్టమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు పెట్టిన పేరును తొలగించి గతంలో ఉన్న గాంధీజీ ఉపాధి హామీ పథకాన్ని హామీ పునరుద్దించాలని కోరారు అనంతరం సంబంధిత అధికారులు శాంతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాసారుపు నరసయ్య, మల్లికార్జున, అయ్యప్ప. సుబ్బమ్మ, ధనలక్ష్మి, రమేష్, దేవా, అంకయ్య, కఅష్ణయ్య, అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో పై సమగ్ర సర్వే

### మారుమూల ప్రాంతంలో ఉన్న 111 మంది పిల్లలకు పోలియో చుక్కలు



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బిన్ కండ్రిగ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమంను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలనే లక్ష్యంతో సమగ్ర సర్వే నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.డి.ఎన్.వెంకటేశులు గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి, పిల్లలందరూ పోలియో చుక్కలు తీసుకున్నారా లేదా అన్నది పరిశీలించారు. పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి అక్కడికక్కడే పోలియో చుక్కలు వేయించారు. మండలంలోని ప్రతి బాలుడు తప్పని సరిగా పోలియో చుక్కలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా ఇంటి దగ్గర లేని వారు, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న పిల్లల పై ప్రత్యేక దఅష్టి సారించి, పల్స్ పోలియో కార్యక్రమంలో మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి 111 మంది పిల్లలకు సోమవారం బుచ్చినాయుడు కండ్రిగ మండలం వ్యాప్తంగా పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పాల్గని పోలియో రహిత సమాజం దిశగా కఅషి చేశారు...



## ఆర్.కె.ఎస్.నెక్ట్స్ జెన్ స్కూల్‌లో గణిత దినోత్సవం సంబరాలు

### గణితం యొక్క ప్రాముఖ్యతను వెల్లడించిన తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – నేర విభాగం తిరుపతి

ఆర్.కె.ఎస్.నెక్ట్స్ జెన్ స్కూల్ లోని వినాయక క్యాంపస్, వీక్షా క్యాంపస్‌లలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గని తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఈ జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెక్ట్స్ జెన్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకఅష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారితో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పెద్ద ఎత్తున పాల్గనడంతో ఘనంగా నిర్వహించారు. తాతిరెడ్డి రామకఅష్ణ మాట్లాడుతూ..గణితం విద్యార్థుల్లో తర్కశక్తి, విశ్లేషణ సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే ప్రధాన శాస్త్రమని తెలిపారు. తరువాత పాఠశాల డైరెక్టర్ ఆర్కే విమల మాట్లాడుతూ..భారతదేశ గణిత ప్రతిభకు ప్రతీకలైన శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అకాడమిక్ డైరెక్టర్ శివ కుమార్ రెడ్డి గణితం, అబాకస్, 2డి – 3డి షేప్స్ మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించారు. అబాకస్ ద్వారా వేగవంతమైన లెక్కలు, మానసిక గణన, ఖచ్చితత్వం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన 2డి మరియు 3డి ఆకారాల వివరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. బాబురెడ్డి మాట్లాడుతూ..చిన్న వయస్సులోనే గణితం పై పట్టు సాధిస్తే భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్యా మరియు వఅత్తి రంగాల్లో ముందంజలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రామానుజన్, పైథాగరస్, ఆర్యభట్ట వంటి మహానుభావుల జీవిత చరిత్రలను కథనాలు, పాటలు, స్కిట్ల రూపంలో ప్రదర్శించారు. గణిత ప్రాముఖ్యతను తెలియజేసేలా నిర్వహించిన స్కిట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి...

## చిన్నపాలవేడు ఎఫ్ఎస్‌ను సందర్శించిన ఎంఈఓ ముని సుబ్రమణ్యం

### 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు పై సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కశీడ్రిగ మండలశీలోని చిన్నపాలవేడు గ్రామంలో గల ఫౌండేషన్ స్కూల్‌ను రెండవ మండల విద్యాశాఖ అధికారి ఎ.ముని సుబ్రహ్మణ్యం సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అమలులో ఉన్న 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల హాజరు, బోధనా విధానాలు, అభ్యాస ఫలితాలు, తరగతి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పడేలా ఉపాధ్యాయులు కఅషి చేయాలని సూచించారు. ముఖ్యంగా 75 రోజుల ప్రణాళికను లక్ష్యబద్ధంగా అమలు చేసి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంపొందించాలన్నారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని గుర్తించి అవసరమైన సహాయ బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. పాఠశాల అభివఅద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు...

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి.అంకయ్య



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని వాయు లింగేశ్వరుని శ్రీజ్ఞాన ప్రసన్నంబికా దేవిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య జన్మదినం సందర్భంగా దర్శించుకున్నారు. రాబోవు నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ దేవుని ప్రార్ధించానని తెలిపారు. వారి వెంట సిపిఐ నాయకులు జనమాల.గురవయ్య. తొట్టంబేడు ప్రజా భూమి రిపోర్టర్ సుధీర్. వే ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు. వారితో పాటు సినీ నటులు రఘు కూడా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం సమయంలో వారు పైడి అంకయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...



## దేవస్థానం ఇంజనీర్ కు ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పి.మురళీధర్ రెడ్డికి నివాళులర్పించిన పట్టణ వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షులు మల్లెంబాకం మునికఅష్ణారెడ్డి ఇటీవల శ్రీకాళహస్తి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పని చేస్తున్న మురళీధర్ రెడ్డి డిసెంబర్ 12వ తేదీన అకస్మాత్తుగా మఅతి చెందారు సోమవారం నిర్వహించిన కర్మ క్రియల నందు పాల్గని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విధి నిర్వహణలో మురళీధర్ రెడ్డి ఎంతో అంకిత భావంతో పని చేసే వారిని తోటి వారితో ఎంతో మర్యాద పూర్వకంగా నడుచుకునేవారని తెలియజేశారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులకు బలి అవుతున్న గ్రామస్తులు

- గ్రామ అభివఅద్ధి గంగ పాలు మద్యం విక్రయంలో అభివఅద్ధి కనపరుస్తున్న గ్రామం
- రండి బాబు..రండి..మంచి అవకాశం..మించిన దొరకదు 365 రోజులు 24-7 వాడ.. వాడలా..వీధి..వీధినా..మద్యం అమ్మబడును
- ఎక్సేంజ్ అధికారులు ఎటు పోయారు మద్యం దుకాణం యజమానుల దగ్గర నుంచి ముడుపులు మూట అందిందా..?

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం తొండంబట్టు పంచాయతీలో ప్రజల ఆందోళన. తొండంబట్టు పంచాయతీ పరిధిలోని నాగనందాపురం గ్రామంలో బెల్ట్ మద్యం దుకాణాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యం అలవాటుకు బానిసలవుతూ కుటుంబాల్లో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వఅద్ధులు భద్రతా సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రామంలో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయని చెబుతున్నారు గ్రామస్తులు. అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇలాగే నిర్లక్ష్యం కొనసాగిస్తే గ్రామ ప్రజలంతా ఏకమై తిరుపతిలో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్య పరిష్కారిక వేదిక కార్యక్రమానికి వెళ్లి వినతి పత్రం అందించి తమ గోడు వెళ్ళబుచుకుంటామని గ్రామస్తులు గట్టిగా చెబుతున్నారు...

# కూటమి ప్రభుత్వం చే పాకాల మండలంలో అభివృద్ధి పండుగ:ఎమ్మెల్యే పులివర్తి నాని..!

- మొగరాలలో నూతనవిద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన:మంత్రి గొట్టిపాటి రవికుమార్..!
- కృష్ణాపురం గ్రామంలో నిరుపేదల ఇంటి పట్టాలుమంజూరు..
- జంగాలపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలంలో నేడు అభివఅద్ధి పండుగ ఉత్సాహంగా సాగింది. మండల పరిధిలోని మొగరాల లోనూతన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చిత్తూరు లోక్‌సభ సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ల పర్యటన జన నీరాజనాల మధ్య కోలాహలంగా సాగింది. నెంట్రగుంట నుంచి పాకాల, దామలచెరువు మీదుగా మొగరాల వరకు దారిపొడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వేల సంఖ్యలో తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలతో రహదారులన్నీ పసుపు జెండాలతో పసుపుమయంగా మారాయి.. స్థానిక నాయకులు క్రేన్ సహాయంతో భారీ గజమాలలు వేసి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగాఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ కరెంట్ సబ్‌స్టేషన్ ఏర్పాటుతో కలిగే ప్రధాన



ప్రయోజనాలను వివరించారు. సబ్‌స్టేషన్ ఉండటంవల్ల ప్రాంతానికి స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని చెప్పారు. చిన్న పరిశ్రమలు, వర్క్‌షాపులు, కోల్డ్ స్టోరేజీలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా పనిచేయగలవని అన్నారు. అలాగే వ్యవసాయ రంగానికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని, మోటార్లు, బోర్లు, పంపుసెట్లు నిరంతరంగా పనిచేసేందుకు ఈ సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరంచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ముందుగా ముఖ్య అతిథులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతఅత్వంలోని కూటమి ప్రభుత్వం అభివఅద్ధినే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. అదే నినాదంతో ప్రజలకు చేరువగా నిలిచి కష్టపడి పని చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివఅద్ధి కఅషిలో భాగంగానే చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో గుంతలమయంగా ఉన్న నేంద్రగుంటఉదామలచెరువు రహదారి అభివఅద్ధి, మొగరాల రమణయ్య గారి పల్లెలో సీసీ రోడ్ల నిర్మాణం, పాకాల మండలంలో గోకులం షెడ్ల ఏర్పాటు, ఎన్ఆర్‌జీఈఎస్ కింద సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వ అభివఅద్ధి సంకల్పానికి నిదర్శనమని అన్నారు. రూ. 2 కోట్ల 80 లక్షల వ్యయంతో సబ్‌స్టేషన్‌కు మంజూరు పొంది పనులు పూర్తిచేయడం జరిగిందని, దీనికి నిదర్శనంగానే మంత్రి, ఎంపీ చేతుల మీదుగా గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ఆరు సబ్‌స్టేషన్లు అవసరమని మంత్రి గారిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దామల చెరువు నుంచి కొమిరెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు, నేంద్రగుంట నుంచి పెనుమూరు రహదారి,



బాకరావుపేట నుంచి ఎలమంద రహదారి, మిట్ట కండ్రిగ రహదారుల అభివఅద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే మంత్రి లోకేష్ కి అందించామని తెలిపారు. రానున్న సంవత్సరంలో వీటికి మంజూరు లభిస్తుందని, తద్వారా నియోజకవర్గం మరింతగా అభివఅద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొమిరెడ్డిపల్లి రహదారిపై మామిడి రైతులు లోడ్లతో రవాణా చేయడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రమణయ్య గారి పల్లె చెరువు కట్ట వెడల్పు చేయడం వల్ల ప్రమాదాలు తగ్గాయని, త్వరలోనే సీసీ రోడ్లు వేసి శాశ్వత పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు. మొగరాల రమణయ్య పల్లెలో సీసీ రోడ్లు ఇప్పటికే పూర్తయ్యాయని, డ్రైనేజీ వ్యవస్థ అవసరాన్ని దఅష్టిలో పెట్టుకుని త్వరలోనే దానికీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మామిడి రైతులు నష్టపోతున్నప్పుడు తాము కూడా రైతు కుటుంబమే అన్న భావనతో స్పందించి, సత్యప్రసాద్ వచ్చి మామిడి రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా పెంచిన పెన్షన్లు అందించడం, కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికీ 'తల్లికి వందనం' అందించడం, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం, 'దీపం-2' పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తోందని ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేశారు. తదుపరిరాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ 2 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో ఆధునిక సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్‌ను నేడు ప్రారంభించడం ఎంతో సంతోషకరమని, ఈ ప్రాంత ప్రజలందరికీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గానికి ఆరు సబ్‌స్టేషన్లు కావాలని తన దఅష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా తొలిదశలో పులివర్తి వారి పల్లె మరియు మిట్ట కండ్రిగ ప్రాంతాల్లో రెండు సబ్‌స్టేషన్లకు అనుమతి మంజూరు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే అందాయని, త్వరలోనే శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాల్లో మరిన్ని సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. "కరెంటోళ్ల జన బాట" కార్యక్రమంలో భాగంగా తాను స్వయంగా ఒక ఎస్సీ కాలనీని సందర్శించి పరిస్థితులను పరిశీలించినట్లు చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఎన్నడూ లేనివిధంగా మొదటిసారి యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించినట్లు మంత్రి వివరించారు. విద్యుత్ శాఖలో పరస్పర అవగాహన లోపం కారణంగా గతంలో అభివఅద్ధి మందగించిందని, ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకుని స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు కూడా అందిస్తు న్నాయని వివరించారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురించి ప్రత్యేకంగా ప్రస్తావి స్తూ, ప్రయాణ మార్గంలో ఉన్న పది గ్రామాల ప్రజలను ఒక్కొక్కరిని పేరు పేరునా పరిచయం చేయించారని ప్రశంసించారు. తాను ఇరవై ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ అంతమంది పేర్లు గుర్తుపెట్టుకుని పిలవడం తన వల్ల కాదని, పులివర్తి నానిలో ఉన్న ఈ ప్రత్యేకత నిజంగా అభినందనీయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. ఈరోజు జరిగిన అభివఅద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారితో పాటు స్థానిక గ్రామస్తులు, మహిళలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తున్నాం : ఎమ్మెల్యే

ప్రజాభూమిప్రతినిధి – విజయపురం



గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దశాల వారీగా అమలు చేస్తుందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ లక్ష్మీపతి రాజు అధ్యక్షతన జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల అభివఅద్ధికి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, నిధులతో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందించి తక్షణం పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యముగా గఅహ నిర్మాణం పథకం కింద నిర్మాణం చేపట్టే ప్రతి లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయంలో అనుభవ ధ్రువీకరణ పత్రం తీసుకొని గఅహ నిర్మాణ శాఖకు అందించాలని తెలిపారు. మల్లారెడ్డి కండ్రిగ ఆది ఆంధ్ర వాడ వాసులు స్మశాన వాటికి దారి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావడంతో తక్షణమే చర్యలు తీసుకోమని తాసిల్దార్ కు ఆదేశించారు. అనంతరం నూతనంగా ఎంపికైన ఎంపీపీ లక్ష్మీపతి రాజును సాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్, ఎంపీడీవో రాజేంద్రన్, వ్యవసాయ అధికారినీ రజిని కుమారి, ఎంఈఓ వరప్రసాద్ వర్మ, పి ఆర్ ఏ ఈ వీరభద్రం, ఇరిగేషన్ ఏఇ ప్రశాంత్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ గిరీష్ కుమార్, హౌసింగ్ ఏ ఈ ఏలుమలై, నగిరి ఏఎంసీ చైర్మన్ డి రాజమ్మ, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చుక్క ధనంజయ యాదవ్, బాలసుబ్రమణ్యం రాజు , ముని భాస్కర్ రాజు, గజేంద్ర నాయుడు, దశరథ రాజు, గుణభూషణమ్మ, వేణుగోపాల్ నాయుడు, సుధాకర్ రాజు, బాబు నాయుడు, దాము, శరవణ నాయుడు, కపిల్, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వీఆర్వోలు విధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు - తాసిల్దార్

ప్రజాభూమి ప్రతినిధి – పెళ్లకూరు



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో విఆర్ఓల పని తీరు పై వాట్సాప్ ను వేదికగా చేసుకుని కొద్ది మంది రెవెన్యూ సిబ్బంది మీద అనుచిత వాక్యాలు చేస్తున్నారని ఈ విధానం వలన రెవెన్యూ సిబ్బందిలో ఐక్యమత్యం లోపించుతుందని ఆయన తెలియజేస్తూ ప్రస్తుతం హౌసింగ్ శాఖ వారు మండలంలో 24 గ్రామ పంచాయతీలలో 1902 మంది కాలనీ హౌసింగ్ కొరకు తమ పేర్లు నమోదు చేసుకున్నారు అని వారందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చే ప్రక్రియలు 800కు పైన పూర్తి చేసి ఇచ్చామని మరో కొంత ప్రక్రియ కొనసాగుతుందని క్యాస్ట్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతుందని మండలంలో పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలు పరిశీలన లేఅవుట్ లో ఉన్న ఖాళీ స్థలాల గుర్తింపు కార్యక్రమం జరుగుతుందని పిజిఆర్ఎస్ కార్యక్రమం మొదలైనవి తురితెగతిన పూర్తి చేయడంలో జాప్యం జరుగుతుందని సిబ్బంది కొరత గ్రామ పంచాయతీలు ఎక్కువైనందున మరియు వీఆర్వోలు సమయపాలన పాటించినందువలన జాప్యం జరుగుతుందని ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో ఉద్యోగ ధర్మం నిర్వర్తించని విఆర్ఓ లపై చర్యలు తప్పవని మెమోలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా కొంత మంది వాట్సఅప్ గ్రూప్ ను వేదికగా తీసుకుని రెవెన్యూ సిబ్బంది పై చేస్తున్న దఅశ్య ప్రచారం మీద సిబ్బంది మొత్తం కలిసి లిఖిత పూర్వకంగా పెళ్లకూరు ఎస్సై మరియు ఆర్డీవో కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలియజేయడం జరిగినది...

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి

**ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం పలికి శ్రీకాళహస్తీ కలంకారి వస్త్రముతో సత్కరించి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట.చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, నవీన్, లక్ష్మణ్, మనీ, డాక్టర్ నక్క ప్రసాద్, హరి, ఆరిఫ్, మహర్షి, మహేష్, భాను ప్రకాష్, దినేష్, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, పసల ఎలిషా, గోపి, సాయి, వీర మహిళలు పేట శారద, నారాయణ గాయత్రి, పూజిత తదితరులు పాల్గన్నారు...

## పేద కార్మికుడి పాలిట శాపంగా మారిన వైద్యం

### -రుయా ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి నిదర్శనం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



స్థానికంగా ప్లాస్టిక్, ఇనుము, పాత పుస్తకాలు ఏరుకుని జీవనం సాగించే ఓ పేద కార్మికుడు గత 15 రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా మానవత్వంతో స్పందించిన స్థానిక ఆశా వర్కర్లు ప్రాథమిక వైద్యం అందించారు. పరిస్థితి మరింత క్షీణించడంతో మెరుగైన చికిత్స కోసం ప్రజాభూమి రిపోర్టర్



తిరుచానూరు ప్రసాద్ 108కు ఫోన్ చేసి అతడిని తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రికి తరలించారు. రుయా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం ఆ పేద కార్మికుడి పరిస్థితిని మరింత దారుణంగా మార్చిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్కడికి తీసుకెళ్లిన అనంతరం వైద్యులు కేవలం ఒక ఇంజెక్షన్ వేసి సరైన వైద్యం లేకుండానే అతడిని బయటకు పంపించినట్లు సమాచారం. దీంతో ఆ కార్మికుడు గత మూడు రోజులుగా ఆసుపత్రి సమీపంలోని డివైడర్ పై పడుకొని అర్థాకలితో అర్థ జీవితంతో గడుపుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజాభూమి రిపోర్టర్ ప్రసాద్ మళ్లీ అక్కడికి వెళ్లి కార్మికుడి పరిస్థితిని పరిశీలించగా నడవగలిగిన వ్యక్తి పూర్తిగా బలహీనంగా మారిపోయిన దఅశ్యం కలచివేసింది. దీని పై వైద్యులను ప్రశ్నించగా ఓపీ తీసుకురావాలి అని సమాధానం ఇచ్చారు. ఆధార్ కార్డు లేదని చెప్పడంతో రిపోర్టర్ స్వయంగా ఆధార్ కార్డు సమర్పించారు. ఆ తరువాతే వైద్యులు చికిత్స ప్రారంభించడం గమనార్హం. మూడు రోజుల క్రితం నడుస్తున్న వ్యక్తి, వైద్యుల నిర్లక్ష్యంతో ఈ స్థాయికి చేరడం పేద బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిజంగా న్యాయం జరుగుతోందా? అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులు పేదల కోసమే అన్న మాటలు కాగితాలకే పరిమితమైపోతున్నాయా? రుయా వంటి ప్రతిష్ఠాత్మక ఆసుపత్రుల్లో కూడా పేదలకు వైద్యం దక్కదా? అనే అంశంపై ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

## తిరుచానూరు శ్రీ శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరులోని టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ శ్రీనివాస స్వామి ఆలయానికి తిరుచానూరుకు చెందిన దాత డి. సాంబశివరావు సోమవారం భక్తి శ్రద్ధలతో 600 గ్రాముల బరువైన వెండి కాసుల హారాన్ని విరాళంగా అందించారు. శ్రీనివాస స్వామి



వారి పట్ల ఉన్న అపార భక్తితో ఈ వెండి కాసుల హారాన్ని ఆలయానికి సమర్పించినట్లు దాత తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో టిటిడి అర్చకులు బాబు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి కాసుల హారాన్ని స్వామి వారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు ముని చెంగల్ రాయులు, ప్రసాద్ తదితరులు పాల్గని దాత నుండి వెండి కాసుల హారాన్ని స్వీకరించారు. అనంతరం దాత డి. సాంబశివరావుకు స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇలాంటి విరాళాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందిస్తున్నాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు దాతను అభినందిస్తూ స్వామి వారి కఅప ఆయన కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు...

## గణితంలో రామానుజన్ పరిశోధనలు ఆదర్శం

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం నందు జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ గౌరవ ప్రతిష్టలను తన ప్రతిభా పాటవాలతో విశ్వవ్యాప్తం చేసిన శ్రీనివాస రామానుజన లాంటి వ్యక్తి పుట్టడం మన భారతదేశం చేసుకున్న అదఅష్టమని రామానుజన్ జ్ఞాపకశక్తి సంఖ్య, గణనశక్తి అనన్య సామాన్యమైనవి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి కొనియాడారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి పాఠశాలలో ఉన్న గణిత బోధనోపకరణలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుహాసిని, గంగారావు, రాజేంద్రప్రసాద్, సుబ్రమణ్యం పాల్గొన్నారు...

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు కోట ఏవికేఆర్ పాఠశాల విద్యార్థినీలు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోటలోని ఏపీకేఆర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.మేఘన, డి.ధరణి లు ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ప్రదర్శనలో గెలుపొంది విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మేఘన, ధరణి లను ఎంఈఓ మస్తానయ్య, హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణంలో జరిగిన గణిత దినోత్సవ వేడుకలలో భాగంగా వారిద్దరికి ప్రోత్సాహ షీల్డ్ ను అందించి అభినందనలు తెలిపారు. 23వ తేదీ విజయవాడలో జరుగు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో అవుట్ స్టాండింగ్ పీవీ కఅష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# క్రీడలతో ఉపాధ్యాయులకు ఉత్సాహం

## విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహణ - ఫైనల్ లో గూడూరు డివిజన్ ఘన విజయం

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

ఉపాధ్యాయుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో తిరుపతి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉపాధ్యాయుల క్రీడా పోటీలలో భాగంగా జరిగిన క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా ఉత్కంఠభరితంగా సాగాయి. జిల్లాలోని వివిధ డివిజన్లకు చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేశారు. ఈ క్రికెట్ పోటీల్లో ఫైనల్ లో గూడూరు డివిజన్ జట్టు అద్భుతమైన ఆటతీరుతో విజేతగా నిలవగా చివరి వరకు గట్టి పోటీ ఇచ్చిన శ్రీకాళహస్తి డివిజన్ జట్టు రన్నర్-అప్ గా నిలిచింది. విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్, బీజేపీ నాయకులు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ముఖ్య అతిథిగా హాజరై విజేతగా నిలిచిన గూడూరు డివిజన్ జట్టుకు రన్నర్-అప్‌గా నిలిచిన శ్రీకాళహస్తి డివిజన్ జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గనడం ప్రశంసనీయమని ఇలాంటి క్రీడా పోటీలు ఉపాధ్యాయుల్లో ఐక్యత, పరస్పర స్నేహబంధాలు, క్రీడాస్ఫూర్తి, మానసిక ఉల్లాసం మరియు శారీరక దఅఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సి.ఎం.ఓ సురేష్, ఐటీ సెల్ అధికారి ధనుంజయ నాయుడు, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి కిశోర్, వ్యాయామ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...





# సీఎం దృష్టికి వెంకటగిరి నియోజకవర్గ సమస్యలు .. సానుకూలంగా స్పందించిన సీఎం

## ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు త్వరలో నిధులు, గొడ్డేరు ఆనకట్ట, గోషా ఆసుపత్రి అభివఅద్ధికి సీఎం హామీ

## ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సోమవారం అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. డక్కిలి మండలంలోని ఆల్తూరుపాడు రిజర్వాయర్ నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆయన సీఎం చంద్రబాబుని కోరారు. ఎన్నికల ముందు వెంకటగిరి పర్యటనలో ఆల్తూరుపాడు రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని సీఎం ఇచ్చిన హామీని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సుమారు 1.70 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తిరుపతి, తిరుమల, శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించారు. దీని పై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వెంకటగిరి పట్టణంలో దీర్ఘకాలంగా అభివఅద్ధికి నోచుకోని గోషా ఆసుపత్రి అభివఅద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని సీఎం స్పష్టం చేసినట్లు చెప్పారు. గొడ్డేరు ఆనకట్ట నిర్మాణం, కావల్యా నది అభివఅద్ధికి కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కైవల్యా నదికి వరదలు వచ్చినప్పుడు పట్టణంలో నదికి ఇరు వైపులా తీవ్రంగా కోత జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. నదికి ఇరు వైపులా కాంక్రీట్ వాల్ నిర్మించడం, అవసరమైన చోట్ల చెక్ డ్యాంలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఇందుకు కూడా సీఎం సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. డివిజన్ విభజన అంశంలో కలువాయి, రాపూరు, సైదాపురం మండలాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు...

# వైసిపి ప్రభుత్వ పాలనలో కనుమరుగైన ప్రజా సంక్షేమం - నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి - నగరి



నిండ్ర గత వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కనుమరుగైందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ విమర్శించారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన నూతన ఎంపీపీ భాస్కర్ రెడ్డి పదవి ప్రమాణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేనిని కొనియాడారు రాజకీయం అనేది ఎన్నికల అప్పుడు చేయాలని తరువాత సమస్య అంటూ తమను వెతుక్కుంటూ గడప తొక్కేవారికి సాయం చేయాలనితన తండ్రి స్వర్గీయ మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు తనకు ఎప్పుడూ చెపుతూ ఉంటూ ఆచరణలో చేసి చూపించారని అలాంటి బాటలో తాను కూడా ఆచరించడం జరుగుతుందన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ .పోలీస్ .వీటితోపాటు వైజాగ్లో లక్ష ఉద్యోగం కల్పనే లక్ష్యంగా ముందుకెళ్తూ నిరుద్యోగ సమస్య నిర్మూలన పట్ల ప్రత్యేక కృషి చేస్తున్నదని వచ్చే నెలలో జాబ్ క్యాలెండర్ కూడా కూటమి ప్రభుత్వం విడుదల చేయనున్నదని అన్నారు నగరి నియోజకవర్గ చరిత్రలో ఎవరికి కూడా రానంత మెజార్టీ 45000 ఓట్లు వచ్చిందంటే అది నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి కృషి అని అన్నారు. నిండ్ర మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎంపిటీసీలు భాస్కర్ రెడ్డిని ఎంపీపీగా ఎన్నుకోవడం అభినందనీయమని ఆయన పాలనలో మండలం అభివృద్ధి చెందుతుందని ఇందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలన్నారు అనంతరం ఎమ్మెల్యేను ఎంపీపీ గజమాలతో సాల్వలతో ఘనంగా సన్మానించారు అంతకు మునుపు ఎంపీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్ రెడ్డిని సాల్వతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి.గంధమనేనిరాజేష్ .నిండ్ర పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు .డి ఎల్ డి ఓ ఇందిరమ్మ. ఎంపీడీవో శివప్రసాద్ వర్మ .తాసిల్దార్ ఈశ్వర్. నాయకులు దశరథ వాసు .తంగరాజ్ .రవి నాయుడు. వెంకటేష్ నాయుడు .నాగభూషణం రాజు . మురళి నాయుడు. మనోహర్ నాయుడు. శివయ్య. బాబు యాదవ్. గాలి రమేష్ నాయుడు .తోజెస్ .ఓం ప్రకాష్ . రమేష్ .ప్ విజయ్ కుమార్ నాయుడు. టిడిపి నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం డిగ్రీకళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, లయన్సక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. రక్తదాతలకు సిద్దం చేసిన టీషర్టులను ఆవిష్కరించారు. 30 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసినవారికి నగరి లయన్స్ క్లబ్ వారు టీ షర్టులు, సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవ చేయాలన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రామంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రాజు, ఎన్‌సీసీ ఆఫీసర్ భాస్కర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గోపి, అధ్యాపకులు రెడ్డినాయక్, ఇందిర, చినపాపమ్మ, తిరుమల, వాసుదేవరావు,లోకేష్, లాల్ భాషా, నగరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గజేంద్ర, ఉపాధ్యక్షులు డాక్టర్ మంజుల, సెక్రటరీ మోహన్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ ప్రభాకర్‌రాజు, సర్వీస్ యాక్టివిటీ చైర్‌పర్సన్ రవిబాబు, సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం యదావిధంగా కొనసాగించాలి

ప్రజాభూమిప్రతినిధి - నగరి



ఉపాధి హామీ పథకం యదావిధంగా కొనసాగించాలని నగరి సీపీఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బస్టాండు ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. జివో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టమైన వికసిత్ భారత్ జి రాం జీ పథకాన్ని రద్దు చేయాలన్నారు. గతంలో యూపీఐ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేకుండా పట్టణాలకు వలసలు పోతున్న సందర్భంగా అప్పట్లో కార్మిక కమ్యూనిస్టు పార్టీ ప్రజలతో కలిసి పోరాటాలు చేసి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టంగా చేయడం జరిగిందన్నారు. దీనివలన గ్రామాల్లో పట్టణాలకు వలస తగ్గి సొంత గ్రామాల్లోనే పనులు చేసుకుని జీవించడానికి వ్యవసాయానికి భూగర్భ జలాలను పెంచుకోవడానికి ఈ పథకంఉపయోగపడుతోందన్నారు.నేడు మతోన్మాద బీజేపీ జి రామ్ జి పేరుతో చట్టాన్ని తీసుకొచ్చి కేంద్రం నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు, మహాత్మా గాంధీ పేరును లేకుండా చేసేందుకు కుట్రపన్నుతోందన్నారు. పేరు ఉపసంహరించుకోకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, పట్టణ నాయకులు భాషా, ప్రజాసంఘాల నాయకులు యేసయ్య, సురేష్, ముత్తు, నాగూర్, ఏసుదాస్, మునిరాజు, మణి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజులకండిగ ఎంపీపీ పాఠశాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపు ఏర్పాటు

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి





నాగలాపురం మండలం రాజుల కండ్రిగ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి చంద్ర రాజు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న కొంతమంది విద్యార్థులకు ఆధార్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారు. నాగలాపురం మండల కేంద్రం వెళ్లి ఆధార్ సేవలో పొందలేక, ఇతర మండలాలకు వెళ్లి ముప్పు తిప్పలు పడిన సందర్భాలు అనేకం ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ప్రజల బాధలు విన్న ఎంపిటిసి అభ్యర్థి చంద్రరాజు నాగలాపురం ఎంపీడీవో బాలాజీ నాయక్ తో చర్చించి ప్రత్యేక ఆధార్ కార్డ్ సెంటర్ ను డిజిటల్ అసిస్టెంట్ మాలిక్ భాష తో పాఠశాలలో ఏర్పాటు చేశారు. చంద్ర రాజు తీసుకున్న నిర్ణయం పై గ్రామస్తులు పక్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అభ్యసనా సామగ్రి అందజేత

ప్రజాభూమిప్రతినిధి - నగరి



స్థానిక భవిత పాఠశాలలోని దివ్యాంగులకు నగరి మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి సోమవారం డ్రాయింగ్ మెటీరియల్, ఆర్డ్ వర్కు పుస్తకాలు, అల్పాహారం అందించారు. సోమవారం పాఠశాలకు వెళ్లిన ఆయన తన భార్య జీవరత్నం జ్ఞాపకార్థం దివ్యాంగులకు అభ్యసనా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీదేవి, భవిత నిర్వాహకులు భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి - నగరి



మండలంలోని ముడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఇందులో భాగంగా పిల్లలకు వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు గణిత ఎగ్జిబిట్స్ నిర్వహించినారు ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయిని భారతి ప్రధాన ఉపాధ్యాయుడు పి మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెట్టేరిలో రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాభూమిప్రతినిధి - నగరి



నిండ్ర మండలంలోని నగరి నాగలాపురం రోడ్ నెట్టె వద్ద సుమారు నాలుగు టన్నుల రేషన్ బియ్యం పట్టినట్లు నిండ్ర ఎస్సై మల్లికార్జున తెలిపారు పోలీసుల కథనం మేరకు నిండ్ర మండలం నెట్టేరి క్రాస్ వద్ద ఆదివారం రాత్రి వాహనాలను తనిఖీ చేస్తుండగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు నిందితులో కార్తీక్ (22) విక్రం (24) నగరి మున్సిపాలిటీ కీలపట్టుకు చెందిన వారిగా గుర్తించి అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# గూడూరుని జిల్లా చేయాలి లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలి

ప్రజాభూమి ప్రతినిధి - కోట



గూడూరుని జిల్లా చేయాలి లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులతో సోమవారం కోట తహసీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా తహసీల్దార్ జయ జయ రావుకి వినతి పత్రం అందించి వారి డిమాండ్ ను తెలియజేసారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట బైటాయించి తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు అనే నినాదాలతో నిరసన వ్యక్తం చేసారు. ఎన్నికలు ప్రచార సమయంలో ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేని పక్షంలో గూడూరు నియోజకవర్గం ప్రజలు కూటమి ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతారని దీని ఫలితంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. గూడూరుని జిల్లా చేసేందుకు అన్నీ వసతులు, అర్హతలు ఉన్నాయని గుర్తు చేసారు. గూడూరును తిరుపతి జిల్లాలో కొనసాగించడం వల్ల తీర ప్రాంత గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లి వంద నూటయాభై కిలో మీటర్లు ప్రయాణించి నానా అవస్థలు పడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, జిల్లా కోర్ కమిటీ సభ్యులు దువ్వూరు.గిరిధర్ రెడ్డి, మాజీ గూడూరు అసెంబ్లీ కన్వీనర్ పాదర్తి కోటారెడ్డి, కోట మండల పార్టీ అధ్యక్షులు పులి.సురేష్, ప్రధాన కార్యదర్శి లింగంగుంట వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తెన అంబరీష, సీనియర్ నాయకులు సారంగం రమేష్ బాబు, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పోసిన.వెంకయ్య గౌడ్, కర్లపూడి.రాంబాబు, తిరుపతి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కత్తి.నిరంజన్, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాటర్, బాటిల్లు ఫుడ్ డొనేట్ చేసిన నాంది సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్

ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి





తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన జల్లికట్టులో భాగంగా వాటర్ బాటిల్ ఫుడ్ నాంది సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఫౌండేషన్ తరఫున పంపిణీ చేసారు. అందులో భాగంగా నాంది సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ స్థాపించినప్పటి నుంచి పందు సోషల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చంద్రగిరిలో నిర్వహించిన జల్లికట్టులో కూడా వారి వంతుగా వచ్చిన ప్రజలకు వాటర్ బాటిళు అందించడం హర్షనీయం. ఈ కార్యక్రమంలోనాంది సోషల్ వెల్ఫేర్ ఏం పవర్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పసల ప్రసాద్, చైర్మన్ డాక్టర్ ఆనంద్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, ట్రెజరర్ రవిబాబు, మెంబర్స్ వెంకటయ్య మరియు చిట్టిబాబు, రాయల్ పురం గ్రామం చంద్రగిరి మండలం నందు జరిగిన జల్లికట్టుకు నిత్య అవసరమైనటువంటి ఫుడ్ వాటర్ చల్లని మజ్జిగ నాంది సోషల్ వెల్ఫేర్ ఏంపూర్ ఆర్గనైజేషన్ టీం డొనేట్ చేయడం జరిగింది.

# ప్రతి గడపకు సంక్షేమం అందించిన జగన్

## -తిమ్మనాయుడు పాళెంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామ దళితవాడలో ఆదివారం రాత్రి కొక్కుపాడు పంచాయతీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు యరటపల్లి మధుసూదన్ రెడ్డి అనుచరుల ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా జరిగాయి. తిమ్మనాయుడుపాలెం సర్పంచి నాగేళ్ల లక్ష్మి చేతుల మీదుగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేయించి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జగన్ అభిమానులు మాట్లాడుతూ..రాష్ట్రంలో సంతోష సంబరాల నడుమ ఒక పండుగ వాతావరణంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి పేద వాడి గడప ముందుకు సంక్షేమాన్ని పంపిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగన్ అభిమానులు ఇంగిలాల మస్తానయ్య, కుదురు పోలయ్య, తిరగాబత్తిని ప్రసాద్, మీజూరు సుబ్రహ్మణ్యం, దార.భాను కుమార్, మీజూరు అజయ్ కుమార్, కంచి సంతోష్, కంచి వెంకయ్య, మీజూరు నాగరాజు, జింకల.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గణిత శాస్త్రానికే వన్నె తెచ్చిన మహా మేధావి శ్రీనివాస రామానుజన్

ప్రజాభూమి ప్రతినిధి - కోట



గణిత శాస్త్రానికే వన్నె తెచ్చిన మహా మేధావి శ్రీనివాస రామానుజన్ అని కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. కోట మండలం కోటలోని ఏవికేఆర్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోట మండల విద్యాశాఖ అధికారి దారా మస్తానయ్య పాల్గన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది అందరూ కలిసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ..భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్ ని విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకొని గణిత శాస్త్రం పై భయం వీడాలి అని అన్నారు. మనిషి నిత్య జీవితంలో గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని ప్రతి విద్యార్థి గణిత శాస్త్రం పై మక్కువ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## జనరల్ 11

మంగళవారం 23, డిసెంబర్ 2025


## ఖత్తార్‌లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

తేజోమయుడు పెంతుకోస్తు చర్చి దోహా ఖత్తార్ లో ఘనంగా వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిగాయని తెలిపారు,పాస్టర్ రాజు కుమార్ బళ్ళ ప్రత్యేకంగా ప్రార్ధన చేసి 2029 ఎన్నికల్లో గొప్ప విజయం సాధిస్తారని తెలిపారు. పితాని శ్రీను వైస్ జగన్ పరిపాలనలో జరిగిన అభివృద్ధి కొరకు మాట్లాడారు ఇంకా ఈ కార్యక్రమనికి సంఘ పెద్దలు వర సాల కోటి తోట రాజు కుమార్ తో పాటు, చంటి,ప్రవీణ్, సుందర్,యేసు బాబు, బొంతు శ్రీను,పాస్టర్ ఇమ్మానుయేలు రాజు, యూత్, స్త్రీలు,తేజో మయుడు చర్చి సంఘ సభ్యులు కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## ఫోకస్ పెడితే జాతకాలు మారిపోతాయి

- పర్సనల్ గా కూడా వెళ్తా
- శ్రీ ఉమాకోటిలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కొయ్యల రమణ



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

వైసిపి నాయకులపై ఫోకస్ పెడితే వారి జాతకాలు మారిపోతాయని, అసత్య ప్రచారాలు చేస్తే పర్సనల్గా కూడా వెళ్లాల్సివస్తుందని మాజీ కార్పొరేటర్, శ్రీ ఉమాకోటిలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కొయ్యల రమణ హెచ్చరించారు. సోమవారం స్థానిక క్వారీ మార్కెట్ వద్ద గల బిఎన్ఆర్ మినీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయా నాయకులు చేసిన అవినీతి బాగోతం బట్టబయలవుతుందనే భయం కారణంగా టీడీపీ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నేను జూద క్రీడలు నిర్వహిస్తున్నట్లయితే 2019 నుండి 2024 వరకు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎందుకు నాపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. నన్ను వైసీపీలోకి ఆహ్వానించడం, పలుసార్లు పలువురు వైసీపీ నాయకులు తమ ఇంటి గడప తొక్కారని, నన్ను రెండు సార్లు మిథున్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఎన్ని ఇబ్బందులొచ్చినా ఆదిరెడ్డి కుటుంబంతోనే ఉంటానని చెప్పడంతో కక్షగట్టి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనపై రౌడీ షీట్ వెయ్యమని పోలీస్ లను సైతం ప్రలోభ పెట్టారన్నారు. తన వార్డులో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తనపై కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలిచే దమ్ముందాని సవాల్ విసిరారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విమర్శలు చేయడం తగదన్నారు. మీడియా సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు కేబుల్ మురళి, సందక లక్ష్మణరావు, కానేటి ప్రభుదాస్, బూరా కల్పన, పలివెల నవీన్ బాబు, బంగారు తాతారావు, ప్రభాకర్, ఏసురత్నం, పెద్దిబాబు, దేవాన రాజా, టైలర్ రాజు, బాలు, విజ్జన సుధాకర్, పల్లా ప్రకాష్, ఫోటో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రయ ఫౌండేషన్‌కు లక్ష ఐదువేల రూపాయలు ఆర్ధిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్లోని క్యాన్సర్ బాధితుల సహాయార్థం తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు, యాజమాన్యం రూ. లక్ష ఐదు వేలు రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్ నిర్వాహకులు విజయకుమార్, పల్లవికు నగదు అందజేశారు. కరస్పాండెంట్ వి.వి.అనీష్ మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థులలో ఇతరులకు సహాయం చేయడం అలవాటు చేయడం చాలా మంచిదని తెలిపారు. 2025–2026 పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక సహకారం అందించారు. ఆశ్రయ ఫౌండేషన్ వారు విద్యార్థులకు సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమములో మల్లిన ప్రవీణ్ కుమార్ , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లాట్ మొబైల్స్ స్టోర్లో వినియోగదారులకు బంపర్ ఆఫర్

- స్మార్ట్‌ట్రానిక్స్ ను ప్రారంభించిన ప్రముఖ సినీనటి పాయల్ రాజ్ పుత్
- 365 రోజులు ప్రత్యేకమైన ఆఫర్స్ తో ముందుకు రాబోతున్న లాట్ మొబైల్స్



ప్రజాభూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

లాట్ మొబైల్ స్టోర్ 365 రోజులు ప్రత్యేకమైన ఆఫర్స్ తో వినియోగదారులకు చేరువకానందని ప్రముఖ సినీనటి పాయల్ రాజ్ పుత్ పేర్కొన్నారు. సోమవారం రాజమహేంద్రవరంలో స్థానిక ఇన్నీస్ పేట నందుగల లాట్ మొబైల్ స్టోర్ లో స్మార్ట్ ఎలక్ట్రానిక్స్ ను ఆమె చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ పుత్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో 13 ఏళ్లుగా తమ కస్టమర్స్ కు ఎంతో నమ్మకంగా సేవలు అందిస్తున్న లాట్ మొబైల్స్ సంస్థ విస్తృత శ్రేణి ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా నేరుగా వినియోగదారులకు విక్రయించడం అభినందనీయమన్నారు. సంస్థ డైరెక్టర్ ఎం. అఖిల్ మీడియాతో మాట్లాడుతూ ప్రారంభోత్సవ సందర్భంగా కస్టమర్స్ కోసమే స్పెషల్ ఆఫర్స్ రూపొందించామన్నారు. రూ.34,999 విలువగల రిఫ్రిజిరేటర్ కేవలం రూ. 15,499,రూ.28,000 విలువగల వాషింగ్ మిషన్ కేవలం 13,499, రూ.15,999 విలువగల స్మార్ట్ టీవీ కేవలం రూ.8,999, రూ.59,990 విలువగల ఎయిర్ కండిషనర్ కేవలం రూ. 30,591, రూ.11,099 విలువగల హోమ్ థియేటర్ కేవలం రూ.3,599, రూ.6,999 విలువగల గీజర్ కేవలం రూ.2,999 లకే ఇస్తున్నామన్నారు. లాట్ మొబైల్స్ సంస్థ మరో డైరెక్టర్ ఎం.సుప్రజ మీడియాతో మాట్లాడుతూ లాట్ మొబైల్స్ స్టోర్లో వినియోగదారుల ఆలోచనలకు అనుగుణంగా స్మార్ట్ ఎలక్ట్రానిక్స్ తో పాటు బంపర్ ఆఫర్స్ అందుబాటులో ఉంటాయన్నారు.

## నిండు జీవితానికి రెండే చుక్కలు

### కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో పోలియో చుక్కలు.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

నిండు జీవితానికి రెండే పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజం కోసం పోలియో మహమ్మరిని తమిరికొడదామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు కోరారు.పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కాజులూరులో గల శ్రీరామ నగర్ కాలనీలో కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో పోలియో చుక్క కార్యక్రమం జరిగింది.గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి మరచిపోకుండా రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.అలాగే తల్లిదండ్రు బాధ్యతగా ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో తమతమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు స్వామి సూర్యనారాయణ స్థానికంగా గల చిన్నారికి ఆయన చేతులు మీదుగా పోలియో చుక్కలు వేసారు. ఈకార్యక్రమంలో పలువురు కూటమి పార్టీలకు చెందిన శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో ఏజెన్సీ గుత్తి కోయ కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ...



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని కన్నాపురం గ్రామంలో సుమారు 35 కుటుంబాలు నివసిస్తున్నారు వారికి ఎటపాక సర్కిల్ ఇన్ స్పెక్టర్ కన్నప్ప రాజు,ఎస్ ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది,అలాగే వారు మాట్లాడుతూ మీరు చెడు వ్యసనాలకు అసంఘటిత కార్యక్రమాలకు దూరంగా ఉండాలని మిమ్మల్ని అనేకమంది అనేక రకాలుగా ఉపయోగించుకొని మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటారు కావున మీరు అటు ప్రలోప పడకుండా ప్రతి ఒక్కరు మంచి నడవడికతో పిల్లలకు విద్యాబోధనలు నేర్పుతూ రానున్న తరాలకు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉండాలని మీకు ఎటువంటి సహాయం సహకారాలు కావాలన్నా మా సిబ్బంది ఎప్పుడూ మీ వెంటే ఉంటారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ ఓ ఐ 22వ ఆవిర్భావ దినోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ నందు ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ ఏ ఓ ఐ 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ స్టేట్ అధ్యక్షులు తొట్టెంపూడి కోటేశ్వరరావు హాజరయ్యారు. జెండా ఎగరవేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు అనుబంధంతో ఏర్పడిన ఏఓఐ ఎల్ఐసి ఏజెంట్ల యొక్క సమస్యల గురించి నిర్విరామంగా పోరాటాలు చేస్తూ ఉంది. పోరాటాల ఫలితంగా ఎన్నో విజయాలను కూడా సాధించింది. మున్ముందు ఎన్నో పోరాటాలు చేసి ఏజెంట్లు యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బళ్ల రమేష్ కుమార్, బ్రాంచ్ అధ్యక్షులు గుడాల బాలాజీ, సెక్రటరీ కడలి మురళీకృష్ణ, ట్రెజరర్ దిగమర్తి శ్రీనివాస్, కె ఏలియా, పి ఎస్ ఎన్ మూర్తి, కె.వి వెంకట్రావు,గుడాల శివాని, మామిడిచెట్టి రాదా, తంగేటి నాగరాజు, భాగవతుల రామ రంగమూర్తి, శిడగం భాస్కరరావు,సునిబాబు, పి సత్యనారాయణ, మండేల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గానికి రూ.1 కోటి అభివృద్ధి నిధుల మంజూరు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



రావులపాలెం – కొత్తపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.1 కోటి నిధులు మంజూరు చేసినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఈ నిధులతో రహదారుల మరమ్మత్తులు, కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడిం చారు. వివరాల ప్రకారం కొత్తపేట మండలంలో కొత్తపేట బ్రిడ్జి నుంచి వానపల్లి వరకు రహ దారి మరమ్మత్తులకు రూ.40 లక్షలు, కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి వరకు ప్రధాన రహ దారి మరమ్మత్తులకు రూ.37 లక్షలు, ఆలమూరు ప్రాంతంలో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.23 లక్షలు ఆర్ అండ్ బి (రోడ్లు, భవనాలు) నిధులు మంజూరు అయ్యాయి. ఈ అభివృద్ధి పనుల కోసం త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రహదారుల అభివృద్ధితో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవిత కేంద్రం నుంచి ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడల్లో 8 మంది విద్యార్థులు పాల్గొనగా, నలుగురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గోల్కొండ సుజిత (బ్లైండ్), మునగంటి సుజాత (ఎంఆర్), కొంక హాసిని (లోకో మోటార్), శరణాల మణికంఠ గణేష్ (లోకో మోటార్) తమ తమ కేటగిరీల్లో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందారు. ఎంపికైన విద్యార్థులను ఆగిరిపల్లి ఎం వి ఎన్ వైవిన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే యోహాన్, కళాశాల అధ్యాపకులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.పుష్పలత, మండల విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యే ఆనందరావు గారు... మా ఊరికి రండి

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం కిత్తనచెరువు తూము దగ్గర నుంచి పాతాళ దిబ్బ వరకు రోడ్డు పెద్ద పెద్ద గోతులతో నిండి ఉన్నది ఈ రోడ్డు గతంలో ఎన్నిసార్లు గ్రామస్తులు పత్రికా ముఖంగా అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు ఈ రోడ్లో గర్భిణీ స్త్రీలు.వయోవృద్ధులు. స్కూలు పిల్లలు ఈ రోడ్డు మార్గం వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతు న్నారు, స్థానికగ్రామస్తులు సచివాలయ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించు కున్న పాపాన పోలేదు ఈ ఊర్లో పేరు మోసిన పెద్ద పెద్ద నాయకులు ఉన్నా ఊరికి ఉపయోగం లేనప్పుడు ఎందుకని స్థానికులు అంటున్నారు , ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు నెరవేరు స్తారని గ్రామస్తులు వేడుకుంటున్నారు, స్థానిక కూటమి నాయకులు కలగజేసుకుని గోతులు అయినా పూడ్చి రోడ్డు గోతులు లేకుండా చేస్తారని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏలూరు టిడిపి అధ్యక్షులు బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి–దెందులూరు

"వివాదరహితుడు, సౌమ్యుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించటం అభినందనీయం – వారి ఆధ్వర్యంలో జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తాం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి.దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు పార్లమెంటు నూతన టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షులు బడేటి చంటి నీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు.

## రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు ఆధ్వర్యంలో గణిత దినోత్సవం మరియు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . రామానుజన్ గారి చిత్రపటానికి పూలమాలతో అలంకరింపజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. శ్రీనివాస రామానుజన్ గారి గురించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గారి జీవితం స్ఫూర్తివంతమైనదని అనేక ఆటుపోట్లతో కూడుకున్నదని తెలియజేశారు.సబ్జెక్టులు అన్నింటిలో గణితానికి ఒక ప్రత్యేక స్థానం ఉన్నది కావున విద్యార్థులు అందరూ కూడా శ్రీనివాస రామానుజన్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని లెక్కలు బాగా నేర్చుకోవడం ద్వారా జీవితంలో చాలా ప్రయోజకులు అవుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గణిత దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కాజులూరు ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి అధ్యక్షతన గణిత ఉపాధ్యాయులు లక్ష్మీ కామేశ్వరి, నాగేశ్వరి, శివ ప్రసాద్, శ్రీషాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా విద్యార్థులకు పలు గణిత పోటీలు నిర్వహిస్తూ ఈరోజు ప్రత్యేకంగా గణిత ప్రాజెక్టులతో ఆకట్టుకునేలా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గణితంలో ప్రావీణ్యతను సాధించిన విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ముందుంటారు కావున అందరూ గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి మాట్లాడుతూ సైన్స్ ప్రదర్శన ను మించేలా ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించిన విద్యార్థులు అందరూ విజేతలే అంటూ పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సత్యప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ హరినాథ్ సుజాత, శ్రీనివాసరావు, రాజేశ్వరి, వల్లీ బాషా విజయలక్ష్మి, బుజ్జిబాబు కృష్ణవేణి, సుబ్రహ్మణ్యం, ఈశ్వరరావు, రామకృష్ణ, యుగంధర్, మాణిక్యాంబ మణికంఠ, గౌతమీ సుధ, సత్యనారాయణ,రమణి, భవాని, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, డిసెంబరు 23, 2025

12




## గణిత శాస్త్రంతోనే శాస్త్ర సాంకేతికాభివృద్ధి సాధ్యం

### -గణిత దినోత్సవంలో డాక్టర్ ప్రగతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రపంచం శాస్త్ర సాంకేతికంలో ఎంత అభివృద్ధి చెందుతున్నప్పటికి దానికి మూలం గణిత శాస్త్రమేనని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్ట ర్ ప్రగతి, పాంచజన్య పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొ న్నా రు. సోమవారం పట్టణంలోని పాం చ జన్య పాఠశాలలో ఘనంగా గణి త దినోత్సవాన్ని పాఠశాల అధ్య క్షులు శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి పాల్గొని గణిత శాస్త్రంలో బహుభుజి, పైథాగరస్ సిద్ధాంతం, కోణాలు, త్రికోణమితి



యొక్క ప్రయోగాలు చతుర్భుజాలు తదితర గణిత పాఠ్యాంశాలపై నమూనాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాల్లో అభివృద్ధి చెందాలంటే గణిత జ్ఞానం తప్పనిసరన్నారు. గణిత శాస్త్ర అభివృద్ధిలో భారతీయులు చేసిన కృషి అమోఘమన్నారు. అందులో ముఖ్యంగా శ్రీనివాస రామానుజం చార్యులు ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి నందకుమార్, హెచ్ఎం గాయిత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఆర్డీటీ గ్రౌండ్‌లో అండర్-12, అండర్-14 హాకీ టోర్నమెంట్ ఘన ప్రారంభం

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ గ్రౌండ్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో, ఆర్డీటీ హాకీ కోచ్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–12 , అండర్–14 బాయ్స్ & గర్ల్స్ హాకీ టోర్న మెంట్‌ను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మంత్రి క్రీడలకు, యువతకు ఎల్లప్పు డూ ప్రోత్సాహం అందిస్తున్నారు అని, ధర్మవరం నుంచి జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో అవసరం అని అన్నారు. కార్యక్ర మంలో హాకీ కోచ్ అనిల్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే



క్రీడలపై ఆసక్తిని పెంపొందించడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ హాకీ టోర్నమెంట్‌లో గొట్లూరు హెచ్.సి, పుట్టపర్తి హెచ్.సి, కొత్తచెరువు హెచ్.సి, ధర్మవరం ఆర్డీటీ హాకీ క్లబ్ జట్లు ఉత్సాహంగా పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడిలు ఓబులేసు, రమేష్, సూర్యనారాయణమ్మ, సూర్యనారాయణ, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాసులు, సోమ్లా నాయక్, రవి, క్రీడాభిమానులు, హాకీ క్లబ్ సభ్యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ ను కలిసిన పుట్లూరు రైతులు

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని రైతులు సోమవారం అనంతపురంలో ఆర్డీవో కేశవ నాయుడుకు వినతి



పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పుట్లూరు చెరువులో మట్టిని ఎన్నో సంవత్సరాల నుండి పంట పొలాలకు తోలుకుంటున్నామని అయితే ఇప్పుడు మాత్రం పంట పొలాలకు పర్మిషన్ లేనిదే తోలరాదని మట్టిని తోలుతున్న ట్రాక్టర్లను తోలకుండా పోలీసులు ఆపుతుండడంతో సోమవారం ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అయితే ఆర్డిఓ కేశవ నాయుడు చెరువులో మట్టిని తోలుటకు అనుమతి అవసరం లేదని రైతులకు సూచించారని వెంటనే ఇన్చార్జ్ తహసీల్దార్ శేషారెడ్డికి చరవాణి యందు అనుమతులు ఇవ్వాలని సూచించారని రైతులు తెలిపారు.

అనంతపురం నుండి శింగనమల తహసిల్దారు కార్యాలయం నందు తహసిల్దార్ శేషారెడ్డిని కలవడం జరిగిందని తహసిల్దార్ శేషారెడ్డి హెచ్ ఎల్ సి డి ఈ గారితో చరవాణిలో మాట్లాడడం జరిగిందని డి ఈ గారు ఇందుకు సంబంధించిన అనుమతులను ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరరెడ్డి, మడుగుపల్లి నాగేశ్వర్ రెడ్డి, బీసీ నారాయణరెడ్డి, సురేష్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి, కుళ్లాయప్ప, ద్వారకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని సత్యనారాయణ పేటకు చెందిన అంజి గత కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకొన్న నిమ్మ కాయల రాము, డి.ఆర్.జి శ్రీకాంత్ లు సోమవారం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఏర్పడిన వారధి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, మల్లెపూల మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గా చెరుకూరు శ్రీనివాస్

### - ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం కృషి



రాష్ట్ర కౌన్సిలర్ గా చెరుకూరు శ్రీనివాస్..





ప్రజాభూమి, వేంపల్లె

యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్2 పిజీటీ(తెలుగు) చెరుకూరు శ్రీనివాస్ ని ఎంపిక చేశారు. మైదుకూరులో యూటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. నూతన రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలకు సంబంధించి ఐదు మందిని కౌన్సిలర్లుగా ఎంపిక కాగా, దీంట్లో చెరుకూరు శ్రీనివాస్ ని రాష్ట్ర కౌన్సిలర్ గా ఎంపికయ్యారు. అలాగే వేంపల్లె మండలంలోని పాములూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత సహాయకునిగా పనిచేస్తున్న తుమ్మల వెంకట రమణ ని జిల్లా ఆడిట్ సభ్యునిగా, బక్కన్నగారిపల్లి ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయుడు చిట్టిబోయిన సుదర్శన్ జిల్లా కార్యదర్శిగా ఆ కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. తమకు ఎంపికైన చేసిన పదవులతో యూటిఎఫ్ బలోపేతానికి మరింత కృషి చేస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్ర కౌన్సిలర్ చెరుకూరు శ్రీనివాస్ పట్ల సహచర పిజీటీ లు సురేష్, రమేష్, వెంకట్ హర్షం వ్యక్తం చేసి, హైస్కూల్ ప్లస్2 సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## గణిత ఆవిష్కరణలు స్ఫూర్తిదాయకం

### - డైరెక్టర్ కుమారస్వామిగుప్తా



ప్రజాభూమి, వేంపల్లె

గణిత శాస్త్రం దైనందిన జీవితం, ఇంజనీరింగ్ విద్యలో అంత్యంత కీలక పాత్ర పోషిస్తోందని, రామానుజన్ జీవితం, గణిత ఆవిష్కరణలు విధ్యార్థులకు స్ఫూర్తిదాయకమని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ట్రిపుల్ ఐటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డైరెక్టర్ తో పాటు ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంక టేష్ పాల్గొని విధ్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రామానుజన్ మ్యాథ మెటిక్స్ పై చేసిన అనుభవాలను వివరించారు. అలాగే విధ్యార్థులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని గణిత ప్రతిభను ప్రదర్శించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ప్రజాభూమి,పులివెందుల



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పదనాన్ని అతను ప్రతిపాదించిన సంఖ్యా సిద్ధాంతం గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపల్ డా.సి. బాల నారాయ ణ మాట్లాడుతూ రామానుజన్ ప్రతిపాదించిన ముఖ్యమైన అంశాలను ప్రధాన సంఖ్యలు, డివిజబులిటీ రూల్స్,జి.సి.డిలను గురించి వివరించా రు.ఈ దినోత్సవంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మహోత్సవం

## కర్పూరజ్యోతి,108బాలికలచే అఖండ జ్యోతుల గ్రామోత్సవం

పెద్ద దోర్నాల ప్రజాభూమి



ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం,దోర్నాల్లో ద్వాదశ జ్యోతిర్లింగముగా అష్టదశ పీఠములలోఒకటైన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి పాద సన్నిధి యందు వెలసియున్న దోర్నాల గ్రామం నందుహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానములోవీళ్ళకి మహోత్సవం కర్పూర జ్యోతి నగరోత్సవం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది. సోమవారం తెల్లవారుజామున గంటల 4-30 నిమిషాలకు సుప్రభాత సేవ5 గంటలకు నగరోత్సవము6 గంటలకు గణపతి పూజ పుణ్యాహ వచనము,నవగ్రహ మండపారాధన,ఉభయ దేవాలయమునందు మహాభిషేకం, అయ్యప్ప స్వామికి108 కలిశములతో మహాభిషేకం, 9గంటలకు యోగశాల ప్రవేశం లక్ష్మీ గణపతి పూజ, నవగ్ర, రుద్ర అయ్యప్ప స్వామిమూలమంత్రంశాంతి హోమం ఘనంగా జరిగా యి. వినుకొండ లక్ష్మీ ప్రసన్న భజన బృందంచే ప్రత్యేక భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉభయ దాతలచే గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అయ్యప్ప స్వామిపూజ, అయ్యప్పస్వామి విగ్రహమునకు మహాభిషేకం,ఏకశిలా పదునెట్టంబడిపూజ, పూర్ణాహుతి,మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము,ఏకశిలా పదునేట్టం బడిపడిపూజ జరిగింది.ఉభయ దాతలకు సన్మానం కార్యక్రమం జరిగినది. శాంతిహోమమును ఉభయ దాతలు ఏలూరి. వెంకటనారాయణస్వామి కాయ కాకుల కృష్ణస్వామి, తాళ్లపల్లి హరి బాబు స్వామి చిట్టెం. సురేష్ బాబు స్వామి శాంతి హోమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు పంచాగ్నుల. మల్లికార్జున శర్మ గురు స్వాముల చేత ప్రత్యేకంగా నిర్వహించారు.అయ్యప్ప స్వాములకు తదితరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంల గురు స్వాములు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పంచాయతీ పనులను వేగవంతం చేయండి

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వేంపల్లి మేజర్ పంచా యతీలో స్వర్ణ పంచాయతీ పనులను వేగవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర లు పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డిని కోరారు. ఈ మేరకు వారు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఈవో నాగ భూషణ్ రెడ్డిని కలిసి పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు, తాగునీటి సమస్య పైన చర్చించారు.ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. పంచా యతీ పనులను పూర్తి చేసి, ఇంటి పన్నులు, ఇంటి కుళాయి పన్నుల డిపాజిట్లు ఇతరత్రా అన్ని ఆన్లైన్ ద్వారానే ప్రజల నుంచి వసూలు చేయాలని ఈఓని వారు కోరారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

### - రామానుజన్ చిత్రపటానికి నివాళులు





ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర వెల్లడిం చారు. సోమవారం గణిత మేధావి శ్రీనివా స్ రామానుజన్ జయంతి సంద ర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనతి కాలంలోనే పేరు ప్రఖ్యాతలను సాధించారని, రామానుజన్ మ్యాథమెటిక్స్ ఓ గ్రంధాన్ని చదివి, గణిత శాస్త్రంపై మమకారం పెంచుకున్నట్లు గణిత అధ్యాపకుడు డా.సుధాకర్ తెలిపారు. దాదాపు 3900 పైగా సిద్ధాంతాలు, ఫార్మీలాలను కనుగొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజారెడ్డి, షఫివుద్దీన్, డా. రామకృష్ణ, డా.మాధవరావు, డా.నాగలక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో సత్తా చాటిన విధ్యార్థినిలు

ప్రజాభూమి, వేంపల్లె



కమలాపురంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయి ర్ లో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యా ర్థినిలు రెడ్డి సాయి, లక్ష్మీ నందనలు (9వ తరగతి ) ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధా నో పాధ్యాయులు జే. నాగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా జిల్లాలో జరిగే ప్రతి సైన్స్ ఫెయిర్ కు హాజరవ్వడం ఒక ఒక నియమంగా పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ చెరుకూరు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏ వన్ ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్ షోరూం ను ప్రారంభించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని కడప రోడ్డులో జీపుల బస్టాండు సమీపంలో ప్రోపరేటర్ నాగూరు అనిల్ బాబా నూతనముగా ఏర్పాటుచేసిన ఏ వన్ ఎలక్ట్రికల్ టూ వీలర్ షోరూమ్ ను సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప,పట్టణ అధ్యక్షు డు హోల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ లు కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుషోరూమును వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కస్టమర్లు మనకు దేవుళ్ళతో సమానమని బండ్లు కొనేవారితో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని నాగూర్ అనిల్ బాబాకు తెలిపారు. అంతకుముందుగా వారిని దుషాల్వతో నాగూర్ అనిల్ బాబా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## తెలుగు ప్రతిభా పరీక్షలలో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన పుట్లూరు కేజీబీవీ విద్యార్థి బి చంద్రిక



ప్రజాభూమి, పుట్లూరు: మన సంస్కృతి తెలుగు అకాడమి సమస్తతో నవంబర్ 6న నిర్వహించిన తెలుగు ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ పరీక్షలలో పుట్లూరు కేజీబీవీ 8వ తరగతి విద్యార్థి బి చంద్రిక రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో బహుమతుల ప్రధానోత్సవం డిసెంబర్ 14న తిరుపతిలో మేమేంటో, ప్రశంసా పత్రం, 4000 రూపాయల ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగిందని కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, తెలుగు ఉపాధ్యాయురాలు సౌభాగ్య తెలిపారు. చంద్రికను కేజీబీవీ ఉపాధ్యాయులు అభినందించారు.

## రబీ 2025 పంట నమోదు చేసుకోండి: ఏవో కాత్యాయని

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలో రబీ 2025 లో సాగు చేసిన పంటలను ఈ- పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని రైతులను కోరడమైనది. పొలం పాస్ బుకు, ఆధార్ పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్ ను సంప్రదించి రబి పంట నమోదు చేసుకోవాలని కోరడమైనది. రబీ 2025-26 లో సాగు చేసిన ప్రతి ఎకరా ప్రతి పంట తప్పనిసరిగా ఈ-క్రాప్ నందు నమోదు చేయాలని పుట్లూరు మండల అన్ని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన విస్తరణ అధికారులని సూచిండమైనది.మరింత సమాచారం కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించ వలెను.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### -మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

### -అట్టహాసంగా ప్రారంభమైన ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా పోటీలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలల కు సంబంధించి గేమ్స్, స్పోర్ట్స్ మీట్ ను సోమవారం జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దృఢత్వం ఉంటుందన్నారు. అదే విధంగా క్రీడల ను అభ్యసనం చేయడం వల్ల క్రమశిక్షణ, పట్టుద ల పెరుగుతాయన్నారు. ప్రతి విద్యార్థిని తమకు అనుభవం ఉన్న క్రీడలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలన్నారు. ఈ దిశగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యావత్ భారతదేశం ప్రోత్సహించడం వల్ల ఇండియా మహిళల క్రికెట్ జట్టు ప్రపంచకప్ ను కైవసం చేస్తుందని హర్షధ్వానాల నడుమ పేర్కొన్నారు.

కాగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలను ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి నాయుడు వివరించారు. 100 మీటరు పరుగు పందెంలో - మొదటి స్థానం టి.నక్షత్ర (ప్రభుత్వ పాలిటెక్నిక్ ,కదిరి) , రెండవ స్థానం -కే. సిరివల్లి (ప్రభుత్వ పాలిటెక్నిక్ , అనంతపురం) , మూడవ స్థానం- వై. నిషిత (ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం), 200 మీటరు పరుగు పందెంలో -మొదటి స్థానం -కే. సిరివల్లి (ప్రభుత్వ పాలిటె క్నిక్ , అనంతపురం), రెండవ స్థానం - వై. నిషిత (ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం), మూడవ స్థానం-ఎం. శ్రీలేఖ (టెక్ కళాశాల, తాడిపత్రి) 400 మీటరు పరుగు పందెంలో -మొదటి స్థానం - పి.పూజిత (ప్రభుత్వ పాలిటెక్నిక్ , అనంతపురం),రెండవ స్థానం -మధుమతి (పి వి కె కెకళాశాల ,అనంతపురం), మూడవ స్థానం- శాలిని (ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం), 800 మీటరు పరుగు పందెంలో- మొదటి స్థానం - శాలిని (ప్రభుత్వ పాలిటెక్నిక్,అనంతపురం), రెండవ స్థానం -పూజిత (ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం), మూడవ స్థానం-మధుమతి (పి.వి. కె కళాశాల, అనంతపురం) విజేతలుగా నిలిచారు. అలాగే లాంగ్ జంప్ -మొదటి స్థానం -పలని శ్రీ (ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ , హిందూ పురం), రెండవ స్థానం - శ్రీలేఖ (టెక్ కళాశాల , తాడిపత్రి), మూడవ స్థానం-పూజిత (ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం )ట్రిపుల్ జంప్ లో- మొదటి స్థానం -విజ్ఞత (ప్రభుత్వ పాలిటెక్నిక్ , అనంతపురం), రెండవ స్థానం - త్రివేణి (ప్రభుత్వ పాలిటెక్నిక్ ,అనంతపురం) , మూడవ స్థానం-సమత (ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్, హిందూపురం), షాట్ పుట్ లో - మొదటి స్థానం-చాందిని (అనంతలక్ష్మి కళాశాల, అనంతపురం), రెండవ స్థానం - శిరీష (ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ , హిందూపురం), మూడవ స్థానం-పళని శ్రీ (ప్రభుత్వ మహిళ పాలి టెక్నిక్, హిందూపురం), డిస్క్ త్రోలో - మొదటి స్థానం -శిరీష (ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ , అనంతపురం), రెండవ స్థానం -చాందిని (అనంత లక్ష్మి కళాశాల, అనంత పురం), మూడవ స్థానం-రాజేశ్వరి (ప్రభుత్వ పాలి టెక్నిక్, అనంతపురం) , హై జంప్ లో - మొద టి స్థానం -పలని శ్రీ(ప్రభుత్వ మహిళ పాలిటె క్నిక్, హిందూపురం), రెండవ స్థానం - పూజిత (ప్రభుత్వ పాలిటెక్నిక్ ,అనంతపురం) మూడవ స్థానం- చంద్రిక (ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం) విజేతలుగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ వెంకట రమణన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# ప్రజాభూమి

జనరల్ 13

మంగళవారం 23, డిసెంబర్ 2025


## మేడవరపు వరాలమ్మకు వైసీపీ నాయకుల ఘననివాళి

-పలువురు రాష్ట్ర నాయకులు హాజరు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు, దివంగత మాజీ ఏఎంసీ ఛైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాసరావు మాతృమూర్తి మేడవరపు వరాలమ్మ దశదిన కర్మకు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు హాజరై ఘననివాళి అర్పించారు. వరాలమ్మ కోడలు కోట ఎంపీపీ మేడవరపు సత్యఛాయా విజయలక్ష్మితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం కేవీస్. రామవరంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం.రమేష్, రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, జిల్లా వైసీపీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, మాజీ మంత్రి రఘు వీరారెడ్డి, ఏలూరు, చింతలపూడి, ఉంగుటూరు వైసీపీ ఇన్‌చార్జ్‌లు మామిళ్లపల్లి జయప్రకాష్, కంభం విజయరాజు, పుప్పాల వాసుబాబు, వైఎస్ఆర్సిపి ఏలూరు పార్లమెంటరీ పార్టీ నాయకులు కారుమూరి సునీల్‌కుమార్‌తో పాటు పలువురు జిల్లా వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణిత శాస్త్రాల శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచిన రామానుజాను గుర్తుపెట్టుకోవాలి

ప్రధాన ఆచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ప్రపంచ గణిత శాస్త్రవేత్త మేధావులలో ఒకరైన శ్రీనివాస రామానుజన్ ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని ప్రధాన ఆచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అన్నారు.గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లో... అనేక సూత్రాలను సిద్ధాంతాలను వెలికి తీసి, ప్రపంచ గణిత శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచిన.శ్రీ రామానుజన్,, జీవించింది కొద్దిగా కాలమైనా, సుమారు 3900 ఫలితాలను రాబెట్టాడని, అందులో చాలావరకు సమీకరణాలు, అనన్యతలేనని... ఇప్పటికీ రామానుజన్ యొక్క సిద్ధాంతాలపై పరిశోధనలు జరుగుతున్నాయని, రామానుజన్ రామానుజన్ నెంబర్ గా 1729 ప్రపంచ గుర్తింపు పొందిందని, శ్రీనివాస్ రామానుజన్ ని నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని, గణితం పట్ల ఆసక్తి చూపాలని,, ఆ దిశలో ఉపాధ్యాయులు కృషి చేయాలని ... వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఉ ద్రింకల శివశంకర్ పిలుపునిచ్చారు. నేడు వంక వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ 138వ జయంతి సందర్భంగా " జాతీయ గణిత దినోత్సవం" వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరు గగా శివ శంకర్ మాట్లాడినారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి గణిత ఉపాధ్యాయులు కూరాకుల వెంకటేశ్వరరావు పుష్పమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం, వేదుల జనార్ధన్ , గణిత ఉపాధ్యాయులు యు శివశంకర్, కే వెంకటేశ్వరరావు, కే గౌరీ, కొవ్వాసి అంజలి, పి అమల, లక్ష్మీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి మండలం

## బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



రాబోవు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సోమవారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని దైవజనులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, శాంతి మరియు సోదరభావాన్ని చాటిచెప్పే పర్వదినమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అన్ని మతాలూ మానవీయ విలువలను బోధిస్తాయని, ప్రజలంతా ఐక్యతతో, సమైక్యతతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పద్ధం వెంకటకృష్ణ, టీ నర్సాపురం జనసేన పార్టీ ప్రెసిడెంట్ అడపా నాగరాజు, పోలవరం మండల ప్రెసిడెంట్ చిన్ని, కొయ్యలగూడెం టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్,క్రైస్తవ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాలో పోలవరం కలపాలని ఏజెన్సీ బంధు సంపూర్ణం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లోని పోలవరం జీలుగుమిల్లి బుట్టాయిగూడెం కుకునూరు వేలేర్ పాడు షెడ్యూల్ మండలాలు మరియు టీ నర్సాపురం లోని 18 గ్రామాలు కోయిలగూడెం లో ఏడు గ్రామాలు గోపాలపురంలో మూడు గ్రామాలు జంగారెడ్డిగూడెం లోని ఒక గ్రామం చేర్చల చర్యలో తీసుకోవాలని ఈరోజు తలపెట్టిన బంధువుకి ఏజెన్సీ వాసులు సహకరించి బంద్ సంపూర్ణం చేశారని సిపిఎం కార్యదర్శి దుర్గారావు చెప్పారు. జీలుగుమిల్లి మండల ప్రజానీకానికి వ్యాపారస్తులకు కార్మిక ఉద్యోగులకు రైతులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సిఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ కొండలరావు గిరిజన సంఘం ఉపాధ్యక్షులు చెల్లం దుర్గారావు రైతు సంఘం నాయకులు సిరిబత్తుల సీతారామయ్య తదితరులు నాయకత్వం వహించారు.

## పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

పంచాయితీకి నిధులు పెంపు కోసం సిబ్బందికి ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు ఎంపీడీవో బి శ్రీనివాసులు చెప్పారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, ఏలూరు జిల్లా, ఏలూరు వారి ఆదేశానుసారం గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపుదలలో భాగముగా సోమవారం కామవరపుకోట మండలంలోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్, అందరూ డిజిటల్ అసిస్టెంట్లకు, అందరూ గ్రామ రెవెన్యూ అధికారులకు, అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, అందరూ విలేజ్ సర్వేయర్లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కామవరపుకోట వారి అధ్యక్షతన ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించవలసినదిగా ఆదేశించియున్నారు.కావున సదరు శిక్షణా కార్యక్రమమునకు అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ , అందరూ డిజిటల్ అసిస్టెంట్లు, అందరూ గ్రామ రెవెన్యూ అధికారులు, అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అందరూ విలేజ్ సర్వేయర్లు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసులు , డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.సరళకుమారి, మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి, జి.వి సత్యనారాయణ, పరిపాలనాధికారి శ్రీమతి యస్.యన్.బి సత్యవేణి, కార్యాలయ సిబ్బంది పాల్గొనియున్నారు.

## జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు




ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో మీడియా పాత్ర ప్రముఖమైనదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్థానిక ఆశ్రమ్ ఆసుపత్రిలో సోమవారం ఏపియుడబ్ల్యూజె, ఆశ్రమ్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల జర్నలిస్టులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని జర్నలిస్టులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలూరు, దెందులూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఆశ్రమ్ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీమతి గోకరాజు రతీదేవి, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, ప్రభృతులు పాల్గొని జర్నలిస్టులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభమని, సమాజంలో లోటుపాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని సరిచేసేందుకు కృషి చేసే జర్నలిస్టులపై రాష్ట్ర ముఖ్యమంత్రి మనసులో ప్రత్యేక స్థానం ఉందన్నారు. జర్నలిస్టుల జీవనశైలిలో వచ్చే ఆరోగ్య సమస్యపై వారి ఆరోగ్య పరిరక్షణకు ఆశ్రమ్ ఆసుపత్రి వారు హెల్త్ కార్డులు జారీ చేయడం అభినందనీయమని, ఆశ్రమ్ ఆసుపత్రి డైరెక్టర్ గోకరాజు రతీదేవి, గోకరాజు గంగరాజు ల సేవా భావాన్ని మంత్రి కొనియాడారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల పట్టించుకోకుండా అంతకుముందు 21 వేలకు పైగా ఉన్న అక్రిడిటేషన్లను 12 వేలకు కుదించిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడిటేషన్లను నెలలోగా అందిస్తామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందిస్తామన్నారు.ఆసుపత్రి సీఈఓ కె. హనుమంతరావు మాట్లాడుతూ ఆశ్రమ్ ఆసుపత్రి ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి,తక్కువ ఖర్చుతో చికిత్స అందిస్తున్నామన్నారు. 40 కోట్ల రూపాయలతో కేన్సర్ చికిత్సకు అత్యంత ఆధునిక వైద్య పరికరాలతో ఏర్పాటుచేశామన్నారు. ఏలూరు పరిసర ప్రాంతాల ప్రజలు అత్యవసర సమయంలో విజయవాడకు వెళ్లనవసరం లేకుండా 200 కోట్ల రూపాయలతో 3 లక్షల చదరపు అడుగులలో సూపర్ స్పెషాలిటీ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథికి ఆశ్రమ్ ఆసుపత్రి వర్గాలు దుశ్శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ఏలూరు జర్నలిస్టుల సంఘాల నాయకులూ, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండలం కొల్లివారిగూడెం గ్రామం వైస్సార్సీపీ నాయకులు, జిల్లా యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి కొమ్మిన నరేష్ ఇటీవలే కాలం చేయడం జరిగింది.ఈ రోజు చింతలపూడి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు , ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ కొమ్మిన నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.కొమ్మిన నరేష్ అకాలమరణం చింతలపూడి నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచి నాయకుని కోల్పోయిందని ఆయన పార్టీ కి చేసిన సేవలను కొనియాడారు.కొమ్మిన నరేష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కారుమూరి సునీల్ కుమార్ , కంభం విజయరాజు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## భారత మాజీ ప్రధాని వాజ్ పేయ్ విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన బిజెపి నేతలు



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

భారత మాజీ ప్రధాని దివంగత వాజపేయి కాంస్య విగ్రహావిష్కరణకు పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఏలూరు ఆశ్రమ్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం జరుగునున్న భారత మాజీ ప్రధాని వాజ్ పేయ్ కాంస్య విగ్రహావిష్కరణకు బిజెపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి పలు వాహనాలలో పార్టీ నేతలు, కార్యకర్తలు, తరలి వెళ్లారు . విగ్రహావిష్కరణకు బయలుదేరిన వాహనాలను కొండేపాటి రామకృష్ణ పార్టీ పతాకం ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశ ఉత్తమ పార్లమెంటేరియన్ గా పాలక, ప్రతిపక్షాల మన్ననలు పొందిన వాజ్ పేయ్ స్వర్ణ చతుర్భుజి రూపకర్తగా దేశ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉండి భారత దౌత్య వేత్తగా వాజ్ పేయ్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.

## నాకు న్యాయం చేసి రక్షణ కల్పించండి పుట్టా శివ భాస్కర్

### పెరూరు గ్రామంలో జరుగుతున్న అన్యాయాలపై విచారణ జరిపించండి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలంలో బీసీ నియోజకవర్గానికి చెందిన పుట్ట శివ భాస్కర్ పై అగ్రవర్ణాలు అరాచకాలు అరికట్టాలని ఏలూరు ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ మరియు ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి కు వినతిపత్రం అందజేశారు. కైకలూరు నియోజకవర్గంలోని ముదినేపల్లి మండలం పేరూరు గ్రామంలో బిసి సోదరుని యొక్క భూమిని లీజుకు ఇవ్వలేదని అక్కస్సు తో తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, స్థానిక ఎస్సై వీరభద్రరావు ఎలాంటి విచారణ జరపకుండా వెంటనే ఎఫ్ఐఆర్లను నమోదు చేస్తూ, అగ్రవర్ణాల వారితో రాజీ కుదుర్చుకో అని ఇబ్బంది పెడుతున్నారని పుట్టా శివ భాస్కర రావు తెలియజేశారు. తనపై రేప్ మరియు హత్యాయత్నం కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని బాధితుడు వాపోయాడు. ఈ విషయంపై ఈరోజు ఏలూరు జిల్లా ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలోని కలెక్టర్ వెట్రి సెల్వి మరియు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ కు వినతిపత్రం అందజేశారు.నాకు న్యాయం చేసి రక్షణ కల్పించి నా భూమిని నేను స్వచ్ఛందంగా చెరువులు చేసుకునే అవకాశం కల్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులను తరపున మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగ రవికుమార్ తమ పూర్తి మద్దతును తెలియజేసి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.

## అక్రమ జూదంపై పోలీసుల మెరుపు దాడి

-అదుపులో 281 మంది నగదు వాహనాలు స్వాధీనం

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

అక్రమంగా జూద క్రీడలు నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించామని నూజివీడు డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ దాడిలో 281 మందిని అదుపులోకి తీసుకుని, పంచనామా ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచినట్లు ప్రసాద్ వెల్లడించారు.

ఏలూరు జిల్లా ఎస్పీ ప్రశాంత్ కిషోర్ ఆదేశాలతో, డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు నూజివీడు పరిధిలోని మ్యాంగో బె రిక్రియేషన్ సొసైటీ హబ్ పై దాడి చేశారు. ఈ సందర్భంగా సుమారు రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40కి పైగా ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.జూదం ఆడేందుకు వచ్చిన వారిలో ఖమ్మం పరిసర ప్రాంతాలు, ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు జిల్లా నుంచి వచ్చిన వారు ఖరీదైన కార్లలో అధిక సంఖ్యలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ ప్రాంతంలో జూద క్రీడలు నిర్వహించటం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని గతంలోనే స్థానిక యువకులు సొసైటీ గేటు వద్ద నిరసనలు చేపట్టినప్పటికీ యాజమాన్యంలో మార్పు రాలేదని సమాచారం. ఈ నేపథ్యంలోనే స్పష్టమైన సమాచారం ఆధారంగా పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

## జీలుగుమిల్లి మండలంలో నాటు సారా పై విస్తృతమైన దాడులు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ , ఏలూరు వారి సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల జీలుగుమిల్లి మండలంలో కామయ్యపాలెం గ్రామ శివారులో నాటుసారాయి తయారీ కి సిద్ధముగా వున్న 200 లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులు పై కేసులు నమోదు చేసినామని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు చెప్పారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ సిఐ ఫణి కుమార్ మరియు వారి సిబ్బంది ఈ ఎస్ టి ఎఫ్ ఎస్సై ఆరిఫ్ మరియు వారి సిబ్బంది మరియు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఎస్ఐ వారి సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలిపినారు.

## గణితంపై చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు


ప్రజాభూమి, చక్రాయపేట



గణితంపై విధ్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఉప్పలవాండ్ల పల్లి హైస్కూల్ హెచ్ఎం నాగేంద్ర కుమార్ వెల్లడించారు. సోమవారం గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వివిధ రకాల పోటిలను నిర్వహించారు. అలాగే హెచ్ఎం రామానుజన్ జీవితం, ఆయన గణిత శాస్త్రంపై చేసిన ఆవిష్కరణల పట్ల అవగాహన కల్పించారు. విధ్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్రలేఖనం ఉపాధ్యాయుడు కెవి సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ప్రజా భూమి తొండూరు



తొండూరు మండలం అగడూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణిత దినోత్సవం సందర్భంగా గొప్ప గణిత శాస్త్రవేత్త వ్యవస్థాపకుడు శ్రీనివాస రామానుజన్ కు నివాళులర్పించడానికి ఒక గొప్ప అవకాశం కలిగినదని భారతదేశంలో ప్రతి సంవత్సరము డిసెంబర్ 22న గణిత దినోత్సవాన్ని జరుపుకుంటాము ఈ కార్యక్రమ నిర్వహణకు ముఖ్య కారణము విద్యార్థిని విద్యార్థులకు గణితం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ గణితం పై అవగాహన ఆసక్తి పెంపుదల సృజనాత్మకతను ప్రోత్సహించడం ద్వారా వారిలో నైపుణ్యత పెరిగి మంచి మార్కులు సంపాదించుటకు ఎంత దోహదపడుతుందని తెలియజేశారు గణిత ఉపాధ్యాయులైన గుజ్జుల రాజా మరియు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాబు రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

–మూడు నెలల్లో పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు
–అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టపై డిఎస్పీ, సిఐలకు సూచించిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నేరాలను కట్టడి చేయడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని, ఇప్పటికే పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజలు ఏర్పాటు చేసిన సీసీ కెమోరాలు 250 సీసీ కెమోరోల ద్వారా నిత్యం తమ సిబ్బంది పరిశీలన చేస్తున్నట్లు జిల్లా తెలిపారు. సో మవారం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లను ద్విచక్ర వాహనంలో పర్యటిస్తూ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరస్తుల్లో భయం పెరిగి ప్రజల్లో భద్రత పట్ల భరోసా ఉంటుందన్నారు. పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో, ఇతర ప్రధాన ప్రదేశాల్లో పోలీస్ శాఖ తరపున సీసీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటితో పాట ప్రధాన సర్కిల్స్ లో, ఇతర వాణిజ్య భవనాల వద్ద ఏర్పాటు చేసిన మొత్తం 250 సీసీ కెమోరాల ద్వారా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో సిబ్బంది పరిశీలన చేస్తున్నారని పేర్కొన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనల్లో నిందితుల కదలికలను గమనించి కేసులను త్వరగా ఛేదించవచ్చన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, దీనిని అధిగమించడానికి మరో మూడు నెలల్లో ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సిగ్నల్స్ ను అధిగమించి నిబంధనలు ఉల్లఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు భారీగా జరిమానాలను విధిస్తామన్నారు. అదే విధంగా సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, గంజాయి రవాణా, విక్రయించే వారిపై నిఘా ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు నిర్వహించి గంజాయిని సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట వేయాలని డిఎస్పీతో పాటు సిఐలకు ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్ తో పాటు ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

**డ్రోన్ కెమెరాల వితరణ:**హిందూపురం పోలీస్ శాఖ ఉపయోగించేందుకు రూ.4 లక్షల విలువచేసే డ్రోన్ కెమెరాలను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమనందన్ అందించారు. నిత్యం హిందూపురం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం డ్రోన్ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, వీటిని పోలీస్ శాఖకు అందించడం పట్ల రమానందన్ ను ఎస్పీ అభినందించారు.

## ప్రశాంతంగా ముగిసిన మన్యం బంద్

రాస్తా రోకో బైక్ ర్యాలీ నిర్వహించిన పోలవరం జిల్లా సాధన కమిటీ నాయకులు

ప్రజాభూమి కుక్కునూరు



పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని ఉన్న మండలాలు లేకపోవడం సిగ్గుచేటని చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు కార్యదర్శి శ్యామల లక్ష్మణరావు పట్ల లక్ష్మయ్య ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కూరం సంజీవరావు డిమాండ్ చేశారు సోమవారం కుక్కునూరు మండలంలో నిర్వహించిన బంద్ లో ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు వర్తక వ్యాపార సంస్థలు పెట్రోల్ బంక్ గ్యాస్ గోడం స్వచ్ఛంద మద్దతు తెలియజేస్తూ మూసివేశారు ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో బంద్ లో భాగంగా జరిగిన రాస్తారోక్ బైక్ ర్యాలీని ఉద్దేశించి శ్యామల లక్ష్మణరావు పట్ల లక్ష్మయ్య సంజీవ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని ఉన్న మండలాలు లేకపోవడం సిగ్గుచేటని చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు పోలవరం జిల్లా చేస్తానని ప్రకటించి పోలవరం జిల్లాలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న మండలాల కలుపుతూ జిల్లా చేశారు కానీ పోలవరం లోని ఉన్న మండలాలు పోలవరం బుట్టాయిగూడెం కుకునూరు మరియు టీ నర్సాపురం గోపాలపురం కొయ్యలగూడెం మండలాల్లో ఉన్న గిరిజన గ్రామాలు జంగారెడ్డిగూడెం లో ఉన్న గిరిజన గ్రామాలను చేర్చకపోవడం గిరిజనలను మోసం చేయడమేనని విమర్శించారు ఏలూరు జిల్లాలో ఉన్న పోలవరం నియోజకవర్గం మిగిలిన ప్రాంతాల్లో ఉన్న గిరిజన గ్రామాలను పోలవరం జిల్లాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు నిర్వాసితులు ఆదివాసీలు ఈ ప్రాంత అభివృద్ధికి అవకాశం ఉంటుందని అన్నారు ఈ బంద్ కు సిపిఎం సిఐటియు ఎస్ఎఫ్ఐ తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బంద్ లో పాల్గొన్నారు గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కాక ఆనంద్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కార్యదర్శి నవదీప్ లక్ష్మణ్ కుమార్ ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు జే రఘు నాగార్జున కంటిపల్లి రామకృష్ణ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెమలి పేట గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం

ప్రజాభూమి కుక్కునూరు



కుక్కునూరు మండల పరిధిలో గల నమిలిపేట గ్రామంలో సోమవారం నాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ తమ సిబ్బందితో కలిసి కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని గ్రామంలోకి కొత్తగా లేదా అనుమానస్పదంగా ఎవరైనా వచ్చినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు విద్యా ప్రోత్సాహకంగా పలకల్ని పంపిణీ చేశారు ఇటువంటి కార్యక్రమాల ద్వారా పోలీస్ ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు బలపడతాయని తెలిపారు

## గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా.రవి రాఘవేంద్ర

గూడూరు జేఏసికి మద్దతుగా పట్టణంలో భారీ ర్యాలీ, నిరసన


ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జాతీయ అధ్యక్షులు డేగా.రవి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు నుండి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో 500 మందికి పైగా కమిటీ సభ్యులు మరియు విద్యార్థులతో గూడూరును జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గూడూరును జిల్లా చేయాలని లేదా నెల్లూరు జిల్లాలో కలపాలన్న నినాదాలతో పట్టణం మారుమోగింది. టవర్ క్లాక్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఫోరం ఉపాధ్యక్షులు అర్ధనగ్నంగా తల్లకిందులుగా నిల్చుకొని వినూత్న శీర్షసనంతో నిరసన తెలియజేశారు.అనంతరం జేఏసీకి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ.రవి రాఘవేంద్ర మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా అస్తవ్యస్తంగా గూడూరును తిరుపతి జిల్లాలో కలిపి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. 2024 సాధారణ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులు గూడూరును నెల్లూరులో కలుపుతామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేకపోతే ప్రజల అభిమానాన్ని పొందలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దశరథరామిరెడ్డి, ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, మాకాని వెంకటేశ్వర్లు, ప్రింట్ మీడియా ప్రతినిధులు జమాల్, ఉడతా శరత్ యాదవ్, మల్లవరపు కోటేశ్వరరావు, ఫోరమ్ సభ్యులు దయాసాగర్, క్రాంతి కుమార్ నాగార్జున, అయ్యప్ప, మణి, కుంచం.వేమయ్య, ఫోరం మహిళా అధ్యక్షురాలు సాంబమ్మ, చిల్లకూరు అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు...

## కలెక్టర్ గారు దక్కిలి రెవెన్యూ కార్యాలయం పై ఒక లుక్కెయ్యండి

హై కోర్ట్ పిటిషన్ ను,పిజిఆర్ఎస్ అర్జీ తుంగలో తొక్కి ప్రభుత్వ భూమికి పట్టా ఇచ్చిన దక్కిలి తహసీల్దార్
దక్కిలి మండలంలో భూ సమస్యలపై కలెక్టర్ కి అర్జీ.

ప్రజాభూమిప్రతినిధి – దక్కిలి



తిరుపతి జిల్లా దక్కిలి మండల రెవిన్యూ కార్యాలయంలో అవినీతికి అడ్డు అదుపు లేకుండ పోయింది.ప్రభుత్వ భూమిని అడ్డగించి అమ్ముకుంటున్నారు అని మండల తహసీల్దార్ కి పలుమార్లు అర్జీ రూపంలో తెలియపరిచినా ఫలితం శూన్యంగా మారింది.దక్కిలి మండలం ప్రజలు భూ సమస్యలపై రెవిన్యూ కార్యాలయంకు వెళితే సమస్య పరిష్కారంకు బదులుగా మండల నాయకులు చెబితేనే పనులు చేస్తాం అని,లేదంటే పనులు జరగవని చెప్పడం కోసమేరుపు.గతంలో దక్కిలి పంచాయతీ పరిధిలో 113 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమిని ఓ భూ కబ్జాదరుడు అడ్డగించి పశువులు షెడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టేడు అని 12-06-2025, టిపిటి202503033851 పిజిఆర్ఎస్ లో అర్జీ పెట్టటం జరిగింది.ఆ సమస్యకు గూడూరు డివిజినల్ అధికారి నుండి ఎన్రోస్మెంట్ పై తెలపబడిన సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అని,ఆ భూమిలో అక్రమ కట్టడాలు నిలిపివేయాలని నిర్ధారించింది.అదే సమస్య పై 22-04-2025 హైకోర్టులో పిటీషన్ పెట్టడం కూడా జరిగింది.అయితే పై తెలపబడిన పిజిఆర్ఎస్ అర్జీ ను,హైకోర్టు పిటిషన్ ను,తుంగలో తొక్కి ప్రస్తుతం ఉన్న దక్కిలి మండలం తహసీల్దార్ సర్వే నెంబర్ 113 లో ప్రభుత్వ భూమిని దక్కిలి పంచాయతీ పరిధిలో మచ్చల అశోక్ అనే వ్యక్తి పేరు మీదుగా 23-10-2025 తేది ప్రభుత్వ భూమిని పట్టా గా మర్చి ఇవ్వడం జరిగిందని,హై కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ భూమిని చిటికలు భూ కబ్జాదారుల పేరు పై మార్చడం చర్చనీయాంసంగా మారింది,అంతే కాకుండా అదే వ్యక్తి గతంలో ఖాతా నెంబర్ 154 సర్వేనెంబర్ 691%జూ%, 4.ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వ భూమిని దొంగ పట్టా గా మర్చి,దానిపై దక్కిలి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో 1.90 వేలు లోను తీసుకుని ఉన్నాడని,ఈ సమస్య పై కూడా మండల రెవెన్యూ కార్యాలయంలో పలుమార్లు అర్జీ పెట్టినా కూడా పట్టించుకోవడం లేదని, ఇన్ని అవినీతిలకు పాల్పడ్డ వ్యక్తితో సాయంత్రం ఐదు గంటల తర్వాత మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ గోప్యంగా కలవడం మండల ప్రజలకు పలు అనుమానాలకు దారితీస్తున్నాయి.ఇకనైనా జిల్లా కలెక్టర్ గారు దక్కిలి మండలం రెవిన్యూ కార్యాలయంలో జరుగుతున్న భూ కుంభకోణంపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## జగన్ జన్మదిన వేడుకలు పండుగ వాతావరణం లో జరుపుకున్న రాష్ట్ర ప్రజలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోతున్నారు
అభివృద్ధి, సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం
ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



జగన్ జన్మదిన వేడుకలను రాష్ట్రంలో పండుగ వాతావరణంలో జరుపుకున్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని,కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభు త్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవే ర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నా రు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నా రు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నా రు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబా బు నాయుడుకు కూటమి నాయకులకు తగులు తుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాలు జరుగుతూనే ఉంటాయన్నారు. జరగబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధమై ఉండాలన్నా రు. కూటమి కుట్రలను తెప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్య లను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చ రవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకే పెద్దపీట

పదిరోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్యులకే కేటాయింపు
ఈ–డిప్ లో టోకెన్లు పొందిన భక్తులందరూ నిర్దేశిత సమయంలోనే తిరుమలకు చేరుకోవాలి
ఏఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ
వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై మంత్రివర్గ ఉప సంఘం సమీక్ష
దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనగాని సత్యప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల్లో సామన్యులకే పెద్దపీఠ వేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సోమవారం వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లపై ప్రభుత్వం నియమించిన ముగ్గురు మంత్రుల ఉప సంఘంలోని రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లతో కలిసి ఆయన టీటీడీ, జిల్లా, పోలీసు ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశంలోని ముఖ్యాంశాలు పదిరోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు అంటే దాదాపు 90శాతం సామాన్యులకే కేటాయింపు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు అత్యంత వైభవంగా ఏర్పాట్లు. తొలి మూడు రోజుల దర్వానాలకు 27 రాష్ట్రాల నుండి 23.64 లక్షల మంది ఈ–డిప్ కు నమోదు 1.89 లక్షల మంది సామాన్య భక్తులకు ఈ–డిప్ ద్వారా టోకెన్ల కేటాయింపు. భక్తులు ఏరోజు, ఏ సమయానికి దర్శనానికి రావాలో సమాచారం అందజేత. టోకెన్ లేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శన క్యూలైన్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలకు అవకాశం. స్వామివారి దర్శనాలకు విచ్చేసే భక్తులకు విరివివిగా అన్నప్రసాదాలు, తాగునీరు, తదితర సదుపాయాలు. ఏఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ, భక్తుల సంఖ్య, వేచి ఉండే సమయాన్ని అంచనా వేస్తూ క్యూలైన్ల నిర్వహణ. పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సమన్వయంతో భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు. అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి. భక్తులకు పూర్తిస్థాయిలో సంతృప్తి కలిగేలా నిబద్ధతతో సేవలు అందించాలని సిబ్బందికి సూచన. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో– కన్వీనర్ గా తడుకు చందు

తడుకు చందు కి మరోసారి అందలం

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్





అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు ఈనెల 19, 20, 21, తేదీల్లో ఒంగోలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయుడుపేట వాసి అయిన తణుకు లోకనాథం కుమారుడు తణుకు చందు నీ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ ఎఫ్ డి కో–కన్వీనర్ గా ఎన్నికైనట్టు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నూజివీడు శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది. వారు గతంలో అనేక విద్యారంగ సమస్యల మీద పోరాటం చేస్తూ గతంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,నాయుడుపేట ఓజిలి పెళ్ళకూరు3 మండలం కన్వీనర్ గా, నాయుడుపేట నగర కార్యదర్శిగా, 2019 ఏబీవీపీ కార్యకర్తగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన చేసిన కార్యక్రమాలను గుర్తించి నేడు రాష్ట్రం ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించారు. అనంతరం నాయుడుపేట ఏబీవీపీ కార్యకర్తలు మరియు తిరుపతి జిల్లా కార్యకర్తలు నాయుడుపేట వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు వారు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎర్ర నీళ్లతో కుక్కలకు చెక్

కోట పట్టణ ప్రజల క్రియేటివ్ థాట్
కుక్కలు బెడద నుండి బాగా ఉపశమనం – ప్రజలు
శాస్త్రీయ ఆధారం లేదంటున్న నిపుణులు

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలో వీధి కుక్కల బెడద బాగా ఎక్కువైంది. ఇళ్లలోకి చొరబడి, మెట్ల మీద కూర్చొని అపరిశుభ్రం చేస్తున్నాయి. పిల్లలు, పెద్దల మీద దాడులు చేసి గాయ పరుస్తున్నాయి. సమస్య తీర్చాలని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంతో కుక్కల బెడద నుంచి తప్పించుకునేందుకు వారు వినూత్న ఆలోచన చేశారు. ఖాళీ బాటిళ్లలో ఎరుపు రంగు నీటిని నింపి ఇంటి ముందు ఉంచుతున్నారు. ఇలా చూస్తే కుక్కలు ఇంటి దగ్గరకు రావడం లేదని చెబుతున్నారు. కొంత మంది ఇళ్ల ముందు ప్రహరీ గోడలకు రంగు నీళ్లు నింపిన బాటిళ్లను వేలాడ దీయడం ద్వారా కూడా కుక్కలను భయపెట్టి, వాటి బెడద నుంచి ఉపశమనం పొందుతున్నారు. ఎరుపు రంగు నీళ్లు నింపిన బాటిళ్లను చూసి కుక్కలు భయపడి పారిపోతున్నాయని ఈ పద్ధతి విజయవంతమయ్యిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కోటలో చాలా మంది ఇంటి బయట ఎరుపు రంగు బాటిళ్లను ఉంచడం వైరల్గా మారింది. కోట పట్టణం పరిధిలోని ఆకుతోటదిబ్బ, రవినగర్, జయరాం నగర్, బజారు వీధుల్లో ఇలా చేస్తున్నారు. రంగు నీటితో కుక్కలకు చెక్ పెడుతున్నారు. ఇంతకీ రంగు నీటిని చూసి కుక్కలు భయపడుతాయా.? మరి అందులో నిజం ఎంతో తెలుసా.?


**అసలు సైన్స్ ఏం చెబుతోంది.?**

కుక్కలకు ఎరుపు రంగు ప్రమాద సూచిక అని, దీని వల్లే అవి ఇంటి దగ్గరకు రావని ప్రజలు అంటున్నారు. సైంటిఫిక్ పరంగా చూస్తే అసలు కుక్కలకు రంగు అంధత్వం ఉందని తెలుస్తోంది. అంటే అవి రంగుల మధ్య తేడాను గుర్తించలేవు. దీని ప్రకారం రంగు సీసాలను ఇంటి బయట వేలాడ దీయడం వల్ల అవి ఇంట్లోకి రాకుండా ఉంటాయన్న వాదనకు శాస్త్రీయ ఆధారం లేదని నిపుణులు చెబుతున్నారు...

## వివిధ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రదర్శన

– ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లకు ఎంపిక

ప్రజాభూమి, వేంపల్లె



ఒంగోలు, ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ల్లో నిర్వహించిన ఇంటర్ క్యాంపస్ క్రికెట్, ఫుట్బాల్, హాకీ టోర్నమెంట్ పోటీల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రతిభావంతమైన ప్రదర్శన కనబరిచారు. కేరళ, ఆంధ్రా, సత్యభామ విశ్వ విద్యాలయాల్లో జరిగే ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, ఫిజికల్ డైరెక్టర్లు రమణారెడ్డి, ఓబయ్య, షంషాద్ లు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ టోర్నమెంట్ పోటీల్లో కూడా ఉత్తమ ప్రదర్శన ద్వారా ఆర్కేవ్యాలీ పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.